తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 54 పేజీలు: 12 వెల: 6.50







బుధవారం న్యూఢిల్లీలో లివర్‌హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రి నడ్డా

# భద్రాచలంలో కూలిపడిన ఐదంతస్తుల భవనం

## ఆరుగురు కార్మికులు గల్లంతు!

## మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

## శిథిలాలను తొలగిస్తున్న 'రెస్క్యూ'టీం

## నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగేసేందుకు ముస్తాబవుతున్న వేళ రాష్ట్ర ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడేలా పెనువిషాదం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... బుధవారం దేవస్థానానికి కూతవేటు దూరంలో గల సూపర్ బజార్ వద్ద గల నెహ్రూ ప్రెస్ రోడ్డులో శ్రీవిజయకనకదుర్గా భవాని దేవస్థానం-భద్రాద్రి భవాని, శ్రీశ్రీశ్రీపతి నేషనల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీపతి శ్రీనివాస్ అనే వ్యక్తి తన భార్య అయిన శ్రీనివాసం శ్రీరామ స్వాతి పేరు మీద నిర్మిస్తున్న 5 అంతస్తుల భవనం ఒక్కసారిగా కూలింది. భవనం నిర్మాణంలో సుమారు ఆరుగురు వర్కర్‌లు పనిచేస్తున్నట్లు, భవనం కూలిన అనంతరం ఆరగంట వరకు వారి ఆర్థనాధాలు వినపడినట్లు చుట్టుపక్కల వారు పేర్కొన్నారు.కాగా విషయం దావాళంలా పాకడంతో సంఘటన స్థలానికి భద్రాద్రి వాసులు గుమి కూడారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, ఆర్డీవో దామోదర్‌రావు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని శిథిలాల్లో ఇరుకునే వారిని బయటకు తీయడానికి శ్రమించారు. రంగంలోకి సింగరేణి రిస్క్యూటీంలను దింపి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. పడిశాల ఉపేందర్, చల్లా కామేష్ అనే ఇద్దరు మేస్త్రీలు ఉదయం నిర్మాణం కొరకు పనిచేయడానికి వచ్చారని, వారి ఫోన్‌లు పనిచేయడం లేదని, బహుషా శిథిలాల్లో ఇరుక్కుపోయుంటారని కుటుంబ సభ్యుల రోధించారు. అదేవిధంగా పలు ప్రజా,ఆదివాసీ సంఘాల నాయకులు ఒక్కసారిగా భగ్గుమ న్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అనుసరించి జీ+2 భవనాలు నిర్మించడానికి మాత్రమే అనుమతి ఉందని, కానీ అక్రమంగా ట్రస్ట్‌పేరుతో నిర్మాణం చేస్తున్నా .. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారని, ఈ విషయం పక్కన పెడితే గత 35 యేండ్ల క్రితం నిర్మించిన ఇండ్లుపై 9-9 అంగుళాల పిల్లర్‌తో, 5 స్లాబ్‌లు పోసి నాసిరకంగా నిర్మాణం చేపడుతున్నారని అనేకసార్లు ఫిర్యాదులు చేసిన నామమాత్రపు నోటీసులు ఇచ్చారు కానీ పూర్తి స్థాయిలో ఆపడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని, వెంటనే వారిని పోస్టుల నుంచి తీసేసి జైలుకు పంపాలని, అక్రమ నిర్మాణం చేయిస్తున్న యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరసన సెగలు రేగాయి. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని శిథిలాలను తొలగించి, ఇరుక్కున్న వారిని బయటకు తీయడానికి సహకరించాలని కోరడంతో నిరసనను విరమించారు. కాగా శిథిలాలను తొలగిస్తున్న క్రమంలో ఆర్థనాలు వినిపించడంతో అధికారులు వెంటనే ఆక్సిజన్‌ను పంపించారు. స్వరంలా తవ్వి క్షతగాత్రులను బయటకు తీసేందుకు నిమగ్నమయ్యారు.



నిర్మాణంలో భవనం (ఫైల్)



కూలిన భవనం

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల:** భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంటున్న సంఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి ఘటనకు గల కారణాలను ఆరా తీశారు. శిథిలాల కింద ఇరుకున్న వారిని త్వరిత గతిన బయటకు తీసి అత్యవసర వైద్యసేవలు అందించాలని, ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి దర్యాప్తు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశించారు.

# జిల్లాల సమగ్రాభివృద్ధి లక్ష్యం

>> విధంగా అవకాశం కల్పించేందుకై ప్రతి గృహానికి బ్రాడ్‌బ్యాండ్ నెట్వర్క్ సౌకర్యాన్ని కల్పించాలిటెంపుల్ టూరిజనికి విస్తృత స్థాయిలో ఈ జోన్ లో అవకాశం వుంది, ఈ జోన్ లో టెంపుల్ టూరిజం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.

**తలసరి ఆదాయంలో విశాఖ ఫస్ట్.. శ్రీకాకుళం లాస్ట్:** రాష్ట్రంలో అన్ని జిల్లాల తలసరిఆదాయం పెంచాలన్నారు.ఒక నిర్దిష్ట లక్ష్యం పెట్టుకుని సంకల్పిస్తే ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రతి అంశంలోను సమగ్ర అవగాహనతో దృష్టి పెడితే జిల్లాలను ఆర్థికంగా పరిపుష్టం చేసుకోవచ్చునన్నారు. ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.వీఎంఆర్డీఏలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌వచ్చే ఏడాదిలోగా నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిచంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. లక్షమంది పారిశ్రామికవేత్తలు,వన్ ఫ్యామిలివన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే ఉద్దేశాలతో ప్రభుత్వంపనిచేస్తోందని సీఎం వెల్లడించారు.

**విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్:** విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం వీఎంఆర్డీఏ భవనాలను సిద్ధం చేసినట్లు విశాఖ జిల్లా కలెక్టర్ చెప్పడంతో వచ్చేనెలలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విశాఖ నగరానికి కావాల్సిన కూరగాయలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పంపేలా కలెక్టర్లు ప్రణాళిక రచించాలని సీఎం సూచించారు. అదేవిధంగా అల్లూరి జిల్లాలో ఆదివాసీలకు సమస్యగా మారిన ఆధార్ కార్డులను త్వరలో పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లక్ష మంది గిరిజనులు, 35 వేల మంది పిల్లలకు ఆధార్ కార్డులు లేని విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు వెంటనే వారికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికల పై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నాము పేదరికి నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అంశాలకే భవిష్యత్తు అంతా ప్రాధాన్యత నిస్తుందని, నేను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేసుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్ లో అమలు పరిస్తే మంచి ఫలితాలు ఉంటాయి. మన రాష్ట్రంలో ఐదు జోన్ లు ఉన్నాయి. జోన్1 లో విశాఖపట్నం, జోన్2 లో రాజమండ్రి, జోన్3 లో రాజధాని అమరావతి, జోన్4 లో తిరుపతి మరియు జోన్ 5లో అనంతపురం పవర్ హబ్ లుగా ఉన్నాయి. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు పరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుంది.ప్రతి జోన్కు ఒక సీనియర్ అధికారిని ఇన్ చార్జిగా ఉంచాము, ప్రతి జిల్లాకు ఇన్ చార్జి మంత్రి కూడా ఉన్నాడు. వీరందరూ కలిసి ఆయన జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధ పర్చాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.గ్రామాల్లోని వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే విధంగా మరియు గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటిని రియల్ టైమ్ లో పరిష్కరించేందుకై వచ్చే మాసం నుండి సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు పర్యటించాలని నేడు ప్రకటించనున్నాము.

ఉమ్మడి జిల్లాలలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో జిల్లా అధికార్లకు పూర్తి స్థాయిలో పవర్స్ డెలిగేట్ చేయండి. ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించండి.ఇది సంబంధించిన ఆదేశాలను హెచ్ ఓ డి లు రెండు రోజుల్లో జారీ చేయాలి .కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలి. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలి. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లోను ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లో కనీసం మూడు హోటల్స్ ఉండేలా చూడాలన్నారు.

**ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం:** రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఉండేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి కుటుంబానికి రెండు లేదా మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్దేశించామన్ని దీన్ని సాధించే దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన డేటా అందుబాటులో ఉందని, ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని జిల్లా కలెక్టర్లు నిజంగా ఇల్లు, ఇంటి స్థలం లేని కుటుంబాలు ఏవి అనేవి గుర్తించి నిజమైన అర్హులకు ఇంటి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఎవ్వరికీ కూడా ఇల్లు లేదనే సమస్యే లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పురపాలక శాఖ పట్టణాల్లో ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు అందించే లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, గ్రామాల్లో కూడా ఐదు దశల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని సంకల్పించామన్నారు. దీని కోసం రూ.55వేల కోట్లు అవసరమని అది సాధించేలాకూడా 64 ప్రాజెక్టులు రూపొందించామన్నారు. జిల్లాల్లో జరుగుతున్న అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. అది ఎలాంటి ప్రాజెక్ట అయినా సరే అది పెండింగులో పడకుండా పూర్తి చేయాలన్నారు.

**ప్రతి ఇంటికీ ఇంటర్నెట్‌సదుపాయం:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఫైబర్‌నెట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతికుటుంబానికి కనెక్టివిటీ సదుపాయం ఉండేలా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి పల్లెకు కూడా రహదారి సదుపాయం, కనెక్టివిటీ తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదని ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలన్నారు. వడ్డెరలకు క్వారీలురాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గాలకు క్వారీలు ఇవ్వాలని సంకల్పించామని సీఎం తెలిపారు. అది వాళ్ల కుల వృత్తి కాబట్టి ఆ సామాజిక వర్గానికి క్వారీలు ఇస్తే వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించామని, అవి సక్రమంగా అమలవుతున్నాయో లేదో అధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే మత్స్య కారులకు చెరువుల్లో చేపలు పెంచుకునే సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుని వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహదపడతామన్నారు. చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇచ్చామని అది వారికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. చేతివృత్తులు, హస్తకళలను ప్రోత్సహిస్తు న్నామన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 27-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా. 11.05
శతభిష రా. 12.33
వర్జ్యం ఉ. 9.06-10.34
దు.ఉ. 10.19-11.08, 2) మ. 3.12-4.01
శుభసమయం : ఉ. 7.45-8.15, సా. 5.30-6.30
రాహుకాలం - మ. 1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులలో విజయం సాధిస్తారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన విద్యావకాశాలు పొందుతారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు. జీవితభాగస్వామి సలహాలు తీసుకోండి.

**సింహం:** పనులలో ఆటంకాలు ఎదురైనిదానంగా పూర్తి చేస్తారు. సోదరుల నుండి సాయం అందిస్తారు.

**కన్య :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వివాదాలకు, తగాదాలకు దూరంగా వుండండి.

**తుల :** కుటుంబ సభ్యులతో తగాదాలు ఏర్పడిన పరిష్కరించుకుంటారు. తండ్రి నుండి ధనలాభం.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. శుభకార్యాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. సన్నిహితుల నుండి సాయం అందుకుంటారు.

**మీనం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. వాహనసౌఖ్యం.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'దారి'తప్పిన బోటు 'షికారు'!

>> లేకుండా, టిటిడి ఉన్నతాధికారులు(టిటిడి ఇఒ,అదనపు ఇఒ)కు కూడా సమాచారం తెలియనీయకుండా ఏకంగా మంగళవారం మధ్యాహ్నం మూడు బోట్లను పాపవినాశనమ్ జలాశయంలోకి దించడం, ట్రయల్‌రన్‌లో బోటు నడిపిన వ్యక్తులు ఎవరనేది ఇప్పుడు సంచలనంగా మారింది. అటవీశాఖ సిబ్బందినా లేక పర్యాటకశాఖ సిబ్బందిని దించారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిరుమల చరిత్రలోనే ఇంతవరకు కనీవినీ ఎరుగని రీతిలో పుణ్యక్షేత్రంలో తాగునీటి జలాశయమైన పాపవి నాశనమ్ డ్యామ్ విహార యాత్రగా మార్చడం వెనుక కథ నడిపిం చెవరనేది అటు టిటిడి వర్గాలు ఇటు రాజకీయపార్టీలు ప్రశ్నిస్తు న్నాయి. అస లు తిరుమలలో ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడం పైగా మూడు బోట్లు డ్యామ్‌లోకి దింపి షికారు చేయడం టిటిడి ఇఒకుగానీ, అదనపు ఇఒకుగానీ, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ అధికా రులకుగానీ సమాచారం లేకపోవడం భద్రత డొల్లతనం తేటతెల్లం చేసింది. జలాశయం లోతు పూర్తిస్థాయి 697మీటర్లు నీటిమట్టంలో బోట్లు దింపి షికారుచేసి 35గంటలుపైగానే గడుస్తున్నా అటు టిటిడి పాలకమండలి పెద్దలుగానీ, టిటిడి ఉన్నతాధికారులుగానీ కనీసం నోరుమెదపకపోవడం వెనుక అనుమానాలు లేకపోలేదు. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం మీదుగా ఈ బోట్లను భద్రత సిబ్బంది ఎలా అనుమతించారనేది భక్తుల్లో వినిపిస్తున్న విమర్శలు. భక్తులు తెలియకుండా అగ్గిపెట్టలు(మ్యాచ్‌బాక్స్),ప్లాస్టిక్ నీళ్ళసీసాలు, చివరకు ఆకువక్కసున్నం పెట్టుకుని ఉంటేనే లాగిపడేసే తనిఖీ కేంద్రం సిబ్బంది ఎవరి అనుమతితో బోట్లను కొండకు పంపారనేది సంచలనంగా మారింది. సిఎం చంద్రబాబు నాయుడే స్వయంగా తిరుమల పవిత్రతకు భంగం కలిగించబోమని, ఏడుకొండలు స్వామివారివేనని ప్రకటన చేసిన వారంరోజులకే ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభాగం అధికారి స్వయంగా నిర్ణయం తీసుకుని అత్యుత్సాహంతో టిటిడి నిబంధనలను బేఖాతర్ చేయడం పై చర్యలు తీసుకుంటారా?లేక సాధారణమేనని పరిగణించి చేతులు దులుపేసుకుంటారా అనేది శ్రీవారి భక్తుల్లో, టిటిడి ఉద్యోగుల్లో చర్చ మొదలైంది.

**ట్రయల్‌రన్‌పేరుతో షికారు...చట్టవ్యతిరేక కార్యకలాపాలంటూ హుషారు!:** తిరుమల హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం...ఇక్కడ గోవింద నామం తప్ప మరొకటి వినిపించకూడదని, ఆలయాలకు నిలయంగా ఉండటం తప్ప విహారయాత్రకాదనేది టిటిడి చరిత్ర చెబుతోంది. అలాంటిది ఏకంగా తిరుమలలోని పాపవినాశనమ్ మంచినీటి జలాశయంలో అటవీశాఖ వన్యప్రాణి విభాగం అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి బోట్లతో షికారు చేయడం పెద్ద దుమారం రేపుతోంది. ఏకంగా మూడు బోట్లను టిటిడి అధికారుల అనుమతిలేకుండానే దించి నడపడం ఒక ఎత్తయితే....బోటింగ్ ట్రయల్‌రన్ అంటూ ఉత్సాహం చూపారు. ఏకంగా రెండు గంటలపైగా మంగళవారం మధ్యాహ్నం షికారు చేశారు. బోట్లను నడిపిన వ్యక్తులెవరనేది ఇప్పుడు సంచలనంగా మారింది. తిరుమల చరిత్రలోనే ఇలాంటి ఘటనలు, విహార యాత్రలు జరగలేదని, తాగునీటిఅవసరాల జలాశయంలో టిటిడి ఉన్నతాధికారుల అనుమతిలేకుండానే జిల్లా అటవీఅధికారి వివేక్ తన ఇష్టానుసారంగా ఎలా బోట్లను తీసుకురాగలిగారనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న ఆందోళన. ఆధ్యాత్మికక్షేత్రాన్ని విహారకేంద్రంగా మారుస్తారా అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పుణ్యక్షేత్రం పవిత్రత కాపాడటానికి టిటిడి తొలినుండి అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. పైగా తిరుమలలోని గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార,పసుపుధార జలాశయాలు(డ్యామ్‌లు)టిటిడి ఆధీనంలోనే ఉన్నాయి.ఇక్కడ బయటి వ్యక్తులు ఎవరూ కూడా ప్రవేశించడానికి అనుమతిలేదు. భక్తులు ఈ జలాశయాలను సందర్శించాలన్నా టిటిడి అధికారుల, విజిలెన్స్ అధికారుల అనుమతి అవసరం. అలాంటిది పాపవినాశనమ్ తీర్థంను ప్రతిరోజూ భక్తులు సందర్శించి పుణ్యస్నానాలాచరిస్తున్నారు. మంచినీటి డ్యామ్‌ను అపవిత్రంచేసి, కలుషితం చేస్తారా? అనేది అటవీశాఖ అధికారులే సమాధానం చెప్పాలి. అసలు ఈ డ్యామ్‌లో బోటింగ్‌కు ఎవరు అనుమతినిచ్చారు?ఏకంగా ఉపముఖ్యమంత్రిచేత ప్రారంభిస్తామని వాగడం ఏమిటీ?!ఆ అటవీఅధికారి అత్యుత్సాహంపై టిటిడి ఉన్నతాధికారులు 24గంటలు గడుస్తున్నా ఎందుకు పోలీసు కేసు నమోదు చేయలేదు అనే ప్రశ్నలు అనుమానాలకు తావిస్తోంది.మీడియాద్వారా సమాచారం అందుకున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి వాటర్ వర్క్స్ విభాగం అధికారులు, అటవీశాఖ సిపిఎఫ్ ఆగమేఘాలపై మంగళవారంరాత్రి సమాచారం తెప్పించారు.దీంతో ఒక్కసారిగా ప్రభుత్వ అటవీఅధికారుల గుండెల్లో గుబులు పట్టుకుంది. ఇప్పుడు బోట్లతో షికారు చేయడం ఎక్కడకు దారితీస్తుందనేది చూడాల్సిందే..

**-డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలట!:** టిటిడి అధికారులకు తెలియకుండా,వారి అనుమతులు లేకుండా పాపవినాశనమ్ జలాశయంలో ఏకంగా మూడు బోట్లను దించి షికారు చేయడమే తప్పయితే,పైగా శేషాచలం బయోస్పియర్ రిజర్వులోని పాపవినాశనం డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేయడానికి పడవలను ఉపయోగించామని వన్యప్రాణి విభాగం జిల్లా అటవీఅధికారి పి.వివేక్ వివరణ ఇవ్వడం మరింత దుమారం రేపింది. అంతేగాక తనిఖీలకు వినియోగించిన సంబంధిత పడవలను మంగళవారం రాత్రి వెనక్కు తీసుకున్నామని తెలియజేయడం కొసమెరుపు.



బుధవారం విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ సిఎం జగన్

# ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందుకు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ ఉర్దూలో రంజాన్ ముందస్తు శుభాకాంక్షలుతెలుపుతూ జగన్ ఈ కార్యక్రమంలోకి అడుగుపెట్టారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. విజయవాడ ఎస్‌ఏసీ కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ ఉర్దూలో ముందస్తు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. అందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని ఆయన కోరుకున్నారు. టోపీ, కండువా ధరించి నమాజ్ ఇక ముస్లిం సంప్రదాయం ప్రకారం టోపీ, పవిత్ర కండువా ధరించిన వైయస్ జగన్ ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులతో పాటు పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# గుంటూరులో 'చిల్లీ కాంక్లేవ్'

## సెప్టెంబర్‌లో నిర్వహణ: కలెక్టర్ నాగలక్ష్మి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** వచ్చే సెప్టెంబరులో గుంటూరులో చిల్లీ కాంక్లేవ్ పేరిట ఒక పెద్ద సదస్సు నిర్వహించనున్నామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆమె తమ జిల్లా ప్రగతికి సంబంధించి ప్రజెంటేషన్ ఇచ్చారు. గుంటూరులో మిర్చి సాగు విస్తారంగా చేస్తారని, ప్రస్తుతం జిల్లాలోని శీతల గోదాముల్లో 40 లక్షల బస్తాల మిర్చి ఉందన్నారు. ఎగుమతి మార్కెట్ ప్రస్తుతం ఆశాజనకంగా లేకపోవడంతో మంచి ధరల కోసం రైతులు తమ పంటను గోదాముల్లో భద్రపరచుకున్నారని తెలిపారు. గుంటూరు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం దీర్ఘకాలిక సమస్యగా ఉందని ఈ పథకం నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహకారం అవసరమన్నారు. గుంటూరు ఛానెల్ ను రూ. 625 కోట్లతో ఆధునికీకరించాలనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేశామని వెల్లడించారు. మల్లాయపాలెం, చిన్నకాకాని వద్ద ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడానికి ఇప్పటికే బడ్జెట్ ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

# నిరంతరాయంగా ఊట నీరు పంపింగ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 26 ప్రభాతవార్త:** బుధవారం ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సహాయక చర్యల పర్యవేక్షణ కొరకు నియమించబడిన ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి,(ఐఎఎస్) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 22వ తేదీన ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకోగా, ఇద్దరి మృతదేహాలను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు, మిగిలిన ఆరుగురి కోసం సహాయక చర్యలను వేగవంతం చేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ లోపల సహాయక బృందాలు నిరంతరం పూర్తి స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, 4 ఎస్కేవేటర్ లతో మట్టి తవ్వకాలు కొనసాగిస్తు, మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటికి తరలిస్తున్నట్లు, మట్టి తవ్వకాలకు అడ్డుపడుతున్న టీబీఎం భాగాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.

# ఎంపి మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఊరట



**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ పెదిరెడ్డి మిథున్‌రెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది,మద్యం కేసులో ఏప్రిల్ 3 వరకు మిథున్‌రెడ్డిపై తొందరపాటు చర్యలు తీసుకో వద్దంటూ సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ పలు ఆరోపణలు చేసింది.దీంతో ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి ధర్మాసనం వచ్చే నెల 3 వరకు ఎంపీ మిథున్ రెడ్డిపై తొందరపాటు చర్యలు తీసుకోవ ద్దంటూ సిఐడికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.

# సిఎం చంద్రబాబుతో జపాన్ రాయబారి భేటీ

>> శ్రీ సిటీ సమీ పంలో ఒక ప్రత్యేక ఎస్ఎంఇ పార్కును స్థాపించడానికి ప్రఖ్యాత జపనీస్ డెవలపర్‌లతో సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తోందని చంద్రబాబు వారికి వివరిం చారు. జపనీస్ పెట్టుబడులకు ఏపీ అందిస్తున్న సహకారం అందిస్తున్నందుకు జపాన్ రాయబారి కీచి ఓనో సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

# 'భోగాపురం'70 శాతం పూర్తి

>> పర్యాటకరంగంలోనూ జిల్లాలో ఆదాయం పెంచుతామన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గిరిజన విశ్వవిద్యాలయంలో జూన్ నెల నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని చెప్పారు.

# పోలీసు వ్యవస్థను నమ్మలేక పోతున్నాం

>> విలన్‌నూ అరెస్టు చేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది. జడ్జీలు కోర్టు హాల్లోనే ఉంటారు. వీధుల్లో పెట్టిన ప్రేమ్‌కుమార్ అనే వ్యక్తిని బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారనే సెక్షన్ చేర్చిన కర్నూలు మూడో పట్టణ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సెక్షన్ చేర్చి హాజరుపరిస్తే నిందితుణ్ని మేజిస్ట్రేట్ రిమాండ్‌కు పంపడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని పేర్కొంది. ఫిర్యాదు అందిన వెంటనే కర్నూలు నుంచి వచ్చి గుంటూరులో ఉన్న ప్రేమ్‌కుమార్‌ను తెల్లవారుజామున అదుపులోకి తీసుకోవడంపై కర్నూలు మూడో పట్టణ సీఐని నిలదీసింది. అవసరమైతే ఈ కేసు దర్యాప్తు బాధ్యతల నుంచి సీఐని తొలగించి మరొకరికి అప్పగిస్తామని తేల్చిచెప్పింది. కేసు రికార్డులను తమ ముందుంచాలని సీఐ, సంబంధిత మేజిస్ట్రేట్‌ను ఆదేశించింది. తాజా వివరాలతో కౌంటర్ వేయాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణను ఏప్రిల్ 8కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్. రఘునందన్‌రావు, జస్టిస్ కె.మన్మథరావుతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. గుంటూరుకు చెందిన వైకాపా నేత కొరిటిపాటి ప్రేమ్‌కుమార్ గుంతలు పూడ్చాలంటే ఊరూరా టోల్‌గేట్ కట్టాల్సిందే అంటూ వాహనదారుల నుంచి కూటమి ప్రభుత్వం డబ్బు వసూలు చేస్తున్నట్లు ఓ వీడియోను సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ మంత్రి లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై కర్నూలు ఐటీడీపీ అధ్యక్షులు తిలక్ ఫిర్యాదుతో పోలీసులు ప్రేమ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. ప్రేమ్‌కుమార్‌ను పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ ఆయన కుమారుడు అబినవ్ వేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఇటీవల హైకోర్టు విచారణ జరిపింది. ధర్మాసనం ఆదేశాలతో కర్నూలు మూడో పట్టణ సీఐ మంగళవారం సీఐ కోర్టుకు హాజరయ్యారు.

# ఎసిబి వలలో అవినీతి చేప

**పార్వతీపురం (మన్యం జిల్లా) మార్చి 26 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికి పోయారు. అరవై వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మత్స్యశాఖాధికారి కార్యాలయంలో ఏసీబీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో ఈ రైడ్‌జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం గ్రామానికి చెందిన కోట దుర్గ చేప పిల్లలసప్లై చేసే కాంట్రాక్టర్.మత్స్యశాఖ నుంచి ఇటీవల ఆమెకుఅరవై లక్షలరూపాయలు బిల్లు చేశారు. ఆ బిల్లు చేసినందుకు గాను అరవై లక్షల్లో ఒక పర్సెంట్ అంటే అరవై వేలు ఇవ్వాలని తిరుపతయ్య డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఈమేరకు ఏసీబీ అధికారులు బుధవారం కార్యాలయంపై దాడిచేసి లంచం తీసుకుంటుండగా తిరుపతయ్యను పట్టుకున్నారు. ఈమేరకు ఆయనపై కేసు నమోదు చేసి విశాఖపట్నం కోర్టుకు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఈ దాడిలో డీఎస్పీతో పాటు,ఏసీబీ సిఐలు మహేష్, భాస్కరరావు సిబ్బంది కూడా పాల్గొన్నారు.



ఎసిబికి చిక్కిన తిరుపతయ్య

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం

fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 54 పేజీలు: 12 వెల: 6.50


గుంటూరులో 'చిల్లీ కాంక్లేవ్' 2లో

ఎంపి మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

# జిల్లాల సమగ్రాభివృద్ధి లక్ష్యం



బుధవారం జిల్లా కలెక్టర్ల రెండవరోజు సదస్సులో సీఎం చంద్రబాబు, మంత్రులు మనోహర్, అచ్చెన్నాయుడు, లోకేష్, సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర,, నారాయణ

**విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యాటక అభివృద్ధిపై దృష్టి**

**అనంతపురం, నంద్యాల, సత్యసాయి, కర్నూలు జిల్లాల్లో ఉద్యానపంటల అభివృద్ధి**

**తలసరి ఆదాయంలో విశాఖఫస్ట్, శ్రీకాకుళం లాస్ట్**

**రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు**

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. బుధవారంరెండోరోజు కలెక్టర్ల సదస్సులో జోన్‌ల వారిగా అన్ని జిల్లాలపై సీఎం సమీక్షించారు. కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్ ను సీఎం చంద్రబాబు తీసుకున్నారు.జ. జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా టూరిజం రంగంపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం కోరారు. ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యటకాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఉత్తరాంధ్రతోపాటు రాష్ట్రంలో కాస్మో పాలిటిన్ సిటీగా వృద్ధి చెందుతున్న విశాఖలో కనీసం ఐదు వేల హోటల్ గదులు అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. అదేవిధంగా అనకాపల్లి, అరకుప్రాంతాల్లో కూడా అధునాతన వసతులతో పర్యాటకులకు ఆతిథ్యం కల్పించాలని కలెక్టర్లకు నిర్దేశించారు.కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్ల తోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తు_న్నాయని, ఈ పరిశ్రమల్లో పనిచేసేవారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఉద్యానవన పంటల సాగు విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉంది. ప్రత్యేకించి జోన్ 5లోని అనంతపురం, నంద్యాల, శ్రీ సత్య సాయి, కర్నూలు మరియు వైఎస్ఆర్ కడప తదితర ఐదు జిల్లాల్లో ఉద్యాన పంటలను విస్తృత స్థాయిలో సాగు చేయడం జరుగుతున్నది.ఈ పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్ , హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.ఉద్యానవన ఉత్పత్తులకు తగిన ధరలు వచ్చేంతవరకు రైతులు నిలువ చేసుకునే విధంగా కోల్డ్ చైన్ లింకేజీ సౌకర్యాలను పెంచడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృత పరచాలిఈ జోన్‌లోని ఐదు జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయి, ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది వర్క్ ఫ్రంహోం విధానం ద్వారా పనిచేసే >>2



## పోలీసు వ్యవస్థను నమ్మలేక పోతున్నాం

**హైకోర్టు ఘాటు వ్యాఖ్య**

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కేసుల నమోదు విషయంలో కొందరు పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.పోలీసుల తీరుపై ఆగ్రహం కలుగుతున్నా నియంత్రించుకుంటున్నామంది. కొందరు పోలీసుల వ్యవహారశైలితో ఆ వ్యవస్థను నమ్మే పరిస్థితి లేకుండా పోతోందని ఘాటుగా వ్యాఖ్యానించింది. తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని తప్పులు చేస్తున్నారని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను నాటకీయంగా,వ్యంగ్యంగా విమర్శిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినవారిని అరెస్ట్‌చేసే పనైతే అలాంటివి చేసినప్రతి సినిమా హీరో, >>2

## సిఎం చంద్రబాబుతో జపాన్ రాయబారి భేటీ

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జపాన్ రాయబారి కీచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందం బేటీ అయింది. ఈ సమావేశంలో, ముఖ్యమంత్రి జపాన్‌తో రాష్ట్రానికి గతంలో ఉన్న సమర్ధవంతమైన సంబంధాల చరిత్రను ప్రస్తావించారు.జపాన్ సంస్థలనుంచి పెటుబడులకు అనుగుణంగా తమ ప్రభుత్వం అందించే సహకారాన్ని వివరించారు.జపాన్ పెట్టుబడుల ద్వారా శ్రీసిటీలో పారిశ్రామిక పెట్టుబడుల పట్ల వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి పర్యావరణ వ్యవస్థ పరంగా జపనీస్ అందిస్తున్న సహకాకం ప్రాధాన్యతను సమావేశంలో ప్రస్తావించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చే పారిశ్రామీక వర్గాలను వారికి అర్ధమయ్యే విధంగా ప్రజంటేషన్ చేశారు. సీఎంతో జపాన్ బృంద చర్చల్లో షిప్‌బిల్డింగ్, ఎలక్ట్రానిక్స్, కెమికల్స్, ఆటోమొబైల్స్, ఆటో కాంపోనెంట్స్ విద్య తదితరంశాలపై కీలక రంగాలపై కేంద్రీకరించారు. >>2

తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌కు

## ఈ నెలాఖరు వరకే అవకాశం

**మంత్రి నాదెండ్ల మనోహార్**



**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** దీపం- 2.0పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌కు మార్చి 31 వరకే అవకాశం ఉందని ఆహారం పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. ఇప్పటివరకు గ్యాస్ సిలెండరు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలి మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు.ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచారంలో ఈ విషయం స్పష్టం చేసారు.ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారుజ దీపం2.0పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని మంత్రి నాదెండ్ల మనోహార్ పేర్కొన్నారు.ఈ సదుపాయం కోసం వెంటనే బుక్ చేసుకోవాలన్నారు ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహార్ వివరించారు.ఏపీలో సూపర్ సిక్స్ హామీ కూటమి సర్కార్ నిలబెట్టుకుం టున్నదన్నారు. 1నవంబర్ 2024ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా దీపం 2.0 పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. దీపం 2.0 పథకంతో ప్రతి పేద వాడి ఇంట్లో దీపపు కాంతులు విరాజిల్లుతున్నాయికుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీపం2.0 పథకం రూపొందించడం జరిగింది.దీపం2.0 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారు.ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారుఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.ప్రతి ఏడాది ఏప్రిల్ - జూలై 1, ఆగష్టు -నవంబర్ 1. డిసెంబర్ -మార్చి 1 మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చు. ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు ఎల్.పి.జి. కనెక్షన్ కలిగి ఉండటం, ఆధార్ కార్డుతో రైస్ కార్డుతో అనుసంధానం అయి ఉండాలి. ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చునన్నారు.

## గోదావరి పుష్కరాలకు సన్నాహాలు

**ప్రత్యేకాధికారిగా వీరపాండ్యన్, అదనపు అధికారిగా విజయరామరాజు నియామకం**

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి పుష్కరాలకు సన్నాహక చర్యలు మొదలు పెట్టాలని సీఎం అధికారులకు ఆదేశించారు. దీనికోసం వెంటనే ఇద్దరు ప్రత్యేకాధికారులను నియమిస్తున్నామన్నారు. ఐఏఎస్ అధికారులు వీరపాండ్యన్‌ను ప్రత్యేకాధికారిగా, విజయరామరాజును అదనపు అధికారిగా నియమిస్తున్న సీఎం తెలిపారు. పామాయిల్ సాగులో ప్రగతి సాధించాలిదేశంలో పామాయిల్ సాగులో మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ ఒన్‌గా ఉందన్నారు. దేశంలో 60 శాతం పామాయిల్ సాగు మన రాష్ట్రంలోనే జరుగుతోందన్నారు. మరింత ఎక్కువగా రైతులు పామాయిల్ సాగువైపు ప్రోత్సహించాలన్నారు. జాతీయ రహదారుల వెంబడి కూడా ఖాళీ స్థలల్లో పామాయిల్ చెట్లు పెంచే అవకాశాలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిశీలించాలన్నారు. తద్వారా రహదారులవెంబడి పచ్చదనం పెంచడమే కాకుండా రహదారులు శోభాయమానంగా కనిపిస్తాయన్నారు. రాష్ట్రాభివృద్ధికి పర్యాటక రంగం గేమ్ ఛేంజర్ కాబోతోందని, అన్ని జిల్లాల కలెక్టర్లు తమ జిల్లాల్లో పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన గోదావరి జిల్లాలపై కలెక్టర్లు ఇచ్చిన ప్రజంటేషన్‌లపైన స్పందిస్తూ మాట్లాడారు. పర్యాటక రంగం వృద్ధి రేటు పెంపొందించుకోవడానికి గ్రోత్ ఇంజిన్‌లా పనిచేస్తుందని, అధికారులు ఈ రంగంలో ఏపీ అవకాశాలను అందిపుచ్చుకునేలా పనిచేయాలన్నారు. కనీసం ఈ రంగంలో 20 శాతం వృద్ధి సాధించడమే గమ్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కడ సుందర ప్రదేశాలు, ఆలయాలు సందర్శించేలా దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా జిల్లాలో ప్రణాళికలు రూపొందించి పనిచేయాలన్నారు. పర్యాటకులు రావడమే కాదు, వారికి తగిన సదుపాయాలు కూడా అక్కడ కల్పించాలన్నారు. రాజమండ్రిలో 5వేల గదులు లభ్యత కలిగేలా హోటళ్ల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కేవలం రాజమండ్రి మాత్రమే కాకుండా విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, అమరావతి, అనంతపురంలో ఒక్కో ప్రాంతంలో 5వేల గదులు లభ్యత ఉండేలా హోటళ్ల నిర్మాణానికి కలెక్టర్లు ప్రోత్సాహం అందించాలన్నారు.

**కడియం నర్సరీలో నరేగా పనులు:** కడియం నర్సరీలో నరేగా పథకం కింద పనులు చేయాలని దీనికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. ఆక్వారంగం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆక్వా వ్యర్థాలు వృథాగా పోకుండా వాటి ద్వారా ప్రొటీన్ ఉత్పత్తులు తయారుచేసే పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. డెల్టాలో మూడు పంటలు కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో రైతులు మూడు పంటలు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దానికున్న సాధ్యసాధ్యాలను అంచనా వేసి రైతులు మూడు పంటలు పండించేలా ప్రోత్సహించాలన్నారు. వరి తర్వాత రెండు డ్రై క్రాప్స్ పండిచడానికి వీలు కల్పించాలన్నారు. గోదావరి జిల్లాలు పురోగమించాలిగోదావరి జిల్లాలు పురోగమిస్తూ ప్రగతిపథంలో ముందుకెళ్లాలని, ఆ దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కోనసీమ జిల్లా తలసరి ఆదాయం తక్కువగా ఉందని కారణాలు ఏంటీ అనేది అధికారులు విశ్లేషించుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలు పురోగతిలో ముందుండేవి ఇప్పుడు కాస్తంత వెనుకబడుతున్నాయని, ఇది మంచిది కాదని ఈ జిల్లాల అధికారులు వెంటనే దీనిపై దృష్టి సారించాలన్నారు. మెట్ట ప్రాంతమైన ఏలూరు తలసరి ఆదాయంలో ముందుంటే సారవంతమైన భూములున్న కోనసీమ జిల్లా వెనుకబడిపోవడం సరికాదని దీనిపైన అధికారులు కృషి చేయాలన్నారు. తమ తమ జిల్లాల్లో వృద్ధి రేటు పెంపొందించుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జోన్ 2లోని తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల కార్యాచరణ ప్రణాళికలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రెజెంటేషన్ చేశారు. అభివృద్ధి రావాలంటే ప్రతి జోన్ లో అనగా విశాఖపట్నం, కాకినాడ,రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, కర్నూల్ తదితర నగరాల్లో కనీసం 5వేలు వంతున హోటల్ రూమ్‌లు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది.ఆయా నగరాల్లో తగిన భూమిని గుర్తించి అందుబాటులో ఉంచుకుంటే హోటళ్ళు ఏర్పాటుకు ముందుకు వచ్చే వారితో మాట్లాడదామన్నారు .రాజమండ్రిలో హెవలాక్ బ్రిడ్జి, పిచ్చుక లింక్,కడియం నర్సరీలు,పోలవరం కలుపుతూ ఒక పర్యాటక సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలి. హేవ్ లాక్ బ్రిడ్జి పర్యాటక ప్రాజెక్టుగా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 12.50 కోట్ల రూపాయలు రైల్వేకు చెల్లించడం జరిగిందికావున దీని అభివృద్ధికి కేంద్రంనుండి నిధులురాబట్టేందుకు కృషి చేయాలన్నారు.

## 'భోగాపురం'70 శాతం పూర్తి

**ప్రతి పోలీసు స్టేషన్‌కు డ్రోన్ ఏర్పాటు: కలెక్టర్ బిఆర్ అంబేద్కర్**

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు దాదాపు 70 శాతం పూర్తి అయ్యాయని విజయనగరంజిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతి గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాను మ్యాంగో క్లస్టర్ జోన్ ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. బోగాపురం విమానాశ్రయం నిర్మాణపనుల కారణంగా జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరముందని ఈ డిమాండుకు తగ్గట్టు జిల్లాలో ఇసుక లభ్యతకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోగాపురం విమానాశ్రయానికి దగ్గర్లో ఒక ఫైవ్‌స్టార్ హోటల్ కూడా రాబోతోందన్నారు. బోగాపురం విమానాశ్రయం పూర్తయిన తర్వాత విమానాశ్రయానికి రోజుకు 5ఎంఎల్డీ నీళ్ల సరఫరా చేయాల్సి ఉంటుందని, దీనికోసం తారకరామా ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన అవసరముందని, ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రతి పోలీసు స్టేషన్లో ఒక డ్రోన్ ఏర్పాటు చేస్తున్నాం. విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. జిల్లాలో పైడితల్లి ఆలయం, రామతీర్థంలు పర్యాటక ఆధ్యాత్మిక క్షేత్రాలుగా అభివృద్ధి చేసి >>2



## 'దారి'తప్పిన బోటు 'షికారు'!

**ప్రభుత్వఅటవీశాఖకు అధికారమిచ్చిందెవరో!?**

**పాపవినాశనం జలాశయంలోకి ఎలా ప్రవేశించారు?**

**టిటిడి అధికారులకు లేని సమాచారం**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని పవిత్రంగా పరిరక్షించుకోవడమేగాక ఏడుకొండలకు ఆనుకుని ఉన్న భూభాగంలో ఎక్కడా కూడా వ్యాపారకార్యకలాపాలు జరగకుండా చట్టం తీసుకువస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయం విదితమే. తిరుమల పూర్తిగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిదేనని ,ఇక్కడ ఎలాంటి ప్రైవేటు కార్యకలాపాలకు,ప్రైవేటు వ్యక్తులకు అవకాశం లేదనే విషయాన్ని సిఎం స్పష్టత చేశారు. ఇప్పుడు సిఎం మాటలకు విలువలేకుండా ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభాగం జిల్లా అటవీఅధికారి అత్యుత్సాహంతో తిరుమలలోని పాపావినాశనమ్ జలాశయంలో బోటుషికారుకు వ్యూహం రచించాడు. టిటిడి పరిధిలోని జలాశయాల్లో జొరబడటానికి ఎక్కడా ఎలాంటి ముందస్తు అనుమతులు >>2

## విజయవాడలో నేడు ప్రభుత్వ 'ఇఫ్తార్'

**ముఖ్యఅతిథిగా సిఎం చంద్రబాబు**

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఇఫ్తార్ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.బుధవారం ఇఫ్తార్ వేదిక ఏ ప్లస్ కన్వెన్షన్ వద్ద మైనారిటీ సంక్షేమ శాఖ సీఈఓ శ్రీధర్ , ఎన్టీఆర్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులతో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు సంబంధించి ఏర్పాట్ల విషయంపై మంత్రి ఫరూక్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని,ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన గురువారం విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఇఫ్తార్‌ని అన్ని ముఖ్య శాఖల సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగి విజయవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ముస్లిం మైనార్టీలకు సంబంధించి గత ప్రభుత్వం నిలిపివేసిన ఇమాములు, మోజన్ల గౌరవ వేతనంను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించి కూడా పాస్టర్ల వేతనాలకు ప్రభుత్వం ఇటీవల నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని ప్రభుత్వశాఖల సమన్వయంతో రాష్ట్ర స్థాయి ఇఫ్తార్‌తో పాటు అన్ని జిల్లాల్లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి ఉన్నతస్థాయి నుంచి క్షేత్రస్థాయిలోని సిబ్బంది వరకు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ సూచించారు.

## రాష్ట్రంలో మండుతున్న ఎండలు

**ఈ వేసవిలో వడగాడ్పులు ఎక్కువే**

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ ఏడాది వేసవి ఎండలు అధికంగానే ఉంటాయనే విషయాన్ని ఐఎండీ స్పష్టం చేసింది. ఈ సంస్థ దేశ వ్యాప్తంగా వేసవి పరిస్థితులపై ఒక స్పష్టమైన ప్రకటన చేసింది.కీలకంగా తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుంది.ఇప్పటికే ఏపీలో రోజు వారి సగటు ఉష్ణోగ్రతలు 38-41 డిగ్రీల వరకు చేరుకున్న పరిస్థితులున్నాయి. దాదాపు 160 మండలాల్లో బుధవారం వడగాలులు వీచాయి. గురువారం ఇదే పరిస్థితి ఉంటుందన్నారు.

ఈ నేపథ్యంలో ఈ ఏడాది ప్రజలు సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే వేసవికి సిద్ధం కావాల్సిందేనని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది. వాయువ్య భారతదేశమంతటా ఈ ఏడాది వేసవిలో రెట్టింపు వడగాల్పులు ఉండవచ్చని ఐఎండి అంచనా వేసింది. సాధారణంగా ఈ ప్రాంతంలో వేసవి కాలంలో ఐదు నుండి ఆరు రోజులు అత్యంత వడగాల్పులు ఉంటాయని, కానీ ఈ ఏడాది 10 నుండి 12 రోజులు ఉండే అవకాశం ఉందని, ఇది సాధారణం కన్నా రెట్టింపు అని ఐఎండి శాస్త్రవేత్త సోమాసేన్ రారు స్పష్టం చేశారు. ఇది అంచనా మాత్రమేనని అయితే ఈ సీజన్‌లో అన్ని రోజులు సాధా రణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని దీని అర్థం కాదని అన్నారు. వేసవి సీజన్‌ను అనుసరించి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా అధికంగా ఉంటాయని అంచనా సూచిస్తున్నప్పటికీ.. మరింత ఖచ్చితమైన, స్థానిక పరిస్థితులను అనుసరించి దీర్ఘశ్రేణి , రోజువారీ అంచనాలను ఐఎండి అందిస్తుందని అన్నారు.

భారతదేశంలో 2024 రికార్డు స్థాయిలో అత్యంత వేడిగా ఉన్న సంవత్సరంగా నమోదైన సంగతి తెలిసిందే. గత ఏడాది భారత్‌లో 554 అత్యంత వడగాల్పుల రోజులు నమోదయ్యాయి.

ఎర్రకాలువ ముంపుతో నష్టపోయిన రైతులకు

## త్వరలో ఇన్‌ఫుట్ సబ్సిడీ

**మంత్రి కందుల దుర్గేష్**

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** నిడదవోలు ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియరయింది.త్వరలోనే సంబంధిత రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదల చేస్తామని పర్యాటక శాఖా మంత్రి,నిడదవోలు ఎంఎల్ఏ కందుల దుర్గేష్ తెలిపారు.ఆ మేరకు కలెక్టర్ల సదస్సులో ఆర్థికశాఖ అధికారులకు ఆదేశాలు సీఎం చంద్రబాబునాయుడు జారీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్‌కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే విషయానికి సంబంధించి మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు కేబినెట్ దృష్టికి ఇన్ ఫుట్ సబ్సిడీ సమస్యను తీసుకువచ్చిన మంత్రి దుర్గేష్‌ఎట్టకేలకు నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదల చేసే దిశగా అడుగులునిడదవోలు ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియర్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లో రెండవ రోజు జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో భాగంగా సంబంధిత సమస్యను మంత్రి కందుల దుర్గేష్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులను పిలిచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు మంత్రి దుర్గేష్ కేబినెట్ దృష్టికి ఇన్ ఫుట్ సబ్సిడీ అంశం తీసుకెళ్లగా సీఎం సుముఖత వ్యక్తం చేశారని, వివిధ కారణాల వల్ల ఆర్థిక శాఖలో సంబంధిత ఫైల్ క్లియరెన్స్ కు జాప్యం జరిగిందన్నారు. అయినప్పటికీ నేడు కలెక్టర్ల సదస్సులో సంబంధిత అంశాన్ని మంత్రి కందుల దుర్గేష్ మరోసారి ఈ అంశం ప్రస్తావించగా సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే సమస్యకు చెక్ పెట్టారని తెలిపారు. 2024 జులై నెలలో సంభవించిన భారీ వర్షాలు, విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇప్పటికే ఇన్ ఫుట్ సబ్సిడీ ప్రకటన చేశామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వార్త

మిక్కిలి ధనగాని, గొప్ప విద్య కాని, గొప్ప అధికారం కాని పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

-ప్లినీ

# బహిరంగ అవినీతినైనా పట్టించుకోండి!

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్నిచట్టాలు చేస్తున్నా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నాఏదో ఒక రూపంలో అవినీతి పెరుగుతూనే ఉంది తప్ప తగ్గడం లేదు. అలాగే ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేపట్టే కొద్దీ అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసిపయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. దేశంలో అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తిలేదని ఇటు ఆయా రాష్ట్ర పాలకులు, అటు కేంద్రపెద్దలు ప్రకటనలమీద ప్రకటనలుగుప్పిస్తున్నా అవన్నీ ఆచరణకు వచ్చేసరికి మాటలకే పరిమితమవుతున్నాయేమోననిపిస్తున్నది. ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు.ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాలను బట్టి వదంతులు,ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తిగత గుణగణాలు గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి, తాహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావలసిందే. అంతేకానీ ఇది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యలతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరుకలిసి ఖండిస్తారు.అందువల్ల ఈ అవినీతిని బయటపెట్టడానికి,అరికట్టడానికి కొంత శ్రమ చేయాల్సి వస్తుంది. అలాంటి అవినీతిని కూడా కొన్ని సందర్భాల్లో మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి వలపన్ని వ్యూహాత్మకంగా వెలికి తీయగలుగుతున్నారు. అయితే ఏమేరకు శిక్షలు వేస్తున్నారనేది మరొకప్రశ్న. ఇక మరొకరకం అవినీతి బాహాటంగా ప్రజలందరిముందు వికృతరూపం ధరించి నాట్యంచేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో పాలించిన నేతలు కొందరు ఇలాంటి బహిరంగ అవినీతిని పట్టించుకోకుండా అప్రతిష్ట పాలైన సంగతి అందరికి తెలిసిందే. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఆ తర్వాత ఏర్పడే పరిణామాలు పాలకులను చుట్టుముట్టక తప్పవు. ప్రజలకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న విభాగాల్లో జరుగుతున్న అవినీతి ప్రభుత్వాలను అప్రతిష్టపాలు చేస్తున్నది. మున్సిపల్, రెవెన్యూ,పోలీసు, విద్యుత్ తదితర శాఖల్లో బాహాటంగా జరుగుతున్న అవినీతి గురించి తెలియని వారుండరు.లక్షలాది రూపాయలు లంచాలు తీసుకుంటూ పట్టుబడుతూ ఆదాయానికి మించిన కోట్లాది రూపాయలు కూడబెట్టుకుంటున్న అధిక శాతం అధికారులు ఈ విభాగాలకు చెందినవారే. ముఖ్యంగా ట్రాఫిక్ విభాగంలో కొందరు అధికారులధాటికి ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ఎగువమధ్యతరగతి వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఎవరెవరు ఎంతెంత మామూళ్లు తీసుకుంటున్నారో బహిరంగంగానే చర్చజరుగుతున్నది. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్ష్మీపుత్రులుకావాలనే దురాశఉన్నతస్థాయిలో కూడా పెరగడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం డబ్బు ఆశలోపడి మరేవిషయాలు పట్టించుకోవడంలేదు.గౌరవమర్యాదల గురించి ఆలోచించడంలేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఇలాంటి ఆలోచనలే కొందరు అధికారులను మరికొందరు కిందిస్థాయిఉద్యోగులను అడ్డమైన గడ్డితినేందుకు ప్రోత్సహిస్తున్నది. ఫలితంగా సామాన్యుల కష్టాలు పెరిగిపోతున్నాయి. దిగజారిపోతున్న ఈ మానవతా విలువల పరిస్థితులపట్ల నిజాయితీపరులైన అధికారుల ఆవేదన మౌనరోదనగానే మిగిలిపోతున్నది.అవినీతిని అరికట్టేందుకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవినీతి నిరోధకశాఖ అంటూ విభాగాలు పెంచుకుంటూపోతున్నారే తప్పఅక్కడ సమర్థులు, అంకితభావం కలిగిన అధికారులను నియమించడంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ప్రభుత్వంచేపట్టే సంక్షేమ కార్యక్రమాల్లో జరుగుతున్న అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈపథకం ప్రవేశపెట్టినా అవినీతిపరులకు కల్పతరువుగా మారిపోతున్నది. ఏదోరూపంలో హస్తలాఘవం ప్రదర్శించి కమిషన్‌లు అందుకుంటున్నారు. ఈ పథకం ఆ పథకం అనికాదు. చివరకు దళితులకు అందిస్తున్న పథకాల్లో కూడా వాటాలు పెట్టుకుంటున్నారు. దళారుల పాత్ర పెరిగేకొద్దీ అవినీతి విజృంభించిపోతున్నది.రాజకీయ అండ ఉంటే ఎంతటి అవినీతికిపాల్పడినా తమకు ఇబ్బందులు ఉండవనే ధైర్యం ఈలంచగొండి అధికారుల్లో రాను రాను పెరిగిపోతున్నది. తెలుగు రాష్ట్రాలు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పుకున్నా ప్రస్తుతం ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నది. ఉద్యోగులకు నెలజీతాలు సకాలంలో చెల్లించేందుకు ఇబ్బందిపడాల్సి వస్తున్నది.ఇప్పటికే లక్షలాది కోట్లు అప్పు చేశారు. ఇంకా చేస్తున్నారు. వడ్డీరూపంలో యేటా వేలాది కోట్లరూపాయలు చెల్లిస్తున్నారు.ఇలా వడ్డీకి అప్పులు తెచ్చుకుంటూ ఆ నిధులను అవినీతిపరుల పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. తెచ్చిన, తెస్తున్న కోట్లాదిరూపాయలు వడ్డీతో సహా ప్రతి పైసా ప్రజలే చెల్లించాలనే వాస్తవాన్ని పాలకులు విస్మరించకూడదు. అంతేకాదు అవినీతిని అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా పన్నులరూపేణా ప్రజల నుండి ముక్కుపిండి ఎన్నివేల కోట్ల రూపాయలు వసూలు చేసినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలకు, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.



స్వామి వివేకానంద

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.




డబ్ల్యు ఎమర్సన్

# ఉచితాలు వద్దు, స్వయం సమృద్ధే మేలు

**రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచి తాలను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి అవసరమైతే పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడానికి, జరిమానాలు విధించడానికి, మోడల్ ప్రవర్తనా నియమావళిని, ఉచితాలపై కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు ధిక్కార చర్య తీసుకోవడానికి సంఘానికి మరిన్ని విశేష అధికారాలు కల్పించాలి. ఉచిత సంస్కృతి వలన ప్రతి రాజకీయ పార్టీ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో లబ్ధిపొందే అవకాశం ఉండడంతో పార్లమెంటులో దీనిపై చర్చకు అవకాశం లేదు. కనుక న్యాయవ్యవస్థ జోక్యం అవసరం. ఉచితాల కారణంగా ఆర్థిక వ్యవస్థ ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావాన్ని పరిశీలించి వాటిని నియంత్రించేందుకు నీతిఆయోగ్, ఆర్థిక కమిషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర వాటాదారులు సభ్యులుగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది.**

యేచన్ చంద్రశేఖర్

ఉచితాలు, సంక్షేమ పథకాల మధ్య వ్యత్యాసాన్ని నిర్దిష్టంగా నిర్వచించడం అంత సులభం కాదు. కానీ లబ్ధిదారులు, సమాజంపై వాట దీర్ఘకాలిక ప్రభావం ఆధారంగా వాటి ని వర్గీకరించవచ్చు. సంక్షేమపథకాలు ప్రజలు, సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగిస్తే మరోవైపు ఉచితాలు లబ్ధిదారులలో సహజంగా శ్రమించే తత్వాన్ని తగ్గించి వారిని సోమరిపో తులుగాను పరాన్నజీవులుగాను మార్చే ప్రమాదం ఉంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ 2022 నాటి తన నివేదికలో 'ఉచితాలు అంటే ఉచితంగా అందించ బడే ప్రజా సంక్షేమ చర్యలు' అని నిర్వచించింది. ఉచితాలు తంచుగా స్వల్పకాలిక ఉపశమనంపై దృష్టిసారిస్తాయి. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఓటర్లకు ఎరగావేసే ఉచితాలు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించే బదులు ప్రజలను తప్పుదోవ పట్టించి దేశ,రాష్ట్రాభివృద్ధికి శరాఘాతాలుగా మారతాయి. సంక్షేమ పథకాలు అనేవి ప్రజలజీవన ప్రమాణాలు మెరుగుపరచి, వనరుల లభ్యతను విరివిగా అందుబాటులోకి తీసుకువచ్చి వాటిని విచక్షణాత్మకంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలను ఉద్ధరించడానికి ఉద్దేశించిన సమగ్ర కార్యక్రమాలు. ఉచితాలు వినియోగదారులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా ఇవ్వబడే వస్తువులు, సేవలు. కాగా సంక్షేమ పథకాలు నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఎంపిక చేయబడిన పౌరులకు ప్రయోజనం చేకూర్చి, వారి జీవన ప్రమాణాలను పెంచి, వనరులను పొందే అవకాశాన్ని మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ప్రణాళికలు. ఉచితాలు సాధారణంగా స్వల్పకాలంలో సమాజంలో ఆర్థిక స్థాయి ఆధారంగా ఒక వర్గానికి చెందిన ప్రజలకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో రూపొందించబడతాయి. అవి తరచుగా ఓటర్లను ఆకర్షించడానికి లేదా ప్రజాకర్షక వాగ్దానాలతో వారికి లంచంఇవ్వడానికి ఒక మార్గంగా పరిగణించబడతాయి. ఇందుకు ఉదాహరణగా ఉచిత ల్యాప్ టాప్‌లు, టీవీలు, సైకిళ్లు, స్కూటీలు, తులం బంగారం, ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు, ఉచిత రవాణా సదు పాయం, మొదలైన వాటిని పేర్కొనవచ్చు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు పర్యాయాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఎలాగైనా అధికార పీఠం దక్కించుకునేందుకు ఆరు గ్యారంటీల" పేరుతో పథక రచన చేసి ఓటర్ల నమ్మకం చూరగొని అధికారంలోకి వచ్చింది. ఇటీవల ఇండియా టుడే వారి కాంక్లేవ్ 2025లో భాగంగా జర్నలిస్ట్ రాజదీప్ సర్దేశాయ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌ను మీరు ఒక గొప్ప భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకు భారీగా పెట్టుబడులు నిధులు అవసరమవుతాయి. 2024లో ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులు, రైతు కూలీలను ఆదుకుంటామని, ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు." ఇప్పటికే రాష్ట్రం ఒక పక్క రూ. 3.75లక్షల కోట్ల ఋణభారంతో సతమతమవుతుండగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా చేపడతారు అని అడిగారు. రాజదీప్ ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ రుణభారం రూ.3.75 లక్షల కోట్లుకాదని రు.7లక్షల కోట్లు అని, ప్రతి నెల రాష్ట్ర ఆదాయం రూ.18500 కోట్లు కాగా అందులో రూ.6500 కోట్లు జీతభత్యాలు, పింఛన్లకు రూ. 6500 కోట్లు ఋణాలపై కిస్తు వడ్డీ కింద చెల్లిస్తుండడంతో, సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.5500 కోట్లు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే మరి ఆరు గ్యారంటీలు ఏ విధంగా అమలుపరుస్తారని అడగ్గా, ముఖ్యమంత్రి పదవి చేపట్టేవరకు తాను కూడా రాష్ట్ర ఋణభారం కేవలం రు.3.75 లక్షల కోట్లు మాత్రమే అనుకున్నానని, ఆరు గ్యారంటీల అమలుకు మార్కెట్ నుండి ఋణాలు సేకరిస్తామని అన్నారు. మరి ఆయన పేర్కొన్నట్లు ఇప్పటికే




ఉన్న రుణభారంతోపాటు ఇప్పుడు చేయబోయే కొత్తరుణాల భారం రాష్ట్ర ప్రజలపై కాక ఎవరిపై పడుతుంది. దురదృష్టవశాత్తూ ఉచితాలకు అలవాటుపడిన (అలవాటుచేయబడిన) సామాన్య ప్రజలకు ఈ విషయాలు ఏవీకూడా అర్థం కావు. ఉచితాలు ప్రజల పట్ల ప్రభుత్వం ప్రతిస్పందన జవాబు దారీతనాన్ని ప్రదర్శిస్తాయి. కనుక అవి వారిలో విశ్వాసం సంతృప్తిని పెంచి ప్రజాస్వామ్య పటిష్టతకు దోహదమవుతాయి. సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం ల్యాప్‌టాప్‌లు, సైకిళ్లు,నగదు బదిలీలు వంటి ఉచితాలు ఉత్తరప్రదేశ్,తమిళనాడులలో ఓటర్లసంఖ్య, రాజకీయ అవగాహన ప్రభుత్వ పనితీరుపట్ల సంతృప్తిపై సానుకూల ప్రభావాన్ని చూపాయి. ఉచితాలు ప్రత్యేకించి తక్కువ అభివృద్ధి చెందిన ప్రాంతాలలో శ్రామికశక్తి ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధిని ప్రేరేపించగలవు. బీహార్, పశ్చిమ బెంగాల్‌లోని పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపకంతో వారి నమోదు పెరిగిందని, డ్రాపౌట్ రేట్లు తగ్గాయని, అభ్యాస ఫలితాలు మెరుగయ్యాయని నీతి ఆయోగ్ నివేదిక పేర్కొంది. విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, వయోజనులకు ఆరోగ్య బీమా వంటి ఉచితాలు పేదలు దుర్బల వర్గాల అక్షరాస్యత, ఆరోగ్యం జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ కింద అందించే ఆహార సబ్సిడీల ద్వారా 2011-12లో భారతదేశంలో పేదరిక నిష్పత్తి 7శాతం తగ్గిందని ప్రపంచ బ్యాంకు అధ్యయనం వెల్లడించింది. రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన (ఆర్‌ఎస్బివై) వంటి ఉచితాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ సర్వే వెల్లడించింది. సంపద వనరులను మరింత సమానంగా పునఃపంపిణీచేయడం ద్వారా ఆదాయ అసమానతలు పేదరికాన్ని తగ్గించవచ్చు. ఋణమాఫీలు రైతుల రుణభారాన్ని తగ్గించడంతో పాటు వారి రుణ అర్హతను మెరుగుపరిచాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక విశ్లేషించింది. ఉచితాలపై ఆధారపడడం వలన లబ్ధిదారులలో కష్టించేతత్వం లోపించి వారు శాశ్వతంగా పరాన్నజీవులుగా మారే ప్రమాదముంది. స్వయంసమృద్ధి కోసం కృషి చేయడం అటుంచి వారు భవిష్యత్తులో మరిన్ని ఉచితాలను ఆశించవచ్చు. ఉచితాలకు అలవాటు పడిన వారు సంపాదనపట్ల నిర్లిప్తత ప్రదర్శించడంతో పన్నుల రూపేణా సంక్రమించే ఆదాయం క్షీణించడంతో పాటు అధిక ఆదాయం సంపాదించే వారు సైతం ఇతరుల కోసం తాము కష్టించి పనిచేసి ప్రభుత్వాలకు ఎందుకు పన్నులు చెల్లించాలి అని నిరుత్సాహపడనూవచ్చు. ఉచితాల పుణ్యమాని ఉభయ తెలుగు రాష్ట్రాలలో వృత్తి పనివారి కొరత తీవ్రంగా ఏర్పడుతోంది. ఉచితాలకు అలవాటు పడి తెలుగు రాష్ట్రాల వృత్తి పనివారు క్రమేణా తమ వృత్తులకు దూరమవుతుండడంతో వ్యవసాయ కూలీలతో సహా భవన నిర్మాణ కార్మికులు, ప్లంబర్స్, వడ్రంగులు, ఎలెక్ట్రిషియన్స్,టైల్స్,గ్రానైట్, ఇంటీరియర్ డిజైనింగ్, హోటల్స్,ఆసుపత్రులు, ఇలా ప్రతి రంగంలో ఎక్కడచూసినా మనకు ఇతర రాష్ట్రాల పనివారు దర్శనమిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రెండు తెలుగు రాష్ట్రాలు ఇతర రాష్ట్రాల పనివారిపై పూర్తిగా ఆధారపడాల్సి రావడమే కాకుండా వారి డిమాండ్లకు తలొగ్గి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి వారిసేవలు పొందాల్సి వస్తుంది.పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఉచిత పథకాలకు మళ్ళించే ముందు ఆర్థిక కోణాన్ని పరిగణనలోకి తీసుకుని వారిలో వ్యతిరేకత ప్రబలకుండా సంక్షేమం, ఉచితాల మధ్య ఒక స్పష్టమైన విభజన రేఖను గీయాలి. నిర్దిష్ట లక్ష్య సాధన కోసం అందించే సబ్సిడీలు సమర్థనీయమే.రాజకీయ పార్టీలు ఉచితాల కోసం తాము అనుసరించబోయే స్పష్టమైన ఆర్థిక ప్రణాళికలను వాటిని ప్రకటించే ముందే ఓటర్లకు, ఎన్నికల సంఘానికి వెల్లడించాలి. రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి అవసరమైతే పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దుచేయడానికి, జరిమానాలు విధించడానికి, మోడల్ ప్రవర్తనా నియమావళిని, ఉచితాలపై కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు ధిక్కార చర్య తీసుకోవడానికి సంఘానికి మరిన్ని విశేష అధికారాలు కల్పించాలి. ఉచిత సంస్కృతి వలన ప్రతి రాజకీయ పార్టీ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో లబ్ధిపొందే అవకాశం ఉండడంతో పార్లమెంటులో దీనిపై చర్చకు అవకాశం లేదు. కనుక న్యాయ వ్యవస్థ జోక్యం అవసరం. ఉచితాల కారణంగా ఆర్థిక వ్యవస్థ ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావాన్ని పరిశీలించి వాటిని నియంత్రించేందుకు నీతి ఆయోగ్, ఆర్థిక కమిషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర వాటాదారులు సభ్యులుగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. ●

# భారత్, చైనా బంధం సాధ్యమేనా?

కనుమ ఎల్లారెడ్డి

అగ్రరాజ్యం పోకడలు నచ్చని చైనా భారత్‌తో చేయి కలపటం, ఇరు దేశాలు కలిస్తే ప్రపంచంలో ఏ శక్తి మమ్ముూను అడ్డుకోలేదని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ పేర్కొనడం ముదవహం. రెండు దేశాలు ప్రస్తుత పరిస్థితులలో చేతులు కలపటం ఎంతో అవసరమని చైనాగ్రహించింది. అందుకే భారత్‌ను దగ్గరకు చేర్చుకుంటుందని భోగట్టా.తమ మధ్య కొన్ని ఉద్రిక్తతలున్నా అవి చర్చలద్వారా పరిష్కరించుకుంటామని చైనా పేర్కొంది. నియంతృత్వ పోకడలను ఏ మాత్రం సహించమని, దేశాల మధ్య చక్కని సమన్వయం కోరుతున్నామని, దౌర్జన్య రాజకీయాలను ఏ మాత్రంసహించమని పరోక్షంగా అమెరికాను ఉద్దేశించి పేర్కొన్నారు.చైనా వార్షిక పార్లమెంట్ సమావేశాలలో వాంగ్ ఈ భారత్‌తో చేయి కలిపిసుస్థిర అభివృద్ధికి తోడ్పాటు నిస్తామని పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధే భారత్, చైనాల లక్ష్యమని చెప్పారు. అయితే భారత్ ఎంత వరకు ఈ విషయంలో సహకరిస్తుందో చెప్పటం కష్టం. ఎందుకంటే చైనా అవకాశ రాజకీయాలు చేస్తుంది. భారత్‌ను ఊరిస్తుంది అని తెలుసు.గతంలో చైనా, భారత్‌పట్ల అనుసరించిన విధానాలే ఇందుకు నిదర్శనం. పంచశీల ఒప్పందానికి తూట్లు పొడిచి చైనా దాడి చేయటం భారత్‌ను కలవర పరచింది. ఇప్పుడు చైనా అమెరికాను అడ్డుకోవటానికి దక్షిణ ఆసియాలో భారత్‌తో కలసి పనిచేయటానికి, అమెరికా ఆధిపత్యాన్ని నిరోధించటానికి భారత్‌ను మంచి చేసుకుంటుందని నిపుణుల అభిప్రాయం.అయితే చైనా మాత్రం భారత్ సహకారం అవసరమని డ్రాగన్, ఏనుగు రెండుకలిస్తే అమెరికాను అడ్డుకోవచ్చని భారత్‌ను పొగడుతోందని, చైనాపట్ల భారత్ అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. ఒకమాట ఇస్తే దానికి కట్టుబడి ఉండే మనస్తత్వం భారత్‌ది. చైనా అలా కాదు పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటుంది. ఆసియాలో చైనా తరువాత భారత్ బలమైన దేశమని చైనాకు తెలుసు. వాంగ్ మాట్లాడుతూ చైనా,భారత్ సంబంధాలలోకొన్ని వైరుధ్యాలు వున్నప్పటికి ఈ ఏడాది ఇరు దేశాల సంబంధాలు 75ఏళ్లు కావస్తున్నదని, మా మధ్యచర్చలు ఫలవంతం అవుతాయని వాంగ్ పేర్కొన్నారు. రెండు దేశాలు ప్రాచీన నాగరికతను కలిగివున్నాయని, ఈ నేపథ్యంలో సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటామని వాంగ్ పేర్కొనడం గమనార్హం.సుస్థిర అభివృద్ధికి భారత్‌తో కలసి పనిచేస్తామని చైనా వాస్తవికతకు అద్దంపట్టాలి. ఇటీవల అమెరికా వివిధ దేశాలపై విధించిన సుంకాలు ప్రయోజనకరం కాదని,దేశాల మధ్య ఈరకమైన ధోరణి అమెరికా నిరంకుశ విధానానికి నిదర్శనమని, ఏదేశ ప్రయోజనాలు ఆదేశానికి ఉంటాయని, అంతర్జాతీయ సహకారానికి కట్టుబడి ఉండాలి కాని సుంకాలు విధించటం చేటు తెస్తాయని వ్యాఖ్యనించారు. ఏమైతేనేం చైనా, భారత్‌తో సామరస్య పూర్వకంగా మెలగి, రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలని పరిష్కరించుకుని చైనా మాటమీద నిలబడి తన విశ్వసనీయతను చాటుకోవాలి. ●

## ప్రజావాక్కు



### బెట్టింగ్ మాఫియాను పూర్తిగా అరికట్టాలి

గతంలో పట్టణాల్లో మాత్రమే అక్కడక్కడా కనిపించే ఈ బెట్టింగ్ మార్కెట్ నేడు పల్లెటూర్లో కూడా విస్తరిస్తుంది. ప్రస్తుతం చాలా మంది సంపాదనలో 50 శాతానికి పైగా బెట్టింగ్ పైనే పెడుతున్నారు. దీంతో అమాయక ప్రజలు బెట్టింగ్ మాఫియా ఉచ్చులో చిక్కుకుని తమ దగ్గర ఉన్న డబ్బుని ఈబెట్టింగ్ రూపంలో డబ్బు పోవడంతో తర్వాత తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు.బెట్టింగ్ రాయుళ్లు బెస్ట్ టైమ్‌గా భావించే ఈ ఐపీఎల్‌లో కోట్ల రూపాయల బెట్టింగ్ జరిగే అవకాశాలు ఉండవచ్చని దిన పత్రికల్లో వార్తలువస్తున్నాయి కాబట్టిబెట్టింగ్ మాఫియాలను గుర్తించి వాటిని నిర్వహించే వారిపైన కఠిన చర్యలు వెంటనే ప్రతీ రాష్ట్రంలో ఆయా పోలీసు శాఖ తీసుకుంటే ఈ బెట్టింగ్ మాఫియాను పూర్తిగా అరికట్టవచ్చు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సామరస్యంతో మెలగాలి

రెండు యుద్ధాల మధ్య ఉండే విరామం మాత్రమే శాంతి అని అప్పుడెప్పుడో ఓ సీనియర్ మిలటరీ ఆఫీసర్ చక్కగా సెలవిచ్చాడు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, రష్యా ఉక్రెయిన్‌ల మధ్య సయోధ్య కుదుర్చడానికి పుతిన్ జెలెన్‌స్కీలతో మంతనాలు చేస్తూండగా ఈ రెండు దేశాల మధ్య యుద్ధం మాత్రం ఆగట్లేదు. అలాగే ఇజ్రాయిల్ గాజా మీద బాంబుల వర్షాన్నికురిపిస్తూనే ఉంది.వేల మంది అమాయక ప్రాణాలుఈ మారణహోమంలోఆహుతి అయిపోతున్నాయి. ఈ యుద్ధాలవలన అనేక రంగాలలో పెంచుకున్న దేశాభివృద్ధి సర్వనాశనం అయిపోతున్నది. భూగోళం లోని అన్ని దేశాలను ఏలుతున్నవారు సామరస్యంతో, పరస్పర చర్చలతో పరిస్థితులను చక్కదిద్దుకోకపోతే ఇన్నాళ్ళ సంస్కృతి, సంప్రదాయం, మానవత్వం మంట గలసి పోయినట్టే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఆన్‌లైన్ షాపింగ్ జాగ్రత్త

ఇప్పుడు అంతా ఆన్లైనే. నిత్యావసరాల నుండి భోజనం, టిఫిన్‌అన్ని ఆన్లైన్‌లో ఆర్డర్‌కు ప్రజలు అలవాటుపడ్డారు. కొందరు సైబర్ నేరగాళ్లు కస్టమర్స్‌కి ఫోన్ చేసి, లేదా మెయిల్ ద్వారా మీరు కొనుగోలు చేసిన వస్తువులపైనా భారీ డిస్కౌంట్ పొందారని,అందుకు మేము పంపే లింక్ క్లిక్ చేయమని ఎరవేస్తారు. ఎవరూ క్లిక్ చేయకూడదు.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

### సమస్యకు పరిష్కారం ఎప్పుడు?

ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య ఘర్షణలు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి.అయితే ఇటీవల గాజాలో చోటుచేసుకున్న వైమానిక దాడులు మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. గత 24 గంటల్లో 62మంది పౌరులు మరణించారని గాజా అధికారులు వెల్లడించారు. వీరిలో చిన్నారులు కూడాఉన్నారని తెలుస్తోంది. దక్షిణగాజాలోనిఖాన్ యూనిస్‌వద్ద ఉన్న పునరావాస కేంద్రంపై జరిగినదాడిలో పెద్దసంఖ్యలో శరణార్థులుప్రాణాలు కోల్పోయారు. ఈఘటన అంతర్జాతీయ సమాజాన్ని కదిలించేలా ఉంది. 2007లో హమాస్ గాజాపాలనను చేపట్టినప్పటి నుంచి ఇజ్రాయిల్ కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నది. గాజాలో నివసించే ప్రజలు విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు వంటి ప్రాథమిక సౌకర్యాలకు కూడానోచుకోలేని పరిస్థితినెలకొంది. ఇది మానవీయ సంక్షోభానికి దారితీసాయి.ఇజ్రాయిల్, హమాస్ మధ్య ఘర్షణ ప్రతి కొన్నిసంవత్సరాలకు ఒకసారి ఉధృతమవుతుంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### నిరసన ప్రాథమిక హక్కు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలపకుండా జీవో జారీ చేయడంవిచారకరం. నిరసనతెలపడం పౌరుల ప్రాథమిక హక్కు. అది స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ప్రతీక అని పాలకులు మరిచారు.గతప్రభుత్వం అనుసరించిన ఒత్తిడిపూర్వక విధానాల మూలంగానే ఇప్పటి ప్రభుత్వాన్ని ప్రజలు విద్యార్థులు ఎన్నుకున్నారని గత ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలతో పాటు ప్రజాస్వామ్య పునరుద్దరణ లక్ష్యంగా ప్రభుత్వం ఏదో హామీని ఇచ్చింది అని ప్రభుత్వం మరిచినట్టుంది. రెండు దశలుగాసాగినమలి దశపోరాటంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం సజీవ సాక్షి అని ప్రభుత్వం మరిచిపోయింది.

-భారత అవినాష్, జనగామ

### గోతులమయంగా మారిన రేగొండ రోడ్డు


హన్మకొండ జిల్లా పరకాలనుండి రేగొండకి వెళ్లే రహదారి గోతుల మయంగా మారి నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ వున్నారు.ముఖ్యంగా చెన్నాపూర్‌నుండి భారీ గోతులు వున్నాయి.రాత్రి వేళ అనేక వాహనాలు చీకటిలో రోడ్డు ఏర్పడక ఎగిరి పల్టీలు కొట్టిన సందర్భాలున్నాయి.ఈ రహదారి గుండా నిత్యం వివిధ ప్రాంతాలకు వాహనాలు ప్రయాణిస్తాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డును మరమ్మత్తు చేయాలి.

-ఎం.నాగరాజు, మంథని

# ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న సెల్‌ఫోన్లు

డాక్టర్ మోటె చిరంజీవి

సెల్ ఫోన్ మన జీవితంలో ఒక భాగమైపోయింది. ఎంతలా అంటే లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకొనే వరకు మనతోనే ఉంటుంది. మళ్లీ పడుకున్న తర్వాత మన పక్కనే ఉంటుంది. క్షణానికి ఒక్కసారైనా బుల్లి సెల్ ఫోన్‌ను చూడందే నిద్రపట్టదు. ఇది పెద్దవారి నుంచి చిన్న పిల్లల వరకు అందరికీ ఇదే రుగ్మతలా మారిపోయింది. మనకు తెలియకుండానే దానికి బానిస అవుతున్నాం. ఇది వ్యసనంగా మారి మనల్లే కాకుండా మన పిల్లలను సైతం నాశనం చేస్తోంది. మనం ఏంచేస్తామో మన పిల్లలు కూడా అదే రకంగా చేస్తారు. కాబట్టి మనం నిత్యం ఫోన్ చూస్తూ ఉంటే వారూ కూడా అదే పనిచేస్తున్నారు. అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటిచూపు మందగించడమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనాత్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువవాడితే అంత మంచిదని, 8ఏళ్లలోపు పిల్లలకు ఫోన్లుఇవ్వకపోవడం బెటర్ అని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. షాపింగ్ నుంచి బ్యాంకింగ్ సేవల వరకు అన్నీ మనం కూర్చున్నచోట నుంచే సెల్‌ఫోన్‌తోనే జరుగుతున్నాయి.వీటి వాడకంవల్ల పనులన్నీ ఈజీగా అయిపోయినట్టుగా అనిపించినా మీకు తెలియకుండానే మీరు సోమరులుగా మారిపోతారు. అలాగే సెల్‌ఫోన్లకు బానిసలు అవుతారు. కరోనా కంటే ముందు పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇచ్చేవారేకాదు. కానీ కరోనా సమయంలో ఆన్లైన్ క్లాసుల వల్లస్కూల్, కాలేజీ పిల్లలు మొబైల్ ఫోన్లకు బాగా అలవాటుపడ్డారు. నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి ముదుసలి వరకూసెల్ వలయంలో చిక్కుకుపోయారు. ఫోన్ అందరినీ కట్టుబాని సలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయేవరకూ తనపై ఆధారపడేలా మలుచుకుంది. యువతీ యువకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు. గంటల కొద్దీ చాటింగ్‌చేస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారు.సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు. ప్రత్యక్ష ఫ్రెండ్స్‌కంటే ఆన్‌లైన్ మిత్రులేఎక్కువగా ఉంటున్నారు. అతిగా ఫోన్‌వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటిచూపు మందగించడమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనాత్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంతమంచిదని వైద్యనిపుణులు సూచిస్తు చిన్నప్పుడు అన్నం తినకపోతో జోలపాటలు, ఉగ్గుపాటలు, పాడటం మానేసి సెల్‌ఫోన్‌లో వీడియోలు చూపిస్తూ ఇప్పటి ఆధునికతరం అమ్మలు తినిపిస్తున్నారు. ఎదుగుతున్న పిల్లల మీద స్మార్ట్‌ఫోన్లు చాలా ఎఫెక్ట్ చూపిస్తాయి.వాళ్లమనసులు, శరీరాలు, మొబైల్ ఫోన్స్, టాబ్స్ లాంటి గాడ్జెట్‌ల నుంచి వచ్చే రేడియేషన్‌వల్ల చాలాఎఫెక్ట్ అవుతాయి. వాళ్లకు హాని కలిగిస్తాయి. సెల్‌ఫోన్లతో పాటు ఇతర వైర్లెస్ పరికరాల



నుంచి వచ్చే మైక్రో వేవ్ రేడియేషన్ చాలాహానికరం. దీని ద్వారా పెద్దలకంటే పిల్లల్లో చాలా ఎక్కువగా ప్రభావం ఉంటుంది. సెల్‌ఫోన్ అలవాటు ఎంతలా ఉందంటే మూడు పూటల తినడానికి స్తోమత లేనివారు కూడా 90శాతం సెల్‌ఫోన్ వినియోగి స్తుండగా,వారిలో 60శాతం మంది స్మార్ట్‌ఫోన్‌ను వినియో గిస్తున్నారని స్వయంగా లెక్కలు చెపుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ వాడటం మొదలు పెట్టినప్పటి నుంచి కనిపించే స్నేహితులు కన్నా, ఆన్‌లైన్ మిత్రులు వందల సంఖ్యలో పుట్టుకొస్తున్నారు.ముఖ్యంగా ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ మరీ ఎక్కువ వుతున్నారు.అమ్మాయిలను టార్గెట్ చేసే అబ్బాయిలు, అబ్బాయిలను టార్గెట్ చేసే అమ్మాయిలు ఇందులోనే ఎక్కువే. మోసపోవడం, హత్యలు చేయడం, ఆత్మహత్యలకు దారితీ స్తుండటం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. సెల్ చూడకం టూ తండ్రి మందలించాడనో, తల్లిమందలించిందనో, అన్న మందలించిదనో ఉండడం మందలించడంతో క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అవసరానికి ఉపయోగిస్తే బాగుంటుంది కానీ అస్తమానం ఉపయోగిస్తే మాత్రం ఇబ్బందులు, నష్టాలకు గురికాకమానరు. సెల్‌ఫోన్ ఉంటే వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, గూగుల్, యూట్యూబ్ అంటూ సోషల్ మీడియా ఛానల్స్ చూస్తాం. ఇప్పుడు ఆ సామాజిక మాధ్యమాలే మోసాలు, ఆర్థిక సమస్యల్లో కూరుకుపోనిస్తున్నాయి. యూత్‌ఆన్‌లైన్‌లో ఆటలు ఆడుతూ బ్యాంకు ఖాతాల్లోఉన్న డబ్బులను ఖాళీచేసి తల్లి దండ్రులకు క్షోభను కలిగిస్తున్నారు.విద్యావంతులైన వారు సైతం ఇలాంటి మోసాలబారిన తరుచూపడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి సైబర్‌దాడులు అధికంఅయిపోయ్యాయి. గంజాయి, డ్రగ్స్, మద్యం ఇవే కాదు డిజిటల్ రూపంలోనూ వ్యసనం యువతను వెంటాడుతోంది.వారు మొబైల్ వదలడం లేదు. చిన్న పిల్లలు అయితే సెల్‌ఫోన్ ఇస్తేనేతింటాం, చెప్పింది చేస్తాం అంటూ మారంచేస్తున్నారు. పేరెంట్స్ కూడా వారిని బుజ్జగించే క్రమంలో పిల్లలచేతుల్లో సెల్‌ఫోన్ పెట్టేస్తున్నారు. దీంతో ఆడుతూ,పాడుతూ టైం గడపాల్సిన బాల్యం, స్మార్ట్ ఫోన్ చెరలో బందీఅవుతోంది. చాలా మంది చిన్నపిల్లలు ఏడుపు ఆపడానికి సెలఫోన్లను అలవాటు చేస్తారు. కానీ ఈసెల్‌ఫోన్ల నుంచి వెలువడే విద్యు దయస్కాంత వికిరణం పిల్లల ఆరోగ్యానికి చాలా డేంజర్ అని వైద్య అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లలకు ఫోన్లను ఇచ్చి అన్నం తినిపించే వారు కూడా చాలామందే ఉన్నారు. కానీ ఇలాంటి సమయంలో తల్లులుచాలా జాగ్రత్తగా ఉండాలి. సెల్‌ఫోన్ నుంచివెలువడే అతినీలలోహిత కిరణాలు మనుషు లకు చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. సెల్ ఫోన్ నుంచి వెలువడే యూవీకిరణాలు పిల్లల కళ్లను దెబ్బ తీస్తాయి. దీనివల్ల నిద్రలేమి, మెదడు పనితీరు తగ్గడం, జ్ఞానం, కొన్ని సార్లు పిల్లల ప్రవర్తనను కూడా ప్రభావితం చేస్తుందని నిపు ణులు చెబుతున్నారు.సెల్‌ఫోన్‌ను ఎక్కువగా చూసే పిల్లల్లో మాట్లాడటంలో ఆలస్యం,మానసిక వైకల్యం, గందరగోళం, ఆలోచనా లోపం, శారీరక శ్రమ తగ్గడం వల్ల ఊబకాయం,ఎముకల ఆరోగ్యం దెబ్బతినడం వంటి సమస్యలు వస్తాయి. మనదేశంలో స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉన్నపిల్లల్లో దాదాపు 93శాతం మంది మొబైల్ గేమ్స్ ఆడడానికి ఇష్టపడుతున్నారు. వాళ్లలో చాలా మందికి అవుట్డోర్ గేమ్స్ ఆడటం ఇష్టం లేదని సౌరాష్ట్ర యూనివర్సిటీ చేసిన ఒక సర్వేతెలిపింది. దీనిప్రకారం 54శాతం మంది పిల్లలకు వాళ్ల తల్లులే ఫోన్‌వాడడం అల వాటు చేస్తున్నారని, ఇలా మొబైల్ అలవాటు చేసే వాళ్ల దాదాపు 30శాతంమంది మాత్రమే ఉద్యోగాలు చేసే వాళ్ల ఉన్నారు. మిగతా 70 శాతం మంది ఇంట్లోనే ఉంటున్నారని తెలిపింది. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



అచ్చెన్నాయుడిని పుట్టిన రోజు సందర్భంగా సత్కరిస్తున్న చంద్రబాబు

## మంత్రి అచ్చెన్నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా పరిష్కారంలో నిబద్ధత,అంకిత భావంతో సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.ఎవ్వరెన్ని ఇబ్బందులు పెట్టినా,నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారన్నారు.ఆయన ఆదర్శవంతమైన నేత అన్నారు.టీడీపీ పట్ల ఆయన ఎంతో గురుతర బాధ్యతతో వ్యవహరించారన్నారు.సచివాలయంలో మంత్రి అచ్చెన్ననాయుడు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.కేక్ కట్ చేసి అచ్చెన్నాయుడుకు సీఎం చంద్రబాబు ఆప్యాయంగా తిన్పించారు.మంత్రి . అచ్చెన్నాయుడుకు సీఎస్ కె.విజయానంద్, మంత్రులు. సవిత,కొల్లు రవీంద్ర, సత్య ప్రసాద్, ఆనం రామనారాయణ రెడ్డి,నాదెండ్ల మనోహార్,కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్,రాం ప్రసాద్‌రెడ్డి, నారాలోకేష్,డోలా వీరాంజనేయులు,గుమ్మడి సంధ్యారాణి,కొలను పార్ధసారధి,వంగలపూడి అనిత,బిసి జనార్ధనరెడ్డి,నిమ్మల రామానాయుడు,వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు.

## 31 లోపు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించండి, వడ్డీలో 50 శాతం రాయితీని పొందండి

### -పురపాలక శాఖ అడిషనల్ డైరక్టర్ అనురాధ,

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆస్థి పన్ను బకాయిలు ఈ నెల 31 లోపు చెల్లించాలని, గడువు లోపు ఒకే సారి ఏకమొత్తంలో చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పురపాలక శాఖ అడిషనల్ డైరక్టర్ సి. అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని పుంపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో ఇంటి పన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్ధ సంవత్సరానికి జూన్, రెండవ అర్ధసంవత్సరానికి డిసెంబర్ లోపు పన్ను చెల్లించని వారు 2శాతం వడ్డీ తో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలక సంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూళ్ల మెరుగుపరచుటకు, ఆస్థి పన్ను, ఖాళీ స్థలంపై పన్నులు ఈ నెల 31 లోపు ఏకమొత్తంలో ఒకే సారి చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కావున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పిఠాపురంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌వేదికగా వివరించారు.ఈ వంతెన నిర్మాణానికి తాను వాగ్దానం చేసానన్నారు.ఇప్పుడు నిధులు మంజూరు కావడం,పరిపాలనా అనుమతులు ఇవ్వడంతో తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ -సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి ఖిసేతు బంధన్‌ఖి పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంపిపి స్థానాలకు నేడు ఎన్నికలు

**అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ కారణాల వల్ల ఖాళీగా పడిన ఐదు ఎంపిపి స్థానాలకు నాలుగు వైస్ ఎంపిపి స్థానాలకు గురువారం ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో భారీగా పోలీసులు మోహరించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పోలీసు, రెవెన్యూ అధికారులు ఇందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. చనిపోవడం, రాజీనామా చేయడం, తదితరకారణాల వల్ల ఖాళీపడిన ఎంపిపి, వైస్ ఎంపిపి స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రొద్దం, గాండ్లపెంట, రామగిరి, కణేకల్లు, కంబదూరు, ఎంపిపి స్తానాలకు ఉరవకొండ, పెద్దపప్పూరు, యల్లనూరు, రాయదుర్గంలలో ఉప ఎంపిపి స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ మండలాల్లో ఇప్పటి వరకు వైసిపి వరే ఎంపిపిలుగా వైస్ ఎంపిపిలుగా ఉన్నారు. గురువారం జరిగే ఉప ఎన్నికల్లో ఎంపిపి, వైస్ ఎంపిపి స్థానాలకు సంబంధించి ఎన్నికల ఫలితాలు మారుతాయా, లేక ఆ పార్టీవారే కొనసాగుతారా అన్నది చర్చనీయాంశంగా మారింది. అధికార తెలుగుదేశం పార్టీ వారు బలప్రయోగం చేసి వైసిపి వారిని ఎక్కడైనా తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు ఉన్నాయా, లేదా అన్నది తెలియాల్సి ఉంది. రాప్తాడు నియోకవర్గం రామగిరి మండలానికి సంబంధించి ఎంపిపి స్థానానికి గురువారం ఎన్నిక జరగనుంది. ఈ

**భారీ పోలీసు బందోబస్తుతో ఏర్పాట్లు**

**రామగిరిలో ఉద్రిక్త పరిస్థితులు**

పరిస్థితుల్లో బుధవారం రామగిరి మండల కేంద్రంలో టిడిపి, వైసిపి వర్గీయులు ఒకరిపై మరొకరు రాళ్లదాడులకు దిగారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితులను అదుపులోకి తీసుకురావాల్సి వచ్చింది. రామగిరి ఎంపిపి ఎన్నిక గురువారం జరగనుండటంతో వైసిపి వర్గీయులు బుధవారం మధ్యాహ్నం విప్ పత్రాలు అందించేందుకు మండల కేంద్రానికి వచ్చారు. అదే సమయానికి టిడిపి వర్గీయులు కూడా అక్కడకు రావడంతో ఒకరికొకరు మాటమాట పెరిగి గొడవకు దిగారు. వైసిపి వర్గీయులు వచ్చిన వాహనాన్ని టిడిపి వర్గీయులు ధ్వంసం చేశారు. టిడిపి వర్గానికి చెందిన యాదగిరి బొలేరాను వైసిపి వర్గీయులు ధ్వంసం చేశారు. దీనిపై ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. వైసిపి వర్గీయులు తక్కువగా ఉండటంతో, తెలుగుదేశం నాయకులు గుంపులుగా రావడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సిఐ శ్రీధర్, రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ గొడవను సర్దుమనిచే ప్రయత్నం చేశారు. వెంటనే డిఎస్పీ హేమంత్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గీకులను అక్కడి నుంచి పంపించేశారు. అయితే తాము అధికారంలో ఉన్నా ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లు తామపై దాడులకు దిగుతున్నారని, టిడిపి వర్గీయులు ఆరోపించగా తమపై దాడి చేసి తామే దౌర్జన్యం చేశ్వామంటూ టిడిపి వర్గాలు మాపై నింధలు వేసి కేసుల్లో ఇరికించేందుకు యత్నిస్తున్నారని వైసిపి వర్గీయులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన విషయం తెలుసుకున్న ఎస్పి రత్న వెంటనే రామగిరికి చేరుకుని అక్కడి పరిస్థితులను సమీక్షించారు.

గురువారం జరగనున్న ఎన్నికకు అక్కడ అధికారులతోనూ పోలీసులతో సమీక్ష నిర్వహించారు. దాదాపు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. రామగిరి మండల పరిషత్ కార్యాలయం పోలీసుల ఆధీనంలోకి వెళ్లింది. నేడు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సంఘటనపై కూడా ఇరు వర్గీయుల ఫిర్యాదులను స్వీకరించి సమాచారాన్ని సేకరించి విచారణ జరిపి చర్యలు చేపడుతామని తెలిపారు.

## బ్యాంకింగ్ మోసాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధితులకు ఆర్థికంగా చేయూత నివ్వాలి

### రాజ్యసభలో వైఎస్సార్సీ ఎంపి మేడా రఘునాథ్ రెడ్డి

**రాజంపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త** దేశంలో బ్యాంకింగ్ రంగంలో పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నాయని రాజ్యసభలో వైసీపీ ఎంపి మేడా రఘునాథరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.202425 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో దేశంలో జరిగిన వేలకోట్ల బ్యాంకింగ్ మోసాలకు గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ మోసాల నుంచి బాధితులు గట్టెక్కాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఆర్థికంగా చేతునిచ్చి ఆదుకోవడమే ప్రత్యామ్నాయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బుధవారం బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు 2024 పై రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బ్యాంకింగ్ రంగం సంవత్సరాలుగా నక్షత్రాల రేటుతో వృద్ధి చెందుతోందన్నారు. అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ఈ బిల్లును స్వీకరించడానికి ఈ బిల్లును స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. భారతదేశంలో బ్యాంకింగ్ మోసాల కేసులు 202425 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో 27 పెరిగి 18,461 కేసులకు చేరుకున్నాయి. అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంలో 14,480 కేసులు నమోదయ్యాయి. 20 2425 ఆర్థిక సంవత్స రం



ప్రథమా ర్థంలో పాల్గొన్న మొత్తం మొత్తం దాదాపు ఎని మిది రెట్లు పెరిగి 21, 367 కోట్లకు చేరిందని వివరించారు. ఈ సంద ర్భంగా ఆంధ్ర ప్రదేశ్లో జరి గిన అగ్రిగోల్డ్ కుంభకోణం గురించి ఈ కుంభకోణంలో ఇక్కడ వైసిపి అధినేత సీఎంగా జగన్ మోహన్ రెడ్డి బాధితులను ఆదుకోవడానికి ప్రత్యక్ష రాష్ట్ర జోక్యాన్ని నిర్ధారించే అపూర్వమైన చర్య తీసుకుందన్నారు. 10.40 లక్షల మంది బాధితులకు 667 కోట్లు విడుదల తీసి ఆదుకున్నట్టు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు ఓలుపల్లి మోహనరంగాకు రిమాండ్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టీడీపీ కార్యాలయంపై 2023 ఫిబ్రవరి 20న జరిగిన దాడి కేసులో విజయవాడ కోర్టు ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధించింది.రాజమహేంద్రవరం పోలీసులు మంగళవారం స్థానికంగా అతన్ని అదుపులోకి తీసుకొని గన్నవరం, సీఐడీ పోలీసులకు అప్పగించారు. నిందితుడిని తొలుత గన్నవరానికి తర్వాత విజయవాడ సీఐడీ కార్యాల యానికి హజరు పరిచారు.నేడు విజయవాడలోని సీఐడీ కోర్టులో పోలీసులుహాజరు పరిచారు.ఈ కేసు లో నిందితుడు తన న్యాయవాది ద్వారా ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాడు. విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు అతనికి బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది.దీంతో ఏ1గా ఉన్న రంగా అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. వంశీపై నేరారోపణ కేసుల్లో రంగా కీలకంగా వ్యవహరించారనేది పోలీసుల అభియోగం.ఈ క్రమంలో ఆయన పట్టుబడ్డారు.టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో రంగా పాత్రపై సిఐడి పోలీసులు విచారణ చేపట్టారు.

# తిరుమల సమాచారం

## అన్నమాచార్యవిగ్రహానికి వంశీకుల అభిషేకం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** పద కవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్య వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యవిగ్రహానికి ఆయన వంశీకులు అభిషేకం నిర్వహించారు. ఉదయం అన్నమయ్య విగ్రహానికి విశేష అభిషేకాలు జరిపించి, పూజలు చేశారు. అన్నమాచార్య వంశస్థులు తాళ్ళపాక రాఘవ అన్నమాచార్యులు. తాళ్ళపాక భరద్వాజ్, తాళ్ళపాక హయగ్రీవ నారాయణాచార్యులు, కంచి రాజేశ్, పడితి ప్రేమ్‌కుమార్,భజనమండలి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.



## వేడుకగా అన్నమయ్యసంకీర్తనలు

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై 32వేల సంకీర్తనలు రచించి, ఆలపించిన తొలి తెలుగువాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్యుల జీవితం పరమపావనమని, స్వామివారి కీర్తిని దశదిశలావ్యాప్తిచేసిన ఆయన సేవలు అజరామరమని అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు తెలిపారు. అన్నమయ్య వర్ధంతి వేడుకలను బుధవారం సాయంత్రం నారాయణగిరి ఉద్యానవనాల్లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇక్కడ శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి ఊంజల్‌సేవ నిర్వహించారు. అన్నమాచార్య గోష్టిగానం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. తిరిగి అక్కడ నుండి స్వామివారు ఆలయంకు చేరుకున్నారు.



## 30న ఉగాది ఆస్థానం - నేడు గోవిందరాజుని ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీ తెలుగునూతన సంవత్సరం విశ్వావసునమ ఉగాది పర్వదినం జరగనుంది. ఈ సందర్భంగా గురువారం(నేడు) తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అనంతరం ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. అనంతరం భక్తులను 9.30గంటల నుండి దర్శనానికి అనుమతించనున్నారు.



## టిటిడి ట్రస్టులకు భారీగా పెరిగిన విరాళాలు

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సేవాభావంతో కూడా విద్య,వైద్య రంగాల్లో విశేష సేవలందిస్తున్న విషయం విదితమే. ఇందు కోసం టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు భారీగా విరాళాలందజేస్తుండటం తెలిసిందే. గత తొమ్మిదిరోజుల్లో వివిధ ట్రస్టులకు 26.85కోట్లరూపాయలు విరాళాలందాయి. ఇందులో అత్యధికంగా



శ్రీవారి ఆలయ నిర్మాణట్రస్ట్‌కు 11.67కోట్లు, ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 6.14కోట్లు, బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్ట్‌కు 4.88కోట్లు విరాళాలు అందినట్లు టిటిడి సమాచారం. తాజాగా బుధవారం దాత టిటిడి విద్యాదానట్రస్ట్‌కు 1.01కోట్ల రూపాయలు డిడిలను అందజేశారు. రాజమహేంద్రవరంకు చెందిన తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు 1.01కోట్ల రూపాయలు విరాళాలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా దాతను అభినందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎమ్మెల్యే గ్రీవెన్స్‌లో భూసమస్యల గోల: నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కారం

**శ్రీకాళహస్తి,మార్చి 26 ప్రభాతవార్త** ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పంచాయతీరాజ్ అతిథి గృహంలో 'గ్రీవెన్స్‌డే'ను నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ప్రజలు తమ భూ సమస్యను పరిష్కరించాలంటే మొర బెట్టుకున్నారు. అయితే ప్రభుత్వ లక్ష్యం ప్రతి సమస్యను నిర్దేశిత కాల పరిమితిలో పరిష్కారిస్తామని సమస్యల్లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దుటకు అధికారులు సహకరించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కోరారు. వచ్చి భూ సమస్యను వివరించిన వారికి ఎంఎల్ఏ గత వైకాపా పాలనలో మీ భూములకు ఎసరు పెట్టారని దాంతోనేడు కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని తమపై నమ్మకంతో కొల్లలు అర్జీలతో పాటు బాధితులు బయటకు వచ్చి మొరబెట్టుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రతి బుధవారం ఆయా ప్రాంతాల్లోని ఎంఎల్ఏలు గ్రీవెన్స్ దేను నిర్వహించుటకు ఆదేశించారని ఈ నేపథ్యంలో తాను ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఎంఎల్ఏ వివరించారు.ఈ దర్బార్‌లో కొల్లలుగా భూ సమస్యలు వచ్చాయని వివరించారు. కొందరు ఇంటి స్థలాలను కబ్జా చేసారని కొందరు మీడియా వారు అప్పటి అధికార పార్టీ ముసుగులో పదుల సంఖ్యలో ఆక్రమించుకున్నారని వివరించారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో భూ సమస్యలు కొల్లలుగా ఉన్నాయన్నారు. ఈ ఒరెండు మండలాలు శ్రీకాళ హస్తి పట్టణానికి సమీపంలో ఉండటంతో ప్రభుత్వ భూములతో పాటు



'గ్రీవె న్స్‌డే'లో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజల భూములను కూడా కబ్జాచేసారని ఎంఎల్ఏ వివరించారు. ఇక మీదట ప్రతి సోమవారం ఆర్‌డిఓ సారథ్యంలో గ్రీవెన్స్ దేను నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఎల్ఏ వివరించారు. వచ్చేనెల 15న నియోజకవర్గంలో 9 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించి 'శ్వేత పత్రం'విడుదల చేస్తామని ఎంఎల్ఏ ప్రకటించారు. అలాగే రాబోవు ఏడాది చేపట్టబోయే ప్రగతికి సంబందించి కూడా ప్రణాళికలు విడుదల చేస్తామని సుధీర్‌రెడ్డి వివరించారు. మే మాసంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ఆపివేసిన టిడ్కో ఇళ్ళను పూర్తి చేసి దానితో గ్రీవెన్స్‌డేలో సమస్యలు వింటున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి.పాటు కొత్త పెన్షన్లను కూడా అందిస్తామని వివరించారు. గత పాలకుల హాయంలో ఇళ్ళు,స్థలాలు పొందిన వారు ఒక సారి వెరిఫికేషన్ చేసుకొని తరువాత ఇళ్ళు నిర్మించుకోవాలని ఎంఎల్ఏ పిలుపు నిచ్చారు.

## నేడు షబ్బె ఖదర్:ఆరాధనతో పాపాల నిష్కృతి

### కన్నీరు మున్నీరుగా అల్లాహ్‌ను శరణజొచ్చే రాత్రి

**శ్రీకాళహస్తి,మార్చి 25 ప్రభాతవార్త** ముస్లిం సొదరులు గురువారం రాత్రి షబ్బెఖదర్‌ను జరుపుకుకోనున్నారు. సాయంత్రం ఇఫ్తార్ విందుల నుంచి కిట కిటలాడుతాయి. రంజాన్ మాసంలో అతి ముఖ్యమైన రోజు షబ్బేఖదర్. ఈ మేరకు పట్టణంలోని 14 మసీదులను నిర్వహణ కమిటిలు ముస్తాబు చేస్తున్నారు. ఎటు చూసినా ముస్లింలు 'లాయిలాహ ఇల్లల్లా' అంటూ ధ్యానిస్తూ భక్తి పారవశ్యంలో మునిగి శరణుజొచ్చే రాత్రి. కొందరికి ఇదే పండగ రోజుగా భావిస్తారు. ఇందుకు కారణం ఈ రోజే ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే 'దివ్యఖుర్‌ఆన్' ఆకాశం నుంచి భూమికి దైవదూత జిబ్రాయిల్ ద్వారా మహమ్మద్ ప్రవక్తకు అందించిన పవిత్ర దినం. వెయ్యినెలల కన్నా (సుమారు 83 సంవత్సరాల కన్నా) పవిత్ర దినంగా భావిస్తారు. ఈ పవిత్ర గ్రంథంలో ఏ ఒక్క సంవత్సరమో లేక ఒక్కరోజులోనో అల్లాహ్ జిబ్రయిల్ సొల్లెఅలా సొల్లాం ద్వారా మహమ్మద్ ప్రవక్తకు పంపలేదని పేర్కొన్నారు. సుమారు 23సంవత్సరాల పాటు పంపినట్లు పలు మత గ్రంథాల్లో పేర్కొన్నారు.ఈ రోజు ప్రాధాన్యతకు సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో ఓ ప్రత్యేకమైన మంత్రంలో(99వ సూరాలో) పేర్కొన్నారు. దానినే 'ఇన్నా అన్సల్న . . లైలుతుల్ ఖదర్.' అంటారు. దివ్యఖుర్‌ఆన్‌ను దేవ దూతల్లో అతి ముఖ్యమైన జిబ్రిల్ సొల్లా అలాహోసొల్లాం అల్లాహ్ నుంచి సరాసరి చివరి ప్రవక్త అయిన మహమ్మద్ సొల్లా అలా ఓ సొల్లాంకు అందించారు.నాటి కాలమాన పరిస్థితుల్ని బట్టి ఈ దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొనబడింది. మక్కా నగరంలో 23 సంవత్సరాల పాటు రంజాన్ మాసంలోని షబ్బెఖదర్ నాడు అందించినట్లు పలుగ్రంధాల్లో పేర్కొన్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే మరో మూడు గ్రంధాలు,ఇంజిల్, తవారత్, జబుర్‌లలో కొన్ని అంశాలను సవరణలు చేసారు. కానీ దివ్యఖుర్‌ఆన్ సరాసరి అల్లాహ్ నుంచి అందిన నజరానాగా చెప్పబడుతుంది. కాబట్టి ఈ గ్రంధానికి ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొన్న ఇన్నాఅన్సల్‌నా అనే సూరాను 'సూరా ఖదర్' అంటారు. దివ్యఖుర్ ఆన్‌లో మొత్తం 114 సూరాలు(మంత్రాలు),6666 ఆయాత్‌లు ఉన్నాయి. సూరాయే

ఖదర్‌లో 5 ఆయత్‌లు ఉన్నాయి. ఈ సూరాలో ఇలా పేర్కొనబడి ఉంది.

# భారతదేశం గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

### - సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి

**కుప్పం, మార్చి 26 ప్రభాతవార్త** సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలు, పరిశోధనలు, ఆర్థిక పరంగా భారతదేశం గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆకాంక్షించారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా గుడుపల్లె మండలంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి ఆసక్తికర ప్రసంగం చేశారు. భారతదేశ భవిష్యత్తు యువతేనని యువత దేశం గర్వపడేలా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. విద్య అనేది ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని భావించిన సిఎం చంద్రబాబునాయుడు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తారన్నారు. ఆర్థికం, విద్య, పరిశోధనలతో దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన భావించారన్నారు. ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ అందుబాటులో వచ్చిందని సెల్‌ఫోన్లు, వివిధ రకాల గాడ్జెట్‌లు ఉన్నాయని అయితే వీటిని యువత మంచికి మాత్రమే వినియోగించాలని ఓ తల్లిగా తాను చెబుతున్నానని సూచించారు. తన మనవడు దేవాన్ష్ కూడా టెక్నాలజీని ఎంతమేర వాడాలో అంతమేర మాత్రమే వాడుతాడని పేర్కొన్నారు. ఎఐ, ఓటిటి వంటి టెక్నాలజీని ఎంతవాడాలో అంతే వినియోగించాలన్నారు. ప్రపంచం జనాభాలో రెండో స్థానంలో ఉన్న భారతదేశం టెక్నాలజీ రంగంలో 53వ ర్యాంకులో ఉందన్నారు. 2023లో సైన్స్ మరియు టెక్నాలజీలో పేటెంట్లు పొందడంలో ఆరోస్థానంలో ఉందన్నారు. యువత అంకితభావంతో నూతన ఆలోచనలతో ముందుకుసాగాలని సూచించారు. విద్యార్థులకు విద్య అనేది ఎంతో కీలకమన్నారు. అందులో కూడా ఓ లక్ష్యం, ఓ విజన్ ఉండాలని సూచించారు. కుప్పంలో సైన్స్ పరంగా విద్యార్థుల అభివృద్ధికోసం



.కుప్పం అగస్త్య ఫౌండేషన్‌లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

1999లోనే సిఎం చంద్రబాబు అగస్త్య ఫౌండేషన్‌కు 172 ఎకరాల స్థలం కేటాయించారని నేడు ఈకేంద్రం అద్భుతమైన సైన్స్ కేంద్రంగా రూపుదిద్దుకుందన్నారు.విద్యార్థులను చూసి తనకు చదువుకునే రోజులు గుర్తుకొస్తున్నాయని పేర్కొన్నారు. విద్యకు గ్రామీణ, పట్టణ ం అనే తేడా ఉండదన్నారు. సిఎం చంద్రబాబునాయుడుకు ప్రజలే ఫస్ట్ అని ఆ తర్వాతే కుటుంబం అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




## చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి : పౌరసంక్షేమ సంఘం

**కాకినాడ టౌన్ , మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** వేసవి ఎండలు పెరిగిన దృష్ట్యా జూన్ నెల వరకు నిర్వహణ జరిగే విధంగా జిల్లా కేంద్రంలోని అన్ని రహదారుల ప్రధాన కూడళ్లలో ప్రతి బస్ స్టాప్ వద్ద పార్కు ముఖద్వార ప్రదేశాల్లోనూ మున్సిపల్ కార్పోరేషన్ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పౌర సంక్షేమ సంఘం కోరింది.

ఈ సందర్భంగా పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ ఉదయంగం 9ల నుండి సాయంత్రంగం 4ల వరకు చలివేంద్రాల నిర్వహణ జరిగే విధంగా ప్రత్యేక అజమాయిషీ ఏర్పాటు చేయాలన్నారు. గత ఏడాది పాతిక లక్షలు వెచ్చించిన కార్పోరేషన్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన సిబ్బంది కరువయ్యి వేళల ప్రకారం నీటి సరఫరా జరగలేదన్నారు. మొక్కుబడిగా కొనసాగిన విషయాన్ని గుర్తు చేశారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ఆసుపత్రులు వాణిజ్య వ్యాపార సంస్థలు పెట్రోల్ బంకులు బ్యాంకులు దేవాలయాలు చర్చి మసీదు రైతుబజార్ సినిమా థియేటర్లు మద్యం దుకాణాలు కళ్యాణ మండపాలు గ్రంధాలయాలు ఆర్టీసి రైల్వే శాఖల అధికారులు వారి ప్రాంగణాల బయట బాటసారులకు అందుబాటుగా చలివేంద్రాలు ఏర్పాటు కు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి దుకాణ దారుడు షాపుల వద్ద త్రాగునీరు సౌకర్యం అందుబాటులో ఉంచే ఏర్పాటు చేయాలన్నారు. బాటసారుల దాహార్తిని తీర్చేందుకు దాతలు స్వచ్ఛంద సంస్థలు విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కాకినాడ సిటీ రూరల్ ప్రాంతాల్లో చలివేంద్రా లు ఏర్పాటు చేసిన వారికి పౌర సంక్షేమ సంఘం అభినందన పత్రాలు అందిస్తామని తెలిపారు.

## వైభవంగా వెంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణం



**అంబాజీపేట, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** మండలంలోని ఇసుకపూడి జక్కంశెట్టివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణమహోత్సవంను మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. సాహిత్య విద్యా ప్రవీణ సుసర్ల బుజ్జి, ఆలయ అర్చకులు ఖండవిల్లి వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో గుత్తుల సత్యనారాయణ- వెంకటరమణ, పితాని వెంకటేశ్వరరావు (శ్రీను)-వెంకటరమణ, మట్టపర్తి సత్యనారాయణ-మనోహరం, నామాల ఏడుకొండలు-లక్ష్మి దంపతులచే స్వామి వారి కళ్యాణాన్ని వైభవపేతంగా జరిపించారు.

సుప్రభాత సేవ, నగర సంకీర్తన, భజన, ఉపన్యాసములు, స్వామివారి గ్రామోత్సవం వైభవపేతంగా నిర్వహించారు. గోవింద నామస్మరణాలతో ఆ ప్రాంగణమంతా మారుమ్రోగిపోయింది. ఆధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించి, ప్రసాదం స్వీకరించారు.

## ఆర్వోబి ' నిర్మాణానికి రూ.59.70 కోట్లు మంజూరు

**పిఠాపురం, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** పిఠాపురం పట్టణంలో రూ.59.70 కోట్లతో ఆర్వోబీ పరిపాలన అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసిందని, కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు.పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలోని సామర్లకోట-ఉప్పాడ రోడ్డులో రైల్వే క్రాసింగ్ వద్ద వంతెన (ఆర్వోబీ) నిర్మాణాని కి రూ.59.70 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ ఆర్వోబీ నిర్మాణానికి గత ఎన్నికల సమయంలో ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని, అందులో భాగంగా మంగళవారం పరిపాలన అనుమతి ఇస్తూ జి ఓ జారిచేసినట్లు, కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. తొలుత వంతెన నిర్మాణ వ్యయం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని, అనంతరం దాన్ని కేంద్ర రహదారి మౌలికవసతుల నిధి (సీఆర్ఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం రీయింబర్స్మెంట్ చేస్తుందని ఆయన తెలిపారు.


## మళ్లీ బయటపడ్డ టిడిపి, జనసేన వర్గ విభేదాలు

**పిఠాపురం, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో తెలుగుదేశం, జనసేన పార్టీల పొత్తు ధర్మం ఒకలా ఉంటే, దానికి భిన్నంగా పిఠాపురం నియోజకవర్గంలో ఉంటుంది. ఏదోక రూపంలో జన సైనికులకు,వర్మ అభిమానులకు మధ్య దుమారం చెలరేగుతూనే వస్తుంది. తెలుగుదేశం పార్టీ అధిష్టానం వర్మను బుజ్జగిస్తున్నప్పటికీ, వర్మ అభిమానులను మాత్రం కట్టడి చేయలేకపోతోంది. పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ దృష్టిలో వర్మ ఉన్నారా..? అనే సందేహం, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు సదరు వేదికలను చూస్తే అర్థం అవుతుంది.పొత్తు ధర్మంలో భాగంగా, ఇరు పార్టీలు అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకోవాల్సి ఉండగా, ' ఎవరికి వారే యమునా తీరే..' అన్న చందాన, ఇరు పార్టీ ఇన్చార్జులు వ్యవహరిస్తున్నారు.జనసేన పార్టీ నాయకులు కలుపుకుని వెళ్లడంలో విఫలం అవుతున్నారనే, వాదనలు వినిపిస్తున్నాయి.దీనికి ఉదాహరణగా నియోజకవర్గంలోని గొల్లప్రోలు మండలం, చెందుర్తి గ్రామంలో బుధవారం జరిగిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం కార్యక్రమంలో



తేదేపా, జనసేన నాయకులు మధ్య జరిగిన ఘర్షణ చెప్పుకోవచ్చు.పిఠాపురం జనసేన ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ను తేదేపా నాయకులు అడ్డుకుని,మాజీ ఎమ్మెల్యే వర్మను కార్యక్రమానికి ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు.తీవ్ర ఉద్రిక్తత నడుమ రిబ్బన్ కటింగ్ అనంతరం మధ్యలోనే కార్యక్రమం నుండి ఆయన వెనుతిరగడం జరిగింది.ఇప్పటికైనా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన సైనికులకు, వర్మ అభిమానులకు మధ్య సఖ్యత ఏర్పడేలా చర్యలు చేపట్టకపోతే రానున్న రోజుల్లో కూటమి శ్రేణులపై ప్రజలకు విశ్వాసం కోల్పోతుందనే చెప్పాలి.

## వైభవంగా శ్రీ దొడ్డి గంగాలమ్మ జాతర మహోత్సవం



**మామిడికుదురు , మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** మామిడికుదురు మండలం లోని నగరం గ్రామంలో వేంచేసియున్న గ్రామదేవత శ్రీ దొడ్డి గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం బుధవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.గ్రామ దేవతను, ఆలయాన్ని బెంగళూరు నుండి రప్పించిన రంగు రంగుల పుష్పాలతో అలంకరణ చేశారు. గ్రామ దేవతకు ప్రజలంతా ముడుపులు,మొక్కుబడులు చెల్లించుకున్నారు.రాత్రి బాజా భజంత్రీలు,తీన్మార్ వాయిద్యాలు, బుట్ట బొమ్మల నృత్యాల నడుమ జాతర మహోత్సవం ఘనంగా జరిగింది.

## ది జాంపేట కో ఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచి కార్యాలయం ప్రారంభం

**రావులపాలెం, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** రావులపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది జాంపేట కో ఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచి కార్యాలయాన్ని బుధవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్రతో కలిసి ప్రారంభించారు. కార్యాలయాన్ని ప్రారంభించి యాజమాన్యం, సిబ్బందికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,



టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, సిద్దిరెడ్డి శ్రీను, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ బాల బాలాజీ స్వామివారి ఆదాయం రూ.18.90 లక్షలు



**మామిడికుదురు , మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారి హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు.36 రోజులకు గాను ఆలయ ప్రధాన హుండీల నుండి రూ.18,77,053 లు,అన్న ప్రసాదం హుండీల నుండి రూ.17,095 లు,వెరసి మొత్తం రూ.18,90,148 ల నగదు వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు.ఈ నగదుతో పాటు బంగారం 8.200 గ్రాములు, వెండి.13 గ్రాములు సమకూరినట్టు ఎ.సి. పేర్కొన్నారు.పర్యవేక్షణాధికారి ఆర్.శ్రీనివాస్ పర్యవేక్షణలో హుండీల లెక్కింపు జరిగింది. లెక్కింపు కార్యక్రమంలో అర్చక స్వాములు, గ్రామస్తులు ,ఆలయ సిబ్బంది,బ్యాంక్ ఆఫ్ బరోడా (అప్పనపల్లి) సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

**రావులపాలెం, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** గత వైసీపీ అరాచక పాలనతో అస్తవ్యస్తమైన పాలనను గాడిన పెట్టేందుకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం ఎమ్మెల్యే సత్యానందరావు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలకు సంబంధించి ఆయనకు అర్జీలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అన్నారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఫించన్ల పెంపు హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అమలులో ముందంజలో ఉన్న కూటమి ప్రభుత్వం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని



ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

విధంగా లక్షలాది మందికి రూ.35 వేల కోట్లను పెన్షన్ల రూపంలో అందజేస్తోందన్నారు. రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పెన్షన్లు అందిస్తున్న ఘనత చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రజాదర్బార్ లో అధికంగా గృహ నిర్మాణం, ఇళ్ళ స్థలాలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర ప్రజలకు అనేక సమస్యలు తలెత్తయని దీంతో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని నియోజకవర్గాల్లో ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. నేటి ప్రజాదర్బార్ కార్యక్రమంలో 75 వినతులు వచ్చాయని తెలిపారు. వీటిలో భూ సమస్యల ఉన్నాయని వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. తమ పరిధిలో పరిష్కారం కానీ పెద్ద సమస్యలను ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి భూ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, ముత్యాల బాబ్జి, కాసా విజయసాగర్, కోనాల అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ మృతిపై స్పందించిన హోంమంత్రి అనిత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. పాస్టర్ మరణంపై సమగ్ర విచారణకు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ను ఆదేశించినట్లు చెప్పారు. పాస్టర్ ప్రవీణ్ మృతి చెందిన ప్రదేశంలోని సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలించాలని సూచించినట్లు చెప్పారు. ఈ క్రమంలో క్రైస్తవసంఘాలు కోరిక మేరకు ప్రవీణ్ పోస్టుమార్టం వీడియోను రికార్డింగ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## వాహనాలకు అనుమతులు లేకుంటే కఠిన చర్యలు

### మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె ప్రసాద్



**పెద్దాపురం, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** వాహనదారులు తమ వాహనాలకు సరైన అనుమతులు ఫిట్నెస్ లేకుండా రవాణాకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దాపురం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే ప్రసాద్ హెచ్చరించారు. పెద్దాపురం డివిజన్ పరిధిలో పెద్దాపురం గండేపల్లి ఏలేశ్వరం జగ్గంపేట కిర్లంపూడి ప్రత్తిపాడు మండలాల చెందిన డ్రైవర్లతో స్థానిక ఆర్టీవో కార్యాలయంలో బుధవారం అవగాహన సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి బస్సుల ఫిట్నెస్ విషయంలో నిర్లక్ష్యం అయితే పర్మిట్లు రద్దు చేసే అవకాశం ఉంటుందన్నారు . విద్యార్థుల రవాణాకు వినియోగించే బస్సులు వ్యాన్లు దానికి మాత్రమే పరిమితం చేయాలని ఇతర అవసరాలకు వినియోగిస్తే ఖతం అన్నారు డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలో తప్పనిసరిగా పాటించాలని వాహనాలకు అవసరమైన అన్ని అనుమతులు తప్పనిసరిగా పొంది ఉండాలన్నారు ఎవరైనా డ్రైవర్లు నియమ నిబంధనలకు విరుద్ధంగా వాహనాల్లో నడిపితే చట్టపరిమిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయ సిబ్బంది వివిధ మండలాల డ్రైవర్లు వాహన యజమానులు పాల్గొన్నారు.

## హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరం

**అంబాజీపేట, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు రామ్ చరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం తెలిపారు. గురువారం (నేడు) నిర్వహించే రామ్ చరణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక కొర్లపాటివారిపాలెం కమ్యూనిటీ భవనం వద్ద 'మెడ్ యునైటెడ్' ఆధ్వర్యంలో కార్డియాలజీ,షుగర్, బిపి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన బత్తుల వెంకట లక్ష్మి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** సీతానగరం మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులుజనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పంపిణీ చేశారు సీతానగరం మండలం ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన అత్తి నాగజ్యోతి కి రూ.1,62,045లు, మిర్తిపాడు గ్రామానికి చెందిన చిట్టూరి వెంకటరమణకి రూ.30,000లు, పొలమూరి సత్యనారాయణ కి రూ.30,786లు, ముగ్గళ్ల గ్రామానికి చెందిన తెమ్మనబోయిన శివ కుమార్కి రూ. 2,01,332 లు,రుద్రం వరలక్ష్మి కి రూ.93,403లు, రఘుదేవపురం గ్రామానికి చెందిన యాట్టం వీర కృష్ణ కి రూ.51,310లు, గోనబోయిన శేషాద్రి కి రూ.45,296లు, అడ్డాల లలితా భవాని కి



రూ.20,867లు, చిన్నకొ ండె పూడి గ్రామానికి చెందిన కర్రి రామకృష్ణకి రూ. 97,373లు, రామచంద్రపురం గ్రామానికి చెందిన కొప్పిశెట్టి శ్రీహరికి రూ.69,900లు, పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన నూతంగి పద్మావతికి రూ.35,000లు, నల్లగొండ గ్రామా నికి చెందిన మురఅశోక్ కి రూ.1,09,660లు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా బత్తుల బలరా మకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** కాకినాడ నియోజకవర్గానికి సంబంధించిన ఎనిమిది మంది లబ్ధిదారులకు 6 లక్షల 15 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతులమీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. కొండబాబు మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో కాంతిరేఖలా సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గపు పాలన వలన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు



చేస్తుందని, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాకినాడ సిటీలో ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక స్థోమత లేని కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు నేనున్నానంటూ చేయూత అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతుందని అన్నారు. అరదాడి శివ, పిర్ల లక్ష్మీ ప్రసన్న, గురుసు దుర్గారావు, సంఘాని నాగూర్, పిన్నంరెడ్డి బుజ్జి, పట్టా శేఖర్, తిప్పాని విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వాట్సప్ గవర్నెన్స్ లో గ్రీవెన్స్ నిర్వహించాలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :** ఏపి లో వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించడానికి ఏప్రిల్ నెలలో మన ఇంటికి మన మిత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రభుత్వం 210సేవల్లో అన్ని రకాల ధ్రువపత్రాలు వాట్సప్ ద్వారా అందిస్తామని తెలియ జేస్తున్న ప్రయత్నంలో భాగంగా గ్రీవెన్స్ నిర్వహణను కూడా వాట్సప్ ద్వారా కొనసాగించాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సౌకర్యాల సమస్యల పరిష్కారానికి చోటు కల్పిస్తే కలెక్టర్, ఎస్ పి, కమీషనర్,ఆర్ డి వో, ఎంఆర్ వో, డిఇవో మున్నగు వివిధ ప్రభుత్వ కార్యాలయా లకు సామాన్యుడు ఒక రోజు పని మానుకుని వెళ్లి క్యూలో నిలబడి వినతులు ఇచ్చుకునే అవస్తలు తొలగుతాయ న్నారు. వీధిదీపం, మురుగుకాలువల క్లీనింగ్, చెత్తల తరలింపు,నీటికొరత మున్నగు సాధారణ సమస్యల నుండి పౌరులకు వ్యక్తిగతం కాని ప్రభుత్వ సేవల లోపాల గురించి తెలియజేయడానికి ఉన్నతాధికారుల విలువైన సమయాన్ని గ్రీవెన్స్ పేరిట రోజంతా వృధా చేస్తున్న పరిస్థితి తొలగుతుందన్నారు. గ్రీవెన్స్ పేరిట ప్రతి సోమవారం ఏ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ప్రజలకు అందుబాటు గా ఇతర ఎటువంటి సేవలు అందించడం లేదన్నారు. వాట్సప్ గ్రీవెన్స్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తే విలువైన సమయం సద్వినియోగం అవుతుందన్నారు. జిల్లా నలుమూలల నుండి గ్రీవెన్స్ కు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కాగా ఉపాధి పని వృధా అవుతున్న దన్నారు.ఏపి లో వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించడానికి ఏప్రిల్ నెలలో మన ఇంటికి మన మిత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రభుత్వం 210 సేవల్లో అన్ని రకాల ధ్రువపత్రాలు వాట్సప్ ద్వారా అందిస్తామని తెలియ జేస్తున్న పౌరులవ్యక్తిగతమైన జఠిల సమస్యలు క్రిమినల్ కేసుల విషయంలో గ్రీవెన్స్ ప్రాధాన్యత ఇచ్చి ఇతర అంశాలకు వాట్సప్ గ్రీవెన్స్ ద్వారా ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను పరిష్కరించే సాంకేతికత ప్రవేశపెట్టా లని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు. ముఖ్య మంత్రికి డిప్యూటీ సి ఎం కు లేఖ వ్రాసారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రాణాలను కాపాడుకోండి



- పోలీస్ చలివేంద్రం ప్రారంభంలో
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి , మార్చి ,26, ( ప్రభాతవార్త )**

జగ్గంపేట కూడలిలో గల పోలీస్ స్టేషన్ పక్కన జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేసవి కాలం మొత్తం బాటసారులకు, ప్రయాణికులకు మజ్జిగ, చల్లని మంచినీళ్లు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ను జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సైలు రఘునాథరావు, శివ నాగబాబు, సతీష్ మంచి కార్యక్రమం తీసుకున్నారని వేసవికాలంలో ఎండ వేడిని తట్టుకోవడానికి ప్రతి ఒక్కరికి మజ్జిగ మంచినీళ్లు పంపిణీ చేసేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు వారందరినీ అభినందిస్తున్నానని అన్నారు.

అదేవిధంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్ పై ప్రయాణం చేయరాదని, రోడ్డు దాటేటప్పుడు తప్పనిసరిగా వాహనాలను చూచుకుని దాటాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ముఖ్యంగా హైవేపై వాహనాలు నిలుపుదల చేయకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని, అతివేగం గా ప్రయాణం చేయవద్దని మీ ప్రాణాలు కాపాడుకుని మీ కుటుంబంతో సంతోషంగా జీవించాలని నెహ్రూ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, పైడిపాల సూరిబాబు, మండపాక అప్పన్న దొర, తొట్టిపూడి నాగేశ్వరరావు, దేగల సత్తిబాబు, నంద చిరంజీవి, చందక శంకర్, గుమ్మల్ల అనంత లక్ష్మి, అధిక సంఖ్యలో నాయకులు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

# సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**కాట్రేనికోన , మార్చి ,26, ( ప్రభాతవార్త ) :**

మినుములు,పెసలు రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాట్రేనికోన వ్యవసాయాధికారి కె.ప్రవీణ్ రైతులకు సూచించారు. బుధవారం ఆయన మండలంలోని కందికుప్ప రైతు భరోసా కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 23 కింటాళ్ల మినువులు,నాలుగు కింటాళ్ల పెసలు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కొనుగోలు చేసిన ప్రతి రైతు విత్తనాలను సొంత సాగుకు ఉపయోగించాలన్నారు. కాట్రేనికోన మండల పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో మినుములు విత్తనాలు రకం VBN-8 అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు .ఒక కేజీ విత్తనాలు 140 రూపాయలు కాగా 70



రూపాయలను ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని ప్రవీణ్ తెలిపారు.కావున వేసవిలో అపరాలు సాగు చేసే రైతులు రైతు సేవాకేంద్రం నందు పొందవచ్చాని పంట వేసిన తరవాత పంట నమోదు చేస్తామనారు. ఈకార్యక్రమంలో సిబ్బంది స్వప్న,సుధా,డానియల్, సత్యనారాయణ,ప్రకాష్,గణేష్ తదితరులున్నారు.

# ప్రవీణ్ మృతి యాక్సిడెంట్ కాదు



**రౌతులపూడి , మార్చి ,26, ( ప్రభాతవార్త ) :**

పాస్టర్ పగడాల ప్రవీణ్ యాక్సిడెంట్ ప్రమాదంలో మృతి చెందలేదని, హత్య గావింపబడి ఉంటారని రౌతులపూడి మండల పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ సామ్యూల్ పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రవీణ్ మరణం పై ప్రభుత్వం స్పందించి నిజ నిర్ధారణ చేయాలన్నారు. ఈ సమావేశంలో సెక్రటరీ యాదగిరి జ్యోతి బాబు, కన్వీనర్ గంటా భాస్కర్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ బి.ఎం. జయ కుమార్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# టీటీడీ ట్రస్ట్కురూ 1.01 కోట్లు తిరుమల విద్యాసంస్థల చైర్మన్ విరాళం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి ,26, ( ప్రభాతవార్త ) :**

రాజమహేంద్రవరానికి చెందిన తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు దంపతులు టీటీడీ విద్యా దాన ట్రస్ట్ కు రూ 1.01 కోట్లు విరాళం అందజేశారు. దాత కుటుంబాన్ని అభినందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. గడిచిన తొమ్మిది రోజుల్లో టిటిడి వివిధ ట్రస్టులకు విరాళంగా రూ 26.85 కోట్లు అందినట్లు టీటీడీ వెల్లడించింది. అత్యధికంగాశ్రీవారి ఆలయ నిర్మాణ ట్రస్ట్ కు రూ 11.67 కోట్లు, ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్ట్ కు రూ



6.14 కోట్లు, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాద్ స్కీంకురూ 4.88 కోట్లు విరాళాలందాయి.


BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF.No: 258 OF 2024

BETWEEN -
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by its Foreman/Branch Manager ...Disputant
and
MR. P. PRASANNA KUMAR & Others ...OPPONENTS

1. Mr. P. Prasanna Kumar, S/o: P. Rama Mohan Rao, DOB: 05-05-1978, W/AS: Senior Consultant, Emp.Code: 1022020, M/S: Infosys Ltd, Gachibowli, Hyderabad-32, R/o: Flat No: 101, A-Block, Vertex Premio Apt, Srinivas Nagar Colony, Hi-tension, Lane Road, NR Konaseema Vantillu, Nizampet Rd, Hyderabad-500090. Mob: 9133452557.
2. Mr. P. Rama Mohana Rao, S/o: P. Appala Narsayya, DOB: 05-06-1949, Occ: Pensioner, Flat No.203, Royal City Apartments, Opp: East Railway Gate, Rajamundry, East Godavari District, A.P-533104. Mob: 9000256485.
3. Mrs. P. Chittemma, W/o: P. Rama Mohana Rao, DOB: 10-01-1956, Occ: Land Lady, R/o: Flat No.203, Royal City Apartments, Opp: East Railway Gate, Rajamundry, East Godavari District, A.P-533104. Mob: 9866002261.
4. Mr. M. Ganesh, S/o: M. Bhaskara Rao, DOB: 20-08-1986, W/as: Consultant, Emp Code: 1021295, M/S: Infosys Limited, Pocharam Sez, Uppal, Hyderabad-500039, R/o Plot No: 102,103 & 104, Flat No.202, Harivillu Homes, Deva Bhumi Nagar, Gajularamaram, Hyderabad-55. Mob: 9010810867.
5. Mr. A. Rambabu, S/o. Late A. Appala Raju, DOB: 09-04-1968, W/as: Asst Commerical Tax Officer, Emp Code: 0304251, 0/0: A C ( S T), Aryapuram Circle, Rajamundry, East Godavari District, A.P-533104, R/o. H.No: 3-15-48/A, Flat No.203, D-Block, Royal City Apartments, Opp: East Railway Gate, Rajamundry, East Godavari District, A.P-533104. Mob: 9866477430.
6. Mr. V. Ratna Kumar, S/o. Late V. Venkata Rao, DOB: 30-08-1981, W/as: SR. Asst, Emp Code: 0339951, O/o: AC(ST), Aryapuram Circle, Rajamundry, East Godavari District, A.P-533104, R/o.H.No: 54-7-35, Gopal Nagar, Punta, Rajamundry, East Godavari District, A.P-533104. Mob: 9866887366.
7. Mr. N. Hema Kumar Reddy, S/o: N. Bujji Reddy, DOB: 04-06-1981, W/as: Manager, Emp Code: 864020, Conizant Technology Solutions India Pvt.Ltd, DLF Cyber City, Plot No: 129 to 132, Floor No. 1 to 5, APHB Colony, Gachibowli, Hyderabad-500032, R/o: Flat No.203, Sri Geethika Heights, Kousalya Colony, Near Surya Global School, Bachupally, Hyd-90. Mob: 7997099992.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.6,18,970=00 (Rupees Six Lakhs Eighteen Thousand Nine Hundred Seventy ) same is posted to 05.04.2025 to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
Sd/- R. CHAKARDHAR, Advocate
H.NO.6-1-295/1, PADMARAO NAGAR, SECUNDERABAD



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF.No: 260 OF 2024

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by its Foreman/Branch Manager ...Disputant
and
MR. P. PRASANNA KUMAR & Others ...OPPONENTS

1. Mr. P. Prasanna Kumar, S/o: P. Rama Mohana Rao, DOB: 05-05-1978, W/AS: Senior Consultant, Emp.Code: 1022020, Infosys Limited, Nanakramguda, Gachibowli, Hyderabad-32. R/o: Flat No.101, A-Block, Vertex Premio Apartments, Srinivas Nagar Colony, Hi-Tension Lane Road, NR Konaseema Vantillu, Nizampet Rd, Hyderabad.
2. Mr. P. Rama Mohana Rao, S/o: P. Appala Narasayya, DOB: 05-06-1949, Occ: Managing Partner, M/S: Nava Nirman Engineers and Architechts, D.No. 28-9-10/B, 2nd Floor, Ganesh Chowk, Rajamahendra varam, East Godavari District, AP-533103., R/o: H.No.3-15-4/8, Flat No: 203, D-Block, B.R.K.Rolay City Apartments, East Railway Gate, Rajamahendravaram, East Godavari Dist, A.P-533104.
3. Mrs. P. Chittamma, W/o: P. Rama Mohan Rao, DOB: 10-01-1956, Occ: Land Lady, R/o: H.No. 3-15-4/8, Flat No: 203, D-Block, B.R.K Royal City, Apartments, East Railway Gate, Rajamahendravaram, East Godavari District, A.P-533104., Property Add: H.No.: 29-9-10/5B, Ganesh Chowk, Jampata, Rajamahendravaram, East Godavari District, A.P-533104.
4. Mrs. A. Sudharani, W/o: A. Rambabu, DOB: 15-10-1973, Occ: Land Lady, R/o: H.No: 3-15-4/B, Flat No.203, D-Block, B.R.K Royal City, Apartments, East Railway Gate, Rajamahendravaram , East Godavari District, Andhra Pradesh-533104.
5. Mr. A. Rambabu, S/o: Late A. Appla Raju, DOB: 09-04-1968, W/as: Acto, Emp Code: 304251, O/o: C T O, Aryapuram Circle, Rajamahendravaram, East Godavari District, A.P-533104., R/o. H.No: 3-15-4/8, Flat No.203, D-Block, B.R.K. Royal City Apartments, Opp: East Railway Gate, Rajamahendravaram, East Godavari District, Andhra Pradesh-533104.
6. Mr. M. Ganesh, S/o: M. Bhaskara Rao, DOB: 20-08-1986, W/as: Consultant, Emp Code: 1021295, INFOSYS Limited, Gachibowli, Harivillu Homes, Gajularamaram, Hyderabad-55.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.6,11,165=00 (Rupees Six Lakhs Eleven Thousand One Hundred Sixty Five) same is posted to 05.04.2025 to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
Sd/- R. CHAKARDHAR, Advocate
H.NO.6-1-295/1, PADMARAO NAGAR, SECUNDERABAD



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF.No: 471 OF 2024

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by its Foreman/Branch Manager. ...Disputant
and
MRS. V. PADMA PRIYA & Others ...OPPONENTS

1. Mrs Vungarala Padma Priya W/O Vungarala Pramoda Chakravarthy, Dob: 14/08/1988, Occ: Director, M/S: Milinda Infracon Pvt Ltd, R/O: H.No:5-230, Pramoda Nilayam, Road No: 20 & 13 Corner, Beside GHMC Park, Deepthi Sree Nagar Colony, Madinaguda, Miyapur, Hyd-500049.Mob.No: 8886588488.
2. Mr Vungarala Pramoda Chakravarthy S/o Vungarala Ramanjaneyulu, Dob: 27/08/1982, Occ: Director, M/S:Milinda Infracon Pvt Ltd, R/O: H.No.5-230, Pramoda Nilayam, Road No:20 & 13 Corner, Beside GHMC Park, Deepthi Sree Nagar, Madinaguda, Miyapur, Hyderabad-500049. Mob. No: 9966188288.
3. Mr Kommireddy Jai Vinod S/o Kommireddy Trimurthulu, Dob: 26/02/1989, Occ: Prop, M/S. Aara Infra, (civil Contractor), R/o H.No: 4-44-9/1, Road No:5, P & T Colony, Tadepalli Gudem, West Godavari Disl, A.P-534101. Mob. No: 9985123555.
4. Mr. Narisetti Yaswanth S/o: Narisetti Govinda Raju, Dob: 16/12/1990, Occ:Director, M/S. Vdevture Technology P.Ltd, Survey No:64, Block-A, Level-G, Cyber Gateway, Hitech City, Hyderabad-500081, R/O: H.No.7-94/3, Ff-2, Nandini Residency, Palabazar Street, Prasadampadu, Ramavarappadu, Vijayawada, Krishna Dist., A.P-521108. Mob.No. 9052623999.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,57,997=00 (Rupees One Lakh Fifty seven Thousand Nine Hundred Ninety Seven) same is posted to 15.04.2025 to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
Sd/- R. CHAKARDHAR, Advocate
H.NO.6-1-295/1, PADMARAO NAGAR, SECUNDERABAD


# రవి సీజన్లో ధాన్యం సేకరణకు సన్నద్ధం కావాలి : జాయింట్ కలెక్టర్ నిశాంతి



**కోనసీమ బ్యూరో , మార్చి ,26, ( ప్రభాతవార్త ) :**

కోనసీమ జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం సేకరణకు సర్వసన్నద్ధం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి లైన్ డిపార్ట్మెంట్ అధికారులను మిల్లర్లను కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో రబీ సీజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియ సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కార్యాచరణ ఉండాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని ఆదేవిధంగా రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు పటిష్ట ప్రణాళికతో సన్నద్ధంగా వుండాలని అధికారులను ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణకు సంబంధించి బ్యాంక్ గ్యారంటీలు, రెన్యువల్, బఫర్ గోదాముల వినియోగం, తేమ తూనికల పరికరాలు, గోనెసంచులు, రవాణా లేబరు టెక్నికల్ అసిస్టెంట్స్, విఏఏ జిపిఎస్ కోఆర్డినేట్స్ తో వాహనాల మూవెంట్ కొరకు కస్టోడియన్ అధికారులుగా సమర్థులను నియమాకం, మిల్లర్ల ఎకనాలెడ్జ్మెంట్, ట్రక్ సీటు, జనరేషన్ ఎఫ్ టి ఓ జనరేషన్ కాగిత రహిత డిజిటల్ లావాదేవీలు అంశాలపై సమీక్షించారు. ఆదేవిధంగా రబీకి కూడా సిద్ధంగా వుండాలన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అధికారులను అదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తెలుసుకొని పరిష్కారం దిశగా చర్యలు చేపట్టా లన్నారు. మిల్లుల సామర్థ్యాలను ముందుగానే తనిఖీ ద్వారా అంచనా వేయా లన్నారు. రైతు సంతృప్తి ధ్యేయంగా ప్రతి అంశం లో పారదర్శకత నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని లేని పక్షంలో ఐ వి ఆర్ ఎస్ విధానం లో ఫిర్యాదులు ప్రభుత్వానికి వెళతాయని ఆమె సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో అవకతవకలకు పాల్పడినట్లు రుజువైతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం సేకరణ కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించి ఆచరణకు సిద్ధం కావాలన్నారు. పౌరసరఫరాల శాఖకు ఎంత పరిమాణంలో లక్ష్యాలు నిర్దేశించింది ముందుగా తెలియ జేయాలని పాత పెండింగ్ బకాయిలు చెల్లించాలని జాయింట్ కలెక్టర్ వారిని కోరారు.

# ప్రవీణ్ కేసు కొవ్వూరు డిఎస్పీ విచారణ అధికారి

**రాజమహేంద్రవరం సిటీ , మార్చి ,26, ( ప్రభాతవార్త ) :**

ప్రముఖ పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతి దర్యాప్తు చేయడానికి కొవ్వూరు డిఎస్పీ దేవకుమార్ ప్రభుత్వం నియమించింది. దీనిపై రాజానగరం సిఐ ప్రసన్న వీరయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ మృతదేహానిక పోస్టుమార్టం బుధవారం జరిగిందన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్: 81144 35036, 98850 84217. ఇ-మెయిల్: cs8333@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వ్ ధర, జమ చేయవలిసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

| | |
|---|---|
| బ్రాంచ్ పేరు | పంజాబ్ నేషనల్ బ్యాంక్, రాజమండ్రి బ్రాంచ్, తూర్పుగోదావరి జిల్లా |
| ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు & చిరునామా | మెస్సర్స్ జూపిటర్ ట్రేడింగ్ కంపెనీ, అకౌంట్ నెం. 0835008700002672. ప్రొప్రయిటర్: శ్రీ. మల్లిన సత్యనారాయణ, తండ్రి: మల్లిన వెంకటరావు, డి.నెం. 5-3-18, మెరకవీధి, కొవ్వూరు, పశ్చిమగోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్. తనఖాదారు & హామీదారు: శ్రీమతి మల్లిన శ్రీదేవి, భర్త: శ్రీ ఎమ్.వి. శ్రీహరిరావు, 5-3-18, మెరకవీధి, కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. |
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేది | 02.05.2018 |
| తేది 31.03.2018 నాటికి బకాయి మొత్తం | రూ.49,33,477.10/- + తదుపరి వడ్డీ & ఇతర ఛార్జీలు. డిమాండ్ నోటీసు జారీచేసిన తర్వాత ఏమైనా జమలు ఉన్నచో అవి తగ్గించబడును. |
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనత నోటీసు తేది | 07.06.2019 |
| స్వాధీనత (నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక) | లాంఛనాత్మక స్వాధీనత |

ఇ-వేలం తేది & సమయం: 17.04.2025, ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 16.04.2025, సా॥ 5.00 గం.ల వరకు

| స్థిరాస్తి వివరములు (తనఖాదారు/ఆస్తి యజమాని పేరు) (సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఎనకంబరెన్స్‌లు: బ్యాంకు రికార్డుల ప్రకారం ఎనకంబరెన్స్‌లు ఏమీ లేవు) | రిజర్వ్ ధర (లక్షల్లో) / ధరావత్తు (లక్షల్లో) / బిడ్ పెంపుదల (లక్షల్లో) |
|---|---|
| ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు, వేగివారి ఛావిడి, డోర్ నెం. 4-2-68/5, ఆర్.ఎస్.నెం. 638/20 నందు మొత్తం ఎ. 1.36 సెంట్లలో ఉత్తరం వైపు ఎ. 0.45 లేదా 2178.00 చ॥గ॥ల బహిరంగ భూమి యావత్తు ఆస్తి శ్రీమతి మల్లిన శ్రీదేవి, భర్త: శ్రీ ఎమ్. వెంకట శ్రీహరిరావు (హామీదారు & తనఖాదారు) పేరునగలదు. హద్దులు: తూర్పు: చదలవాడ సోమరాజు భూమి, ఉత్తరం: పరిమి అర్జునుడు నుండి ఇతరులకు అమ్మిన భూమి, పడమర: రోడ్డు, దక్షిణం: దుద్దుపూడి వీర వెంకట సత్యనారాయణ భూమి. | రిజర్వ్ ధర (లక్షలు): రూ. 164.16 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 16.42 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.25 లక్షలు |

ఇ-వేలం నియమ నిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమనిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలును అనుసరించి అమ్మకం జరుపబడును. 1. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే" పద్ధతిపై విక్రయించబడతాయి. 2. అధీకృత అధికారి గారి వద్ద గల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలిసిన అవసరం లేదు. 3. అమ్మకం ఇ-వేలం పోర్టల్: https://ebkray.in ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది 17.04.2025, ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు నిర్వహించబడును. 4. అమ్మకం యొక్క పూర్తి వివరములకు, నియమనిబంధనల కొరకు దయచేసి వెబ్‌సైటులు https://ebkray.in & www.pnbindia.in చూడవలెను.

తేది: 21.03.2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్


# నవోదయకి ఎంపికైన విద్యార్థినిలకు అభినందన

**ప్రత్తిపాడు , మార్చి ,26, ( ప్రభాతవార్త ) :**

జవహర్ నవోదయ విద్యాలయలో మొదటి విడతలో 6వ తరగతి ప్రవేశానికి తుమ్మల ఐశ్వర్య,9వ తరగతి ప్రవేశానికి నరవ గాయత్రి ఎంపికైనట్లు ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శ్రీ భారతి విద్యా సంస్థల కోచింగ్ సెంటర్ కరెస్పాండంట్ సుంకర వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సుంకర వీరబాబు అహర్నిశలు కష్టపడి నవోదయ సీట్లు సాధించిన తుమ్మల ఐశ్వర్యని,నరవ గాయత్రిని పుష్పగుచ్ఛం అందచేసి అభినందించారు.శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలుగుతూ తల్లితం డ్రులకు మంచి పేరు తీసికొని రావాలని భవిష్యత్తులో కూడా మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఉ



పాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు పలువురు వారి ఊరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశం

**శంఖవరం , మార్చి ,26, ( ప్రభాతవార్త ) :**

ప్రస్తుతం సమాజం ఆరోగ్యకరమైన పంట కోసం ఎదురుచూస్తుందని, ఈ పంట పొందడం ప్రకృతి వ్యవసాయ విధాన సాగుతోనే సాధ్యమవుతుందని శంఖవరం మండలం వ్యవసాయాధికారి పడాల గాంధీ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలోని మండల పరిషత్ కార్యాలయంలో గల సమావేశపు హాలులో వ్యవసాయాధికారి గాంధీ అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయంలో ఖరీఫ్ 2025 కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖలైన డిఆర్ డిఎ, ఎన్ఆర్ఇజిఎస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిడిఓ ఎస్ఎస్ శర్మ, జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ ఎలియజర్ హాజరై పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఎఓ గాంధీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అనాదిగా మన పూర్వీకులు చేసినదేనని, కాలక్రమేణ పంట దిగుబడి పెంచేందుకు రకరకాల విప్లవాత్మకమైన



మార్పులు చోటు చేసుకోవడం, మోతాదుకు మించి ఎరువుల వినియోగంతో వాతావరణ కాలుష్యం, భూ కాలుష్యం ఏర్పడి మానవ జాతి ఆరోగ్యంపై దాని ప్రభావం చూపుతుందన్నారు. మరలా ప్రకృతి వ్యవసాయం సాగు చేసే ఆవశ్యకత ఉత్పన్నమవుతుందని, దీని వల్ల రైతులకు దిగుబడి తగ్గినప్పటికీ సాధారణ రకాల కంటే అధిక ధరకు వీటిని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మానవ జాతి ఆరోగ్యానికి, వాతావరణం, భూ కాలుష్య నివారణకు ప్రకృతి వ్యవసాయం మేలు చేస్తుందన్నారు. దీనిపై రైతులను ప్రోత్సాహిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వేసవిలో భూ సాంద్రత పెంచేందుకు సుమారు 30 రకాల విత్తనాల మిశ్రమాన్ని చల్లడం ద్వారా రొట్ట ఎరువులు, పశువుల మేత సమృద్ధిగా లభిస్తుందని, దీని వల్ల భూమిలోని సూక్ష్మక్రిములు వృద్ధి చెంది, భూసారం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఇఓలు శ్రీనివాస్, మౌళి ప్రసాద్, ఎపిఎమ్ శ్రీనివాస్, శంఖవరం సిసి అల్లూరి వెంకటరమణ, కత్తిపూడి సిసి లత, ఎఫ్ఇఓ గణేశుల దాసుబాబు, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది సోమరాజు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సిసిఎస్ వార్షిక సమావేశంలో నిరశన..
# ఆర్టిసి ఎండి ద్వారక తిరుమల రావు సమక్షంలో ఇయు ఆందోళన

**అమలాపురం, మార్చి ,26, ( ప్రభాతవార్త )**

ఏ.పీ.ఎస్.ఆర్.టి.సీ వారి క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ (సీ.సీ.యస్) కార్యాలయం ను ఆర్టీసి ఉద్యోగులకు అందుబాటులో ఉండేలా సిసియస్ ఆఫీసును నిర్మించాలంటూ డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా ఏపిపిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ ఆర్టీసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్,క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు నుడిమాండ్ చేసింది.ఏపీఎస్ ఆర్టీసీ వారి క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ (సీ.సీ.యస్) రాష్ట్రవ్యాప్త సర్వసభ్య వార్షిక సమావేశం బుధవారం అమలాపురంలో జరిగింది.ఈ సమావేశానికి క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సి.హెచ్. ద్వారకా తిరుమలరావు హాజరైయ్యారు. ఈ సందర్భంలో సభ్యులకు అందుబాటులో కాకుండా దూరంగా సిసిఎస్ ను ఏర్పాటు చేయాలనే యోచనను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.డిమాండ్ చేస్తున్న ఇ.యు సిసియస్ డెలిగేట్లకు కొందరు అడ్డు కున్నారు. ఇరుపక్షాల కేకలు,నినాదాలు వేయడంతో తోపులాట జరిగింది.అనుకూలం గా వుండే ప్రాంతం నుంచి కిలోమీటర్ల దూరంగా ఉండాలనే యోచన



సరైంది కాదని తప్పుబట్టారు .గెంటు కోవడం తోపులాటతో సమావేశం లో కొంత గందరగోళం నెలకొంది. యన్. యం.యు సిసియస్ పాలక మండలి సభ్యులు స్వార్ధప్రయోజనాల కోసం విజయవాడ బస్సుస్టాండుకు దూరంగా సిసియస్ ఆఫీసు కొనుగోలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆర్టీసి యం.డి తో చర్చించి ఆర్టీసి హౌస్ లోనే ఐదవ అంతస్థులో సిసియస్ ఆఫీసు నిర్మించుకోవాలని ఆందోళన కారులు డిమాండ్ చేశారు. సిసియస్ ఆఫీసును ఏకపక్షంగా ఆర్టీసి ఉద్యోగులకు దూరంగా తరలించాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యం చేపడతామని ఈ సందర్భంగా ఆర్టీసి ఇ.యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జి.వి.నరసయ్య హెచ్చరించారు. సమావేశం అనంతరం ద్వారకా తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, విజయవాడ, జోన్2.విజయరత్నం స్థానిక డిపోను తనిఖీ చేసి గ్యారేజ్ నందు ఏర్పాటుచేసిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో పాల్గొన్నారు.సమావేశంలో మాట్లాడుతూ వీ.సీ,ఎం.డి మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలు ప్రమోషన్ల ప్రక్రియను కూడా వేగవంతం చేస్తున్నట్లు తెలియజేశారు. అమలాపురం డిపో గ్యారేజ్ అన్ని పెరామీటర్లలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను టార్గెట్లను సాధించినందుకు ప్రత్యేకంగా గ్యారేజీ సిబ్బందిని అభినందించారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయరత్నం మాట్లాడు తూ ఉత్తర ప్రదేశ్, ప్రయాగ్ రాజ్ నందు జరిగిన మహా కుంభమేళా కు డిపో నుంచి స్పెషల్ బస్సుల ను ఆపరేట్ చేసి ఆర్టీసీ కీర్తిని ఇతర రాష్ట్రాలకు కూడా చేరవేసిన ందుకు ప్రత్యేకం గా అభినం దించారు.కుంభమేళా డ్రైవర్లను,గ్యారేజ్, ట్రాఫిక్ ఉత్తమ ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. కోనసీమ, కాకినాడ జిల్లాల నుంచి కుంభమేళా యాత్రకు సుమారు 45 స్పెషల్ యాత్ర బస్సులు పంపించి నందుకు డి.పి.టి.ఓ ఎం. శ్రీనివాసరావు ని ప్రత్యేకంగా అభినందించారు. సమావేశం అనం తరం గ్యారేజ్ ఆవరణ లో ద్వారక తిరుమలరావు మామిడి మొక్కను నాటారు.ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ చల్లా సత్య నారాయణ మూర్తి, ట్రాఫిక్, గ్యారేజ్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# హీరోయిన్లపై తగ్గని వివక్ష.. ఇండస్ట్రీలో ఆడేసుకుంటారు'




బాలీవుడ్, టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో చేస్తున్న తమన్నా తన కెరియర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. కాస్త రూటు మార్చి గ్లామర్ మెరుపులతో రచ్చచేస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే బోల్డ్ యాక్టింగ్‌తో అభిమానులతో పాటు నార్మల్ ఆడియన్స్ మతులు పోగొట్టింది. అప్పటివరకు టాలీవుడ్‌లో క్లీన్ హీరోయిన్‌గా మంచి పేరు తెచ్చుకున్న తమన్నా భాటియా బాలీవుడ్లో అడిగిపెట్టి సంచలనంగా మారింది. లస్ట్ స్టోరీస్ 2, జీకర్దా, వంటి సినిమాలు సిరీస్‌లతో ఆడియన్స్ మైండ్ పోగొట్టింది. తన రూమర్డ్ బాయ్ ఫ్రెండ్ విజయ్ వర్మతో ఈ హాట్ టాపిక్‌గా మారింది. ఇక తమన్నా మాట్లాడిన విషయానికి వస్తే, చిత్ర పరిశ్రమలో హీరోయిన్లపై వివక్ష కొనసాగుతుందని ఆమె అభిప్రాయ పడ్డట్టు తెలుస్తుంది. హీరోయిన్లకు వేతనాలు ఇచ్చే విషయంలో పలువురు ఆడేసుకుంటున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. మన సినిమాలకు ప్రస్తుతం మంచి పేరు దక్కుతున్నప్పటికీ, హీరోలకు దీటుగా హీరోయిన్లు పనిచేస్తున్నప్పటికీ సరైన వేతనం అందట్లేదు అన్నారు. హీరోలకు సమానంగా హీరోయిన్లకు కూడా పారితోషికాలు ఇవ్వడంలో పలు సంస్థలు వివక్ష చూపిస్తున్నాయని అభిప్రాయపడింది. అంతేకాదు మిగిలిన విషయాలోనూ లింగ వివక్ష కొనసాగు తూనే ఉందని మండిపడింది. మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని సూచించింది. ఇప్పటికైనా ఇండస్ట్రీలో హీరోయిన్లకు హీరోలతో సమాన వేతనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరింది. హీరోలకు దీటుగా హీరోయిన్లకు క్రేజ్, మార్కెట్లో వారి సినిమాలకు డిమాండ్ ఉన్నప్పటికీ వేతన వ్యత్యాసంలో మాత్రం మార్పు రావడం లేదన్నారు. విమెన్ ఎంపవర్మెంట్ గురించి మాట్లాడుతున్న సందర్భంలో తమన్నా బాటియా ఇలాంటి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లోనూ తమ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత తమపైనే ఉందని సూచించింది. అయితే తమన్నా వేతన వ్యత్యాసం పై మాత్రం అసంతృప్తిని వ్యక్తం చేసింది. అయితే తను టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలో పనిచేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో తను ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసిందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా ఇండస్ట్రీలో మాత్రం హీరోయిన్లకు వేతనాల్లో, గుర్తింపులో హీరోలకు ఇచ్చే స్థాయిలో మాత్రం ఉండడం లేదని తెలిపింది. చిత్ర పరిశ్రమలో కొనసాగుతున్న లింగ వివక్ష ద్వారా చాలామంది చాలా రకాలుగా అవకాశాలను కోల్పోతూ ఉన్నారని తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఇదిలా ఉంటే తమన్నా భాటియా రీసెంట్‌గా తన బాయ్ ఫ్రెండ్ విజయ్ వర్మతో బ్రేకప్ చేసుకుందని వార్తలు వచ్చాయి. కానీ హోలీ సెలబ్రేషన్స్‌లో వాళ్లు కలిసి కనిపించడంతో వారి రిలేషన్షిప్ పక్కా అని మరోసారి కన్ఫర్మ్ అయింది. తమన్నా భాటియా నెక్స్ట్ ఓదెల 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి రచ్చ డైరెక్టర్ సంపత్ నంది ప్రొడ్యూస్ చేస్తుండటం విశేషం. ఓదేల రైల్వేస్టేషన్ కు ఇది సీక్వెల్. ఇప్పటికే టీజర్ కూడా విడుదలై మంచి రిజల్ట్‌ను అందు కుంది.

# నా కెరీర్లో కొత్త క్యారెక్టర్ 'రాబిన్‌హుడ్'

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథా నాయికగా నటించింది. వెంకీ కుడుములదర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్‌లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** ఇందులో నా పాత్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. తను తన సొంత ప్రపంచంలో ఉంటుంది. ఈ ప్రపంచమంతా తన చుట్టూనే ఉంటుందని అనుకుంటుంది. ఈ క్యారెక్టర్ చాలా క్యూట్ అండ్ బబ్లీగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.


**మొదట ఈ సినిమాకి రష్మికని అనుకున్నారు కదా.. తర్వాత మీరు ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?** వరుస రిలీజ్ తర్వాత నా ఎడ్యుకేషన్ కోసం కొంత గ్యాప్ తీసుకోవాలని అనుకున్నాను. అలాంటి సమయంలో వెంకి కాల్ చేశారు. నిజానికి రష్మిక గారికి చాలా నచ్చిన క్యారెక్టర్ ఇది. డేట్స్ కుదరకపోవడం వల్ల చేయలేదు. పుష్ప షూటింగ్లో కలిసినప్పుడు ఆల్ ది బెస్ట్ చెప్పారు. నాకు కూడా చాలా నచ్చి చేశాను.

**నితిన్‌తో రెండోసారి కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?** నితిన్‌తో వర్క్ చేయడం చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన ఫ్యామిలీ పర్సన్ లాగా ఉంటారు. సినిమాపై టీమంతా చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. మాకు చాలా టైం దొరికింది. ఈ సినిమాతో నితిన్ నాది హిట్ పెయిర్ అవుతుందనే నమ్మకం ఉంది.

**వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ ట్రాక్ గురించి?** వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్ షూట్ చేస్తున్నప్పుడే పడి పడి నవ్వాము. ఇందులో వెన్నెల కిషోర్ కామెడీని చాలా ఎంజాయ్ చేశాను. మా ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ కూడా హిలేరియస్‌గా ఉంటా యి. మొన్న సినిమా చూసినప్పుడు కూడా విపరీతంగా ఎంజాయ్‌చేశాం. రాజేంద్ర ప్రసాద్ గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు. ఇందులో కామెడీ అదిరి పోతుంది.

**మైత్రి మూవీ మేకర్స్ గురించి?** నేను మైత్రి ఫ్యామిలీలో ఉన్నానని చెప్పుకోవడం చాలా గర్వంగా ఉంటుంది. వారి బ్యానర్‌లో నటించడం చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి ప్రొడ్యూసర్స్. చాలా కంఫర్టబుల్‌గా చూసుకుంటారు ఇంట్లో సినిమా చేస్తే ఎలా ఉంటుందో అంత హ్యాపీగా ఉంటుంది.

**వరుసగా సినిమాలు చేస్తున్న మీరు.. ఒక ఏడాది గ్యాప్ ఇవ్వడానికి కారణం?** లాస్ట్ ఇయర్ నా నుంచి కంటి న్యూస్‌గా దాదాపు ప్రతి నెలకి ఒక రిలీజ్ ఉండేది. ఒక్కొక్క రోజుకి4, 5 షిఫ్ట్లు పని చేశాను. అలా ప్లాన్ చేయడానికి కూడా కారణం నాఫైనల్ ఇయర్ ఉంది కాబట్టి. ఎడ్యుకేషన్‌లో ఫైనల్ ఇయర్‌లో ఉన్నాను కాబట్టి ఆ గ్యాప్‌ని ఫిల్ చేయడా నికి అలా ప్లాన్‌చేశాను. ఒక ఏడాది బ్రేక్ తీసుకుంటానని నాకు ముందు నుంచే అంచనా ఉంది.




# 'కన్నప్ప' మల్లు పాత్ర పోస్టర్ రిలీజ్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' ఏప్రిల్ 25న థియేటర్లోకి రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా.మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మించగా.. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కన్నప్ప పోస్టర్లు, టీజర్లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో



కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది. ఈ క్రమంలో మంగళవారం నాడు రఘు బాబు పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప చిత్రంలో రఘు బాబు మల్లు అనే ఓ పాత్రను పోషించారు. ఈ కారెక్టర్‌ను రివీల్ చేస్తూ వదిలిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. రఘు బాబు ఈ పోస్టర్లో ఆగ్రహంగా కనిపిస్తున్నారు. చూస్తుంటే ఏదో యాక్షన్ సీన్‌కి రెడీ అవుతున్నట్టుగా కనిపిస్తోంది. ఇప్పటికే శివయ్యగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్‌ను, రుద్రుడిగా ప్రభాస్‌ను, మహదేవ శాస్త్రిగా మోహన్ బాబు పాత్రలకు సంబంధించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ట్రైలర్‌ను రిలీజ్ చేసేందుకు కన్నప్ప టీం సంసిద్ధం అవుతోంది. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబో తోన్నారు.

# 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్ విడుదల



ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న మ్యాడ్ స్క్వేర్ చిత్ర ట్రైలర్ విడుదల తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం మ్యాడ్ స్క్వేర్. బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా వస్తున్న మ్యాడ్ స్క్వేర్‌పై ప్రకటనతోనే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ముఖ్యంగా టీజర్, అందులోని సంభాషణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక ఇప్పుడు మ్యాడ్ స్క్వేర్‌పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సినీ అభిమానుల సమక్షంలో ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ట్రైలర్ నవ్వులు పూయించింది. మొదటి భాగంతో పోలిస్తే రెట్టింపు వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నామని ట్రైలర్‌తో మరోసారి రుజువైంది. ట్రైలర్‌ను గమనిస్తే, మ్యాడ్ విజయానికి కారణమైన ప్రత్యేక శైలి హాస్యం, ప్రధాన పాత్రల అల్లరిని మ్యాడ్ స్క్వేర్‌లో కూడా చూడబోతున్నామని అర్థమవుతోంది. హాస్యాస్పదమైన సంభాషణలు మరియు విచిత్రమైన పరిస్థితులతో మ్యాడ్ స్క్వేర్ వినోదాన్ని తదుపరి స్థాయికి తీసు కెళ్తుంది. అలాగే తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన బలాలలో ఒకటిగా నిలిచింది. విడుదలైన నిమిషాల్లోనే ఈ ట్రైలర్ సామాజిక మాధ్య మాల్లో వైరల్‌గా మారింది. మ్యాడ్ స్క్వేర్ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి, వచ్చారోయ్ పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రముఖ ఛాయాగ్రాహకుడు శామ్‌దత్ అద్భుత కెమెరా పనితనం, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ ప్రతిభ తోడై.. వెండితెరపై భారీ వినోదాన్ని అందించడానికి మ్యాడ్ స్క్వేర్ సిద్ధమైంది. మ్యాడ్ సినిమాతో థియేటర్లలో నవ్వుల వర్షం కురిపించిన దర్శకుడు కళ్యాణ్ శంకర్, సీక్వెల్‌తో మరోసారి నవ్వుల విందుని అందించబోతు న్నారు. ప్రధాన పాత్రలు పోషించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ త్రయం మొదటి భాగానికి మించిన అల్లరి చేయబోతున్నారు. మ్యాడ్ స్క్వేర్‌ను శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్య దేవర, సాయి సౌజన్య నిర్మిస్తు న్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రేక్షకులు ఊహించిన దానికంటే ఎక్కువ వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. భారీ అంచనాల నడుమ 2025,మార్చి 28న థియేటర్లలో అడుగు పెట్ట నుంది.

# బ్లాక్ డ్రెస్‌లో వైష్ణవి క్లాసీ లుక్స్



టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతున్న తెలుగమ్మాయిలలో వైష్ణవి చైతన్య ఒకరు. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ కథానాయికగా ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందు కుంది. ఇప్పుడు వరుస చిత్రాలతో దూసుకుపోతుంది. ప్రస్తుతం వైష్ణవి చైతన్య ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. బేబీ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది వైష్ణవి చైతన్య. అంతకు ముందు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దుగుమ్మ.. హీరోయిన్‌గా తొలి సినిమాతోనే హిట్టు కొట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఓ రేంజ్ క్రేజ్ వచ్చేసింది. బేబీ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది వైష్ణవి చైతన్య. అంతకు ముందు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దు గుమ్మ.. హీరోయిన్‌గా తొలి సినిమాతోనే హిట్టు కొట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఓరేంజ్ క్రేజ్ వచ్చేసింది. బేబీ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలో బిజీగా మారిపోయింది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ మూవీలో నటిస్తుంది. ఇందులో వైష్ణవి లుక్ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన కిస్ సాంగ్ వైరలవుతుంది. బేబీ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలో బిజీగా మారిపోయింది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ మూవీలో నటి స్తుంది. ఇందులో వైష్ణవి లుక్ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన కిస్ సాంగ్ వైరలవుతుంది. జాక్ మూవీలో వైష్ణవి డ్యూయల్ రోల్ చేయబోతున్నట్లు సమాచారం. రెండు క్యారెక్టర్స్ డిఫరెంట్‌గా ఉండనున్నాయని టాక్. ఇక ఎప్పటిలాగే ఈ సినిమాలో తెలంగాణ యాసలో అదరగొట్టనున్నట్లు తెలుస్తోంది. అటు సినిమాలతో బిజీగా ఉన్న వైష్ణవి.. ఇప్పుడు ఇటు సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫోటోషూట్స్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ మెస్మరైజ్ చేస్తున్నాయి. అటు సినిమాలతో బిజీగా ఉన్న వైష్ణవి.. ఇప్పుడు ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫోటోషూట్స్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది.




# 'కోర్ట్' సక్సెస్ సెలబ్రేషన్స్



నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. పది రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 50 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసింది. ఈ నేపథ్యంలో టీం సెలబ్రేషన్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని చిత్ర యూనిట్‌కి షీల్డ్స్ బహుకరించి యూనిట్ అభినందించారు. చిత్ర యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది. ప్రస్తుతం కోర్ట్ సినిమా అన్ని చోట్ల సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

# స్టైలిష్ లుక్‌లో అంజలి..

టాలీవుడ్ ముద్దు గుమ్మ, తెలుగు అమ్మాయి అంజలి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీతో ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ప్రస్తుతం వరుస సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ఫుల్ బిజీగా ఉన్న ఈ బ్యూటీ తాజాగా స్టైలిష్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. తన గ్లామర్‌తో మతిపోగొడుతుంది. బ్యూటీ అంజలి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఫొటో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదు. కానీ షాపింగ్ మాల్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. బ్యూటీ అంజలి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఫొటో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదు. కానీ షాపింగ్ మాల్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటన తో అందరినీ ఆకట్టుకుంది. తర్వాత జర్నీ సినిమాతో తెలుగు అభిమానులకు మరింత దగ్గరైంది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత అంజలికి తెలుగులో అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో అచ్చం తెలుగు అమ్మాయిలా కనిపించి ప్రేక్షకుల మనసు దోచేసుకుంది. తర్వాత జర్నీ సినిమాతో తెలుగు అభిమానులకు మరింత దగ్గరైంది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత



అంజలికి తెలుగులో అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో అచ్చం తెలుగు అమ్మాయిలా కనిపించి ప్రేక్షకుల మనసు దోచేసుకుంది. ఏమో నాకు అన్ని అలానే తెలుస్తాయంటూ.. టాలీవుడ్ కుర్రకారును తన వైపుకు లాక్కుంది ఈ బ్యూటీ. ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ రావడంతో, ఎప్పుడూ సినిమాలు, సిరీస్‌లతో ఫుల్ బిజీ అయిపోయింది. రీసెంట్‌గా అంజలి రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ మూవీలో కీలక పాత్రలో కనిపించి తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా, స్టైలిష్ లుక్‌లో ఫొటోలకు ఫోజులిచ్చింది.


# ఏప్రిల్ 11న 'సోదరా'

వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న సోదరా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం సోదరా. చిత్రీకరణ పూర్తిచేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం ఏప్రిల్ 11న ఈ వేసవిలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి థియేటర్స్‌ల్లో విడుదల కాబోతుంది. మన్ మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ అన్నదమ్ముల బంధం ఎంత గొప్పదో మనందరికీ తెలుసు అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే సోదరా. ఇంతకు ముందు ఈ చిత్రం నుండి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ అలాగే నాలుగు పాటలకు మంచి స్పందన లభించాయి. తెలుగు చిత్రసీమలో ఎందరో సోదరులు ఉన్నారు అలాంటి సోదరులందరినీ బంధాన్ని అద్దం పట్టేలా చూపించడానికి ఈ సోదరా వస్తోంది. తప్పకుండా మా సోదరా చిత్రం ఈ వేసవికి ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, సంపూర్ణేష్ బాబు నుంచి ప్రేక్షకులు ఆశిస్తున్న ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా, బాబా భాస్కర్, బాబు మోహన్, గెటప్ శీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ మరియు దర్శకత్వం: మోహన్ మేనంపల్లి, నిర్మాణ సంస్థ: క్యాన్స్ ఎంటర్టైన్మెంట్స్, ప్రొడ్యూసర్: చంద్ర చగంలా, సంగీతం: సునీల్ కశ్యప్, డిఓపి: జాన్, ఎడిటర్: శివశర్వాణి లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ మరియు పూర్ణ చారి.



# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

## ఈ యేడాది ఇప్పటికే తొమ్మిదిమంది బలవన్మరణం



**కోటా(రాజస్థాన్), మార్చి 26:** ఉన్నత చదువు ఉద్యోగాలకోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్ కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఒత్తిడి కారణంగా గత కొంతకాలంగా విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు చేసుకుంటున్నారు. వసతిగృహాల్లోని ఫ్యాన్లకు ఉరివేసుకోవడం, విషం తాగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. బీహార్‌లోని నలందా జిల్లాకు చెందిన హర్షరాజ్ శంకర్(17) మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌కోచింగ్‌కోసం కోటాకు వచ్చాడు. అక్కడ జవహర్‌నగర్‌లోని హాస్టల్‌లో ఉంటూ గత ఏడాది ఏప్రిల్‌నుంచి కోచింగ్ తీసుకుంటున్నాడు. ఈక్రమంలో మంగళవారం ఆతడు తన హాస్టల్ రూమ్‌లో ఐరన్‌రాడ్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకన్నట్లు పోలీసులు తెలిపారు. హాస్టళ్ళు, పీజీల్లో స్ప్రింగ్‌లో డెడ్‌ఫ్యాన్లను ఏర్పాటుచేసిన కారణంగా ఐరన్‌రాడ్‌కు ఉరేసుకున్నట్లు తెలిపారు. ఆతడి రూమ్‌లో ఎలాంటి సూసైడ్‌నోట్ లభించలేదని పోలీసులు తెలిపారు. బాడీని పోస్టుమార్టంనిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకుని విద్యార్థి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఆతడి గదిలో ఎలాంటి సూసైడ్‌నోట్ లభించ లేదని పోలీసులు తెలిపారు. బాడీని పోస్టుమా ర్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ ఘటనతో ఈ ఏడాది కోటాలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఇది తొమ్మిదోఘటన కావడం గమనార్హం. గత ఏడాది అయితే మొత్తం 17మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అంతకుముందు ఏడాది 2023లో ఏకంగా 30మందివరకూ ఆత్మహత్యలు చేసుకున్నారు. వరుస ఆత్మహత్యల కారణంగా కోటాకు వచ్చే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. చాలా హాస్టళ్లు ఖాళీ అవుతున్నాయి. 2024-25 విద్యాసం వత్సరానికి కోటా హాస్టళ్లకు వచ్చే విద్యార్థుల సంఖ్య రెండు లక్షలనుంచి 1.24 లక్షలకు పడి పోయింది. ప్రస్తుతం 40శాతం కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉంది దీనికారణంగా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. ఈనేపథ్యంలో 2025-26 అకడమిక్ ఇయర్‌ను పరిగణనలోనికి తీసుకుని విద్యార్థుల ఆత్మహత్యలునివారిం చేందుకు కోటా అధికారులు ధృఢనిర్ణయాలు తీసుకున్నారు. ఈమేరకు కోటాకేర్స్ ప్రచారం కింద కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లకు కోటా జిల్లా యంత్రాంగం సరికొత్త మార్గదర్శకాలను విడు దలచేసింది. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వాతావరణం కల్పించేందుకు కృషిచేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా హాస్టల్ గదుల్లో స్ప్రింగ్ తరహా సీలింగ్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండేలా వసతి గృహాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తామన్నారు.

# భారత్ నిఘా సంస్థ 'రా'పై అమెరికా ఆంక్షలు?



**వాషింగ్టన్, మార్చి 26:** భారత్‌కు చెందిన నిఘా సంస్థ రీసెర్చ్‌అండ్ అనాలసిస్ వింగ్ (రా)పై అమెరికా ఆంక్షల కత్తి వేలాడుతోంది. ఇటీవల 'ది యుఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలిజియస్ ఫ్రీడమ్' సంస్థ 'రా'పై ఆంక్షలు విధించాలని అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. సిక్కు వేర్పాటువాదుల హత్యకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు రావడమే దీనికి కారణమని ఆంగ్ల వార్తా సంస్థ కథనంలో పేర్కొంది. ఈ కమిషన్ వార్షిక నివేదికను మంగళవారం విడుదల చేసింది. మైనారిటీలు దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొంది. మత స్వేచ్ఛ విషయంలో ఆందోళనకర దేశంగా భారత్‌ను ప్రకటించాలని సూచించింది. 2024లో కూడా భారత్‌లో మతపరమైన మైనారిటీలపై వేధింపులు, దాడులు పెరుగుతున్నాయని అభిప్రాయపడింది. ఈ నివేదికపై భారత్ తక్షణమే స్పందించలేదు. అయితే ఈ సంస్థ ఇచ్చిన నివేదికను, సూచనలను ట్రంప్ కార్యవర్గం తప్పనిసరిగా పాటించాలన్న నిబంధన లేదు. వియత్నాంలోని కమ్యూనిస్ట్ పాలకులను కూడా ఈ కమిషన్ నివేదిక లక్ష్యంగా చేసుకొంది. మత వ్యవహారాలను ఆ దేశం నియంత్రిస్తోందని పేర్కొంది. ఆ దేశాన్ని ఆందోళనకర జాబితాలో చేర్చాలని పేర్కొంది. చైనాను కట్టడి చేసే క్రమంలో అమెరికా పాలకులు భారత్, వియత్నాంతో కలిసి పని చేస్తున్న సంగతి తెలిసిందే. బీజింగ్‌ను కట్టడి చేయడానికి న్యూఢిల్లీన బలమైన శక్తి అని అమెరికా కొన్నేళ్లుగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ కార్యవర్గం భారత నిఘా సంస్థ 'రా'పై ఎటువంటి చర్యలు చేపట్టకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. 2023లో అమెరికా, కెనడాలో సిక్కు వేర్పాటు వాదులను భారత్ లక్ష్యంగా చేసుకొంటోందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌పై అమెరికా ఆరోపణలు మోపింది. ఖలిస్థానీ నేత గురు పత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర పన్నినట్లు దానిలో పేర్కొంది. మరోవైపు అమెరికాలో ఉంటూనే పన్నూ భారత ప్రభుత్వానికి బెదరింపు సందేశాలను విడుదల చేస్తుండటం విశేషం. సిఆర్పీ ఎఫ్ స్కూళ్లను, ఎయిర్ ఇండియా విమానాలను, కుంభమేళాను లక్ష్యంగా చేసుకోవాలని ఖలిస్థానీలకు అతడు పలుమార్లు పిలుపు నిచ్చాడు.

# మాజీ సిఎంచుట్టూ బిగుస్తున్న సిబిఐ ఉచ్చు



**రాయ్‌పూర్, మార్చి 26:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ నేత భూపేశ్ బాఘెల్ చుట్టూ ఈడీ కేసులు ఉచ్చుబిగుస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో ఆయన ఇంట్లో ఈడీ అధికారులు సోదాలుచేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా మహదేవ్ బెట్టింగ్‌యాప్ ముడుపులకేసులో సిబిఐ అధికారులు మాజీ సీఎం నివాసంలో దాడులు నిర్వహిస్తున్నారు. రాయ్‌పూర్, భిలాయ్‌లోని ఆయన నివాసాలతోపాటు బంధువులు అత్యంత సన్నిహితుల ఇళ్లల్లో సిబిఐ అధికారులు సోదాలునిర్వహిస్తున్నారు. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లనుంచి మాజీ సీఎంకు రూ.508 కోట్ల ముడుపులు అందాయని ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే. యాప్‌యజమానిగా భావిస్తున్న శుభమ్‌సోని నేరాన్ని అంగీకరించడంతో భాఘెల్ చిక్కుల్లోపడ్డారు. తనకు బాఘెల్‌కు ఉన్న సంబంధాలగురించి ఆయన వెల్లడించడమే కాక బాఘేల్‌కు వందలాది కోట్లరూపాయలను ముడుపులుగా ఇచ్చానని అంగీకరించారు. ఆయన ఆరోపణల ఆధారంగా ఈడీ ఇప్పటికే విచారణ చేపట్టింది. మరోవైపు మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై భూపేశ్‌బాఘెల్ ఆయన కుమారుడు చైతన్య బాఘెల్ నివాసంలో ఈడీ అధికారులు ఇటీవలే దాడులు నిర్వహించారు. బిలాయ్‌లోని ఆయన నివాసంతోపాటు చైతన్య స్నేహితులు కుటుంబసభ్యులు ఇలా రాష్ట్రంలోని 14 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులునిర్వహించారు. ఈ సోదాల్లో రూ.30 లక్షల నగదు పలుపత్రాలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను స్వాధీనంచేసుకున్నారు. ఈ వ్యవహారంలో చైతన్య బాఘేల్‌కు ఈడీ అదికారులు సమన్లుకూడా జారీచేసారు. కాగా మద్యం కుంభకోణం ద్వారా రాష్ట్రఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందని మద్యం సిండికేట్‌కు రూ.21వేల కోట్లకు పైగా లాభం చేకూరిందని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తోంది. ఈక్రమంలోనే చైతన్య బాఘెల్ నివాసంలో అధికారులు సోదాలు చేసారు.



# ప్రధాని ఆర్థిక సలహామండలి సభ్యునిగా ఎస్‌కె మిశ్రా

**న్యూఢిల్లీ, మార్చి 26:** ఎన్‌ఫోర్స్‌మెంట్ మాజీ చీఫ్ సంజయ్‌కుమార్ మిశ్రాను ప్రధాని ఆర్థిక సలహామండలి కార్యదర్శి హోదాలో పూర్తి కాలపు సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. ప్రధాని ఆర్థిక సలహా మండలి అనేది ప్రభుత్వానికి ముఖ్యంగా ప్రధాని, ఆర్థిక సంబంధిత అంశాలపై సలహా ఇచ్చేందుకు ఏర్పాటైన స్వతంత్ర సంస్థ. ప్రస్తుతం ఈ మండలికి ఛైర్మన్‌గా సుమన్‌బెర్రీ, సభ్యులుగా సంజీవ్ సన్యాల్, డాక్టర్ షమికారవి, రాకేష్ మోహన్, డాక్టర్‌సజ్జద్ చినోయ్, డాక్టర్ నీలేశ్‌షా, ప్రొఫెసర్ టిటిరామ్మోహన్, డాక్టర్‌పూనమ్‌గుప్తాలున్నారు. సంజయ్‌కుమార్‌మిశ్రా 1984 బ్యాచ్‌ఐఆర్ఎస్ రిటైర్డ్ అధికారి. ఆర్థిక నిపుణుడిగా ఆయన పలు ఉన్నత స్థాయి కేసులను వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సంజయ్ కుమార్‌మిశ్రా 2018, నవంబరు 19న రెండు సంవత్సరాల పదవీకాలానికి ఈడీ చీఫ్‌గా నియమితులయ్యారు. దీనికి ముందు ఆయన ఢిల్లీలో ఆదాయపు పన్ను చీఫ్ కమిషనర్‌గా పనిచేసారు. 2020లో మిశ్రా పదవీకాలాన్ని మూడేళ్లకు పొడిగించారు. మిశ్రా హయాంలో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీవాద్రా భర్తరాబర్ట్ వాద్రాలపై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. కర్ణాటక డిప్యూటిసిఎం డికె శివకుమార్, జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్ మహారాష్ట్ర మాజీ హోంమంత్రి అనిల్‌దేశ్‌ముఖ్, జమ్ము కాశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ నేషనల్ కాన్ఫరెన్స్‌నేతలు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాపై మిశ్రా నేతృత్వంలో ఈడీ చర్యలు చేపట్టింది.

# ఉషకు తోడుగా గ్రీన్‌లాండ్ పర్యటనకు జెడి వాన్స్



**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికా అధ్యక్ష కార్యవర్గంలోని కీలక అధికారులు, సెకండ్ లేడీ ఉషావాన్స్ తమ దేశంలో అనధికారిక పర్యటనకు రానుండటాన్ని గ్రీన్‌లాండ్ ఇటీవల తప్పు పట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం తన సతీమణి ఉషావాన్స్‌తో కలిసి గ్రీన్‌లాండ్ పర్యటనకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఓ విడియోను షేర్ చేస్తూ.. ప్రపంచ భద్రత ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌లాండ్ ప్రజల భద్రతను పునరుజ్జీవింపజేయాలనుకుంటున్నారని, అందులో భాగంగానే అక్కడి పరిస్థితులను సమీక్షించడానికి వెళ్తున్నట్లు తెలిపారు.
గ్రీన్‌లాండ్ వాయువ్య తీరంలో ఉన్న స్పేస్‌ఫోర్స్ అవుట్‌పోస్టు, సైనిక స్థావరాలను సందర్శిస్తామన్నారు. ప్రపంచ దేశాల భద్రతను కాపాడటం ముఖ్యమని తాము భావిస్తున్నందున ఈ పర్యటనకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు పదేపదే పేర్కొంటున్న సమయంలో వాన్స్ ఆహ్వానం లేకుండా ఆ దేశానికి వెళ్లడమే కాకుండా అమెరికా మద్దతు లేకుండా గ్రీన్‌లాండ్ మనుగడ సాగించడం కష్టమని విమర్శలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. గ్రీన్‌లాండ్‌లో జరిగే సంప్రదాయ డాగ్‌స్లెడ్ రేస్‌ను వీక్షించేందుకు ఉషావాన్స్ పర్యటించనున్నట్లు శ్వేతసౌధం ఇటీవల వెల్లడించింది అంతేకాదు.. ఉషతోపాటు ఆమె కుమారుడు, అమెరికా ప్రతినిధుల బృందం ఉంటుందని పేర్కొంది. గ్రీన్‌లాండ్ సంప్రదాయాలను ఆమె తెలుసుకుంటారని వెల్లడించింది. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్ కూడా అక్కడ పర్యటించనున్నట్లు పేర్కొంది. దీనిపై గ్రీన్‌లాండ్, డెన్మార్క్ ప్రభుత్వాలు అసహనం వ్యక్తం చేశాయి. గ్రీన్‌లాండ్‌లో ప్రైవేట్ లేదా అధికారిక సందర్శనలకు తాము ఎటువంటి ఆహ్వానాలు ఇవ్వలేదని అధికారులు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇక డెన్మార్క్ ప్రధాని ఫ్రెడ్రిక్సన్ ఓ వార్తా సంస్థకు తన స్పందన తెలియజేశారు. అమెరికా ప్రతినిధి బృందం పర్యటన అంశాన్ని కొంత తీవ్రంగానే తీసు కోవాల్సి ఉంటుందన్నారు.

# శ్రీరామనవమికి రామేశ్వరంలో ప్రధాని ప్రత్యేక పూజలు

## ఆరోజే పంబన్ కొత్త వంతెనకు ప్రారంభోత్సవం



**చెన్నై, మార్చి 26:** శ్రీరామనవమి సందర్భంగా వచ్చేనెల 6వ తేదీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ రామేశ్వరంలోని రామనాథ స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జిని కూడా అదేరోజు ప్రారంభిస్తారు. తమిళనాడులోని సముద్రతీరంలో ఉన్న చారిత్రక పంబన్‌బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆస్థానంలో అదేపేరుతో కొత్త పంబన్‌బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విదానంలో భారత్‌లోనిర్మించిన తొలిరైల్వే వంతెన ఇదే కావడం గమనార్హం. వేగం భద్రత ఆవిష్కరణలకోసం రూపొందించిన బ్రిడ్జి ఇదేనని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆఫోటోలను విడుదలచేసారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జికలుపుతుందని ఆయన తెలిపారు. ఈవంతెన మధ్యలో భారీ ఓడలు వచ్చినపుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లుకూడా ఏర్పాటుచేసారు. కొత్తపంబన్‌బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచి పోతాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2019 నవంబరులో శంకు స్థాపనచేసారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారం భించారు. కొవిడ్ కారణంగా జాప్యం చోటు చేసుకుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

# భారత్-కెనడా సంబంధాల పునరుద్ధరణకు యత్నాలు



**ఒట్టావా, మార్చి 26:** రెండేళ్లుగా పతనమవుతూ వస్తున్న భారత్-కెనడా సంబంధాలకు మరమ్మతులు చేసేందుకు ఇరుదేశాలు యత్నిస్తున్నాయి. గతేడాది ఉపసంహరించుకొన్న దౌత్యవేత్తలను తిరిగి పంపేందుకు యత్నాలు మొదలుపెట్టినట్లు బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనం వెలువరించింది. దీనిలో భాగంగానే ఇటీవల భారత్ నిర్వహించిన ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌కు కెనడా నిఘా విభాగాధిపతి డేనియల్ రోజర్స్ హాజరయ్యారని తెలుస్తోంది. ఈ సదస్సును జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించారు. ఈ క్రమంలో కెనడాలోని అల్బెర్టాలో జరగనున్న జి-7 సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోడీ, కెనడా నూతన ప్రధానితో భేటీ అయ్యే అవకాశాలున్నాయి. ఈ గ్రూపు సదస్సుకు భారత్ అబ్జర్వర్ హోదాలో హాజరుకానుంది. ఇక కెనడాలో మార్క్ కార్నీ అధికారం చేపట్టిన తర్వాత భారత్‌తోసంబంధాల పునరుద్ధరణపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాలను లక్ష్యంగా చేసుకోవడంతో ఆ ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ వ్యూహం ఎంచుకుంది. ఈ నెల 4న కెనడా ప్రధానిగా గెలవడానికి ముందు కార్నీ మాట్లాడుతూ 'ఏకరూప ఆలోచనా విధానం కలిగిన దేశాలతో కెనడా వాణిజ్య భాగస్వామ్యాలను విస్తరించాలని భావిస్తోంది. అదే సమయంలో భారత్‌తో సంబంధాన్ని పునరుద్ధరించేందుకు చాలా అవకాశాలున్నాయి' అని వ్యాఖ్యానించారు.
ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనక న్యూఢిల్లీ హస్తం ఉందని 2023 సెప్టెంబరులో కెనడా ప్రధాని ట్రూడో తీవ్ర ఆరోపణలు చేయడంతో ఇరుదేశాల మధ్య ఉద్రికత్తలు మొదలయ్యాయి. కాగా, భారత్ మాత్రం ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ఇక తాజాగా కెనడా ఎన్నికల్లో న్యూఢిల్లీ జోక్యం చేసుకోనుందని ఆ దేశ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. పరోక్షంగా కొందరు ఏజెంట్ల ద్వారా భారత్ ఆర్థికసాయం పంపిస్తోందంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

# అమెరికా ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళన

## భారత్, బ్రెజిల్‌ను మార్గదర్శిగా చూపిన ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 26:** అగ్రరాజ్యం అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ తనదైన దూకుడుశైలితో ముందుకు పోతున్నారు. ఎన్ని అడ్డంకులు,సవాళ్లు ఎదురైనా తనదారి తాను మారనన్నన మంకు పట్టుతో ముందుకువెళుతున్న ట్రంప్ ఇపుడు తాజాగా అమెరికా ఎ న్నికల వ్యవస్థలో సమూల మార్పులను తెస్తున్నారు. ఇందుకు సంబంధించి భారత్‌లో ఉన్న ఎన్నికల ప్రక్రియ, వ్యవస్థలను ఆయన ఉదాహరణగాచూపిస్తున్నారు. ఓటు నమోదు కోసం పౌరసత్వం రుజువు చూపించాలని తప్పనిసరిచేసారు. కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్‌సంతకంచేసారు. కొత్తనియమాలపరంగా భారత్, బ్రెజిల్ వంటి దేశాలను ఆయన ఉదాహరణగా చూపించారు. ఆధునిక అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎన్నికల ప్రక్రియలో ఉన్న ప్రాథమిక, అవసరమైన నిబంధనలు అమలు చేయడంలో అమెరికా విఫలమైందని, ఉదాహరణకు భారత్‌బ్రెజిల్ వంటి దేశాలు ఓటరు గుర్తింపును బయోమెట్రిక్ డేటా బేస్‌తో అనుసంధానం చేస్తున్నాయని, కానీ అమెరికా మాత్రం పౌరసత్వం కోసం స్వీయ ధృవీకరణపై ఆధారపడుతోందని అన్నారు. జర్మనీ, కెనడా వంటి దేశాలు ఓట్లను లెక్కించేటపుడు పేపర్ బ్యాలెట్ల పద్దతిని పాటిస్తున్నాయన్నారు. మన ఎన్నికల ప్రక్రియలో మాత్రం చాలా లోపాలున్నాయి. డెన్మార్క్, స్వీడన్ వంటి దేశాలు మెయిల్‌ఇన్ ఓటింగ్‌ను వ్యక్తిగతంగా ఓటువేయలేని వారికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. ఆదేశాలు పోస్టుమార్క్ తేదీతో సంబంధంలేకుండా ఆలశ్యంగా వచ్చిన ఓట్లను లెక్కించవని అన్నారు. ట్రంప్ తీసుకొచ్చిన కొత్త ఆర్డర్లప్రకారం ఇకపై ఓటర్లు తప్పనిసరిగా తమ అమెరికా పౌరసత్వాన్ని గుర్తింపుగా చూపించాల్సి ఉంటుంది. అంటేయ ఉఎస్ పాస్‌పోర్టు లేదా జనన ధృవీకరణ పత్రాన్ని రుజువుగాచూపించాలి. దీనితోపాటు ఎన్నికల ప్రక్రియలో మరిన్ని కఠిన నిబంధనలను ట్రంప్ తీసుకుఒస్తున్నారు. ఎన్నికల సమయంలో అమెరికా పౌరులు కానీ వ్యక్తులు విరాళాలు ఇవ్వకుండా నిషేధం విధిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఎన్నికల రోజునాటికి వచ్చే మెయిల్‌ఓట్లను మాత్రమే లెక్కించాలని స్పష్టంచేసారు. ప్రస్తుతం అమెరికాలోచాలామంది అధికారులు ఎన్నికల రోజు తర్వాత వచ్చిన బ్యాలెట్ లేదా మెయిల్ ఓట్లను కూడా అంగీకరిస్తున్నారరని, ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు ఓటింగ్ వ్యవస్థల కోసం దాని మార్గదర్శకాలను సవరించాలని ఎన్నికల సహాయ కమిషనర్‌ను ఆదేశించారు. ఇకపోతే 2020 ఎన్నికల్లో ఓటమి తర్వాతనే ఎన్నికల విధానంపై ట్రంప్‌అనేక సందేహాలు లేవనెత్తారు. ప్రస్తుతం ఆలోపాలు తొలగించేలా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను తెచ్చారు.



# ఆర్బీఐ ఎంపిసి సమీక్ష సమావేశాల షెడ్యూలు విడుదల

**ముంబయి, మార్చి 26:** కొత్త ఆర్థికసంవత్సరంలో భారతీయ రిజర్వుబ్యాంకు నిర్వహించే ద్రవ్యపరపతి విదానకమిటీ సమీక్షా సమావేశాల షెడ్యూలును బుధవారం వెల్లడించింది. వచ్చే ఏడాది మార్చిలోపు మొత్తం ఆరు సమీక్షా సమావేశాలు ఆర్బీఐ నిర్వహిస్తుంది. మొదటి ఎంపిసి సమావేశం ఈ ఏడాది ఏప్రిల్ ఏడు తొమ్మిది తేదీలమధ్య జరుగుతుంది. ఆర్బీఐ కొత్తగవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్న సంజయ్‌మల్హోత్రా నేతృత్వంలో చివరిఎంపిసి సమావేశం గతనెల జరిగింద.ఇ ఈ సమావేశం ఐదేళ్లలో తొలిసారిగా కీలక రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25శాతానికి సవరించింది. రెండో సమీక్షా సమావేశం జూన్ 4-6 తేదీలమధ్యజరుగుతుంద.ఇమూడో సమావేశం ఆగస్టు 5-7తేదీలు, నాలుగో సమావేశం సెప్టెంబరు 29-1అక్టోబరులమధ్య జరుగుతుంది. ఐదో సమీక్షా సమావేశం డిసెంబరు 3-5 తేదీలమధ్య జరిగితే ఆరో సమీక్షా సమావేశం వచ్చే ఏడాది ఫిబ్రవరి 4-6 తేదీలమధ్య జరుగుతుందని ప్రకటించింది. ఆర్బీఐ చట్టంప్రకారం ముగ్గురు ఎంపిసి సభ్యులుసెంట్రల్ బ్యాంకులోపనిచేస్తున్న అధికారులుంటారు. గవర్నర్, ద్రవ్యవిధానానికి బాధ్యత వహించే డిప్యూటి గవర్నర్, ఆర్బీఐ బోర్డు ఎంపికచేసిన మరో అధికారి ఉంటారు. మిగిలినముగ్గురినీ కేంద్రంనియమిస్తుంది. ప్రస్తుతం కమిటీలో ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతోపాటు ఆర్‌బిఐ ఈడీ డాక్టర్‌రాజీవ్ రంజన్, ఆర్‌బిఐ డిప్యూటి గవర్నర్ ఎం రాజేశ్వరరావు, డా.నగేష్‌కుమార్, సౌగత భట్టాచార్య, ప్రొఫెసర్ రామ్‌సింగ్‌లు సభ్యులుగా ఉన్న కమిటీ పనిచేస్తోంది.

# ఢిల్లీ సిఎం కాన్వాయ్‌కి తృటిలో తప్పిన ప్రమాదం

## ఫ్లైఓవర్‌పై కొంతదూరం నడిచి తనిఖీలు చేసిన సిఎం రేఖాగుప్తా





**న్యూఢిల్లీ, మార్చి 26:** ఢిల్లీముఖ్యమంత్రి కాన్వాయ్‌కు పశువులు అడ్డుగా వచ్చాయి. అకస్మాత్తుగా ఆవుల మంద రోడ్డుపైకి రావడంతో సీఎం కాన్వాయ్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. దీనితో కాన్వాయ్‌డ్రైవర్లు వెంటనే గుర్తించి అప్రమత్తం అయ్యారు. అత్యవసరంగా బ్రేకులువేసి సీఎం కాన్వాయ్‌ని నిలిపివేసారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈసంగటన జరిగింది.బుధవారం ఢిల్లీసీఎం రేఖా గుప్తా కాన్వాయ్ హైదర్‌పూర్ ఫ్లై ఓవర్‌పై వెళుతుండగా పశువులు అడ్డుగా వచ్చాయి. దీనితో సీఎం కాన్వాయ్ అత్యవసరంగా ఆగిపోయింది. కాగా ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తన వాహనం నుంచి కిందకు దిగారు. కాన్వాయ్‌కు అడ్డుగా వచ్చిన ఆవులను పరిశీలించారు. అధికారులతో కలిసి ఫ్లై ఓవర్‌పై కొంతదూరం నడిచారు. రోడ్డుపైకి పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తర్వాత తన నియోజకవర్గంపరిదిలోని ప్రాంతాలను సీఎం రేఖా గుప్తా సందర్శించారు. పలు వార్డులుపరిశీలించారు. సమస్యలపై ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. వారితో ముఖాముఖీ చేపట్టారు. అయితే సీఎం కాన్వాయ్‌కు పశువులు అడ్డుగా వచ్చిన విడియోక్లిప్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. అక్కడే ఉన్న మెట్రో పిల్లర్లను కూడా పరిశీలించిన సీఎం వాటిపై వేలాడుతున్న పోస్టర్లు హోర్డింగ్‌లపై ఆమె అధికారులను ప్రశ్నించారు. వాటిని తొలగించాలని ఆదేశించారు. ఇలాంటి బ్యానర్లు నగరం అందమైన ప్రకృతి దృశ్యాన్ని పాడుచేస్తాయని ఇలాంటి చర్యలను ప్రోత్సహించవద్దని అధికారులకు సూచనలు చేసారు.

# తప్పుదారి పట్టించే ప్రకటనలు సమాజానికి హానికరం

## ఫిర్యాదుల పరిష్కారానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి

## రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు



**న్యూఢిల్లీ, మార్చి 26:** తప్పుదారి పట్టించే ప్రకటనలు సమాజానికి తీవ్రహాని చేస్తాయని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయానికి సంబంధించి ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. రెండు నెలల్లోగా ఈ మేరకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్టు 1954 కింద నిషేధించిన ప్రకటనలకు సంబంధించి అభ్యంతరాలపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్రాలు రూపొందించాలని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్‌భూయాన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. వీటిని రెండు నెలల్లో ఏర్పాటు చేయాలని, దీని గురించి ప్రచారం కూడా కల్పించాలని స్పష్టం చేసింది. 1954 చట్టంలోని నిబంధనల అమలుపై పోలీసులకు అవగాహన కల్పించాలని ఆదేశించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనల కట్టడికి సంబంధించిన గతంలో పలు సూచనలు చేసిన న్యాయస్థానం ప్రకటనలు జారీచేసే ముందు కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ రూల్ 1994 ప్రకారం స్వీయ ధృవీకరణ తీసుకోవాలని ఆదేశించింది. ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి ఆయుర్వేద సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని పేర్కొంటూ ఆ సంస్థను మందలించింది. అనంతరం పతంజలి ఆయుర్వేద సంస్థ కూడా సుప్రీం కోర్టుకు క్షమాపణలు తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఇటువంటి ప్రకటనల కట్టడి చర్యల్లో భాగంగా సుప్రీం తాజా ఆదేశాలు జారీ చేసింది.

# ప్రకృతి వ్యవసాయంపై సెర్ప్ అధికారులకు శిక్షణ

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామారావు స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ, సెర్ప్ సంస్థల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేస్తోందని, జాతీయ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమ అమలులో భాగంగా మేనేజ్ జాతీయ సంస్థ ఆర్థిక సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై మూడురోజుల రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రమం గుంటూరు పట్టణంలోని రాయల్ పార్క్ హోటల్ నందు ఈ రోజు బుధవారం ప్రారంభమైనది. ఈశిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా నుంచి వ్యవసాయ శాఖకు చెందిన డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, సెర్ప్ నుంచి డీపీఎం, ఏపీఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ సలహాదారులు రిటైర్డ్ ఐఏ ఎస్ అధికారి డాక్టర్ డీవీ రాయుడు మాట్లాడుతూ రసాయనిక వ్యవసాయం కారణంగా మొక్కలు మరియు సూక్ష్మజీవుల మధ్య ఉండే సంబంధం బాబా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతిలో ఉచితంగా లభ్యం అయ్యే సూర్యకాంతిని వ్యవసాయ రంగానికి సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా పంట ఉత్పాదకతను పెచుకోవచ్చని తెలిపారు. ప్రొఫెసర్ దబోల్కర్ పరిశోధనలను ప్రస్తావిస్తూ బహుళ పంటల సాగు విధానాలు ఒక ఎకరా విస్తీర్ణంలో ఐదు ఎకరాలకు సమానమైన ఉత్పాదకతగా మార్చగలమని వివరించారు. పెరుగుతున్న సాగు ఖర్చులు నీటికొరత పర్యావరణ సంక్షోభాలు ప్రధాన సమస్యలుగా పేర్కొన్నారు. అధిక రసాయనిక ఎరువుల వినియోగం కారణంగా భూసారం తగ్గిపోవడం, కార్బన్ ఉద్గారాలు పెరగడం, నీటి కాలుష్యం వంటి ప్రభావాలు కనిపిస్తున్నాయని ఏలూరు ఘటనలో భారీ లోహాల కలుషిత నీరు ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. 1970లో హెక్టారుకు 13 కేజీలు గా ఉన్న ఎరువుల వినియోగం 2022 నాటికి 190 కేజీలకు పెరిగిందని, ప్రపంచంలో అత్యధికంగా ఎరువులను వినియోగిస్తున్న దేశాల్లో ఇండియా నాలుగవ దేశంగా మారిందని వివరించారు. అత్యధిక ఎరువుల వినియోగం కారణంగా ఆహార పోషక విలువలు తగ్గిపోవడం, తీవ్రమైన వేడిగాలులు, తుఫాన్లు పెరగడం, రైతుల ఆర్థిక సంక్షోభం తీవ్రతరం కావడం వంటి ప్రతికూల పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలియజేశారు. ప్రపంచం ఎదర్కొంటున్న అనేక సమస్యలకు ప్రకృతి వ్యవసాయం సమగ్ర పరిష్కారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. జీవామృతం వంటి జీవ ఉత్ప్రేరకాల వినియోగంతో 365 రోజులపాటు పంటలు పండించడం , నీటి సంరక్షణ పద్ధతులు అనుసరించడం వంటి చర్యల ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరంగా తక్కువ ఖర్చుతో కొనసాగించవచ్చని వివరించారు. ఎపిసిఎన్ఎఫ్ మోడళ్ళను రాష్ట్ర ప్రభుత్వం మద్దతుతో నిర్వహిస్తూ రైతులకు సామూహిక అవగాహన కల్పించడం ద్వారా క్షేత్రస్థాయిలో ఉత్తమ రైతుల ప్రోత్సాహం, మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం వంటి అంశాలు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమ అమలులో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.



# దుర్గమ్మకు ఉగాది పర్వదినాన నృత్యకైంకర్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 26, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారి ఆలయంలో ఉగాది పర్వదినాన సంగీత నాటక అకాడమి పురస్కార గ్రహీతలు నిరుపమ, రాజేంద్ర ప్రదర్శించే రెండు నృత్య సంప్రదాయాల అద్వితీయ నృత్యకైంకర్యం వుంటుందని ఈఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. దేశవ్యాప్తంగా వున్న దక్షిణోత్తరం (దక్షిణం, ఉత్తరం మేలు కలయిక)పలు నృత్య సంప్రదాయాలను అందులో లబ్ధప్రతిష్ఠులైన కళాకారులతో ప్రదర్శించడమే భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మమునకు మూలాధారాలను ఆయా నృత్య కైంకర్యములను రక్షించడం కర్తవ్యంగా నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఇఓ వివరించారు. **- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు అందించే నిత్యాన్న పథకానికి ఏలూరు తంగెళ్ళమూడికి చెందిన శీర కనకమహాలక్ష్మి రు.1లక్ష 36వేల, 400లను విరాళంగా బుధవారం అందించారు. ఈ సందర్భంగా దాతకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

# మత ప్రభోదకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై మాజీ సిఎం జగన్ విచారం

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** మత ప్రభోదకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ప్రవీణ్ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో విచారణకు డిమాండ్ పాస్టర్, మత ప్రభోదకుడు ప్రవీణ్ పగడాల మృతి అత్యంత బాధాకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ అన్నారు. ప్రవీణ్ మరణంపై సన్నిహితులు, బంధువులు అనుమానాలను వ్యక్తంచేస్తున్నందున దీనిపై నిష్పాక్షికంగా విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శ్రీకాకుళం జిల్లాలో కెమికల్ ఇంజినీర్లకు డిమాండ్

## ప్రభుత్వ ఉద్యోగులకు ఏఐ టూల్స్‌పై శిక్షణ కలెక్టర్ స్వప్నిల్ దినకర్

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లాలో కెమికల్ ఇంజినీర్లకు విపరీతమైన డిమాండు ఉందని శ్రీకాకుళం జిల్లా కలెక్టరు స్వప్నిల్ దినకర్ తెలిపారు. ఫార్మా రంగంలో జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతి గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో ఫార్మా సంస్థల నుంచి కెమికల్ ఇంజినీర్లకు డిమాండు ఎక్కువగా ఉందని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఇప్పటికే కెమికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా కోర్సులు ప్రారంభించామన్నారు. తలసరి ఆదాయంలో శ్రీకాకుళం జిల్లాలో తలసరి ఆదాయం పెంచేదిశగా చర్యలు తీసుకుంటున్నాం. 2025 2026 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో తలసరి ఆదాయం రూ.1.85 లక్షలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. జిల్లాలో రైతులు కేవలం వరి పంట మాత్రమే ప్రధానంగా సాగు చేస్తున్నారు, ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా కూడా ప్రోత్సహించనున్నామన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగంలో శ్రీకాకుళం జిల్లాలో ప్రగతి సాధించడానికి ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. జిల్లాలో అరసవల్లి, శ్రీకూర్మం పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రాలుగా ఉన్నాయని, పర్యాటకరంగం పరంగా కూడా జిల్లాను అభివృద్ధి చేయనున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టూల్స్ ఉపయోగించడంపై ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి 200 మంది ఉద్యోగులకు ఈ శిక్షణ అందించనున్నామన్నారు.

# ఘనంగా చెన్నైలోని విఐటి-చెన్నై యూనివర్సిటీ డే




విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేస్తున్న దృశ్యం

**చెన్నై, మార్చి 26 ప్రభాతవార్త :** చెన్నై, వండలూరు సమీపంలోని వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) కళాశాల ప్రాంగణంలో మంగళవారం వీఐటీ-చెన్నై యూనివర్సిటీ డే-2025 వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన డాక్టర్ జి.విశ్వనాథన్ విద్యా రంగానికి సంబంధించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ప్రపంచంలోని పలుదేశాలు విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని గుర్తుచేశారు. అయితే భారతదేశంలో విద్యకు తగిన ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఆరోగ్యంపై ఎక్కువ ఖర్చు చేసే ఏ దేశమైనా సమగ్ర ఆర్థిక అభివృద్ధిని చూస్తుందని, విద్యలో వెనుకబడిన దేశాలు మిగతా అన్నింటిలోనూ వెనుకబడి ఉంటాయని పేర్కొన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో కూడా విద్యకు కేటాయింపులు కేవలం 2.5 శాతం మాత్రమేనని, విద ్యకు మొత్తం రూ.50 లక్షల కోట్లు మాత్రమే కేటాయంచారని అన్నారు. నూతన విద్యా విధానం విద్యపై జీడీపీలో 6 శాతం ఖర్చు చేయాలని సిఫార్సు చేసిందని తెలిపారు. 60 సంవత్సరాల క్రితం కోఠారి కమిషన్ కూడా ఇదే సిఫార్సు చేసిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితలు కంటే విద్యలో ఎక్కువ పెట్టుబడి పెట్టడంపై దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న చెన్నైలోని ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ వైస్ కాన్సుల్ కత్రినా నాప్ పాల్గొని ఆస్ట్రేలియా-భారతదేశ స్నేహపూర్వక సంబంధాలు ఎంతో బలంగా ఉన్నాయన్నారు. సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా-ఇండియా రిలేషన్స్, ప్రభుత్వం, పరిశ్రమ, విద్య, సమాజం అంతటా ఆస్ట్రేలియన్ మిషన్ల సహకారంతో మద్దతు ఇవ్వడానికి, సులభతరం చేయడానికి ఒక వేదిక అని వివరించారు. మైత్రి ద్వారా ఆస్ట్రేలియా 20 మిలియన్ డాలర్ల విలువైన ఫేలోషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు, పరిశోధనా గ్రాంట్‌ను ప్రకటించిందని వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సుదీప్ కున్నుమాల్ మాట్లాడుతూ అధ్యాపక బృందం విద్యార్థులు ఉన్నత స్థితికి చేరేలా విద్యను అభ్యసించాలన్నారు.

ఈ కార్యక్రమంలో వీఐటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ జీవీ సెల్వం, రిజిస్ట్రార్ డాక్టర్ పి.కె.మనోహరన్, ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.త్యాగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతిపై సిఎం చంద్రబాబు విచారం

**విజయవాడ, మార్చి 26,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. పాస్టర్ మృతి ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో మాట్లాడారు. చాగల్లులో జరిగే క్రైస్తవ సభలకు హాజరయ్యేందుకు రాత్రి ద్విచక్ర వాహనంపై రాజమండ్రి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటన వేగవంతంగా విచారణ చేపట్టాలని డీజీపీని ఆదేశించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.

# హజ్ యాత్రికులు ఏప్రిల్ 3లోగా బకాయిలను చెల్లించాలి

## హజ్ కమిటీ ఆఫ్ ఇండియా

**గుంతకల్లు రైల్వే,మార్చి 26,ప్రభాతవార్త** ముస్లింలు భక్తిశ్రద్ధలతో అత్యంత పవిత్రంగా భావించే హజ్-2025(హిజ్రీ కాలమానం ప్రకారం-1446)యాత్రకు కేంద్ర ప్రభుత్వ హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ద్వారా తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్తున్న యాత్రికులు తమ తమ బకాయిలను ఏప్రిల్ 3లోగా చెల్లించాలని సంబంధిత అధికారులు తెలిపారు. హజ్ సందర్భంగా ఖుర్బానీకి సంబంధించిన మొత్తం రూ.16,600-00లను అలాగే 10శాతం శిశు విమాన చార్జ్‌లు కలిపి చెల్లించాల్సి ఉంటుంది. బెంగళూరు నుంచి వెళ్లే యాత్రికులు రూ.3,32,750-00లను చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికే తొలి రెండు విడతలకు సంబంధించి రూ.2,72,300-00లను చెల్లించిన వారు ఖుర్బానీ,శిశు విమాన చార్జీలు కలిపి మరో రూ.95,450-00లు చెల్లించాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుంచి వెళ్లే యాత్రికులు రూ.3,30,300-00లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికే తొలి రెండు విడతలకు సంబంధించి చెల్లించిన రూ.2,72,300-00లను చెల్లించిన వారు ఖుర్బానీ,శిశు విమాన చార్జీలు కలిపి మరో రూ.95,250-00లు చెల్లించవలసి ఉంటుంది. చెన్నై నుంచి వెళ్లే యాత్రికులు రూ.3,33,700-00లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికే తొలి రెండు విడతలకు సంబంధించి రూ.2,72,300-00లను చెల్లించిన వారు ఖుర్బానీ,శిశు విమాన చార్జీలు కలిపి మరో రూ.92,800-00లను, ముంబై నుంచి వెళ్లే యాత్రికులు రూ.3,19,600-00లను చెల్లించిన వారు ఖుర్బానీ, శిశు విమాన చార్జీలు కలిపి మరో రూ.82,050-00లను చెల్లించాల్సి ఉంటుంది.

# మంత్రి అచ్చెన్నాయుడుకి హోంమంత్రి అనిత జన్మదిన శుభాకాంక్షలు



అచ్చెన్ననాయుడికి కేక్ తినిపిస్తున్న అనిత

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్న నాయుడికి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ తినిపించారు. ఈ సందర్భంగా ఆమె అచ్చెన్న వ్యక్తిత్వం తమకు ఆదర్శమన్నారు. తమ లాంటి వారెందరికో ఆయన అనేక సందర్భాల్లో మానసిక స్థయిర్యాన్ని పెంచారన్నారు. ఈ విషయాన్ని ఆమె "ఎక్స్"లోని తన ఖాతాలో పోస్టు చేసారు.

# పార్వతీపురం డోలీల రహిత జిల్లాగా ప్రయత్నాలు

## - మన్యం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** పార్వతీపురం మన్యం జిల్లాను డోలీల రహిత జిల్లాగా మార్చడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరు శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతిపైన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాలో గిరిజనం ఎక్కువగా ఉన్నారని, కొండ ప్రాంతాల్లో రహదారి సదుపాయం లేకు డోలీలు ఉపయోగిస్తున్నారని, ఆ పరిస్థితి కనిపించకుండా ఉండేలా రహదారి సదుపాయం కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. 250 మంది ప్రజలున్న ఆవాసాలకు కూడా రహదారి సదుపాయం కల్పించాలనే దిశగా ప్రణాళికలు రూపొందించామన్నారు. అరకు కాఫీ బ్రాండ్ ఇమేజ్ వచ్చిందని అలాగే మన్యం ప్రాంతంలో జీడిపప్పు సాగును ప్రోత్సహించి ఇక్కడి జీడికి కూడా బ్రాండ్ ఇమేజ్ వచ్చేలా చేస్తామన్నారు. అపరాల సాగును కూడా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో అనీమియా ఎక్కువగా ఉందని దాన్ని కూడా తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కంటైనర్లలో హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జిల్లా తలసరి ఆదాయం రూ.1.67లక్షలుగా ఉందని దాన్ని వచ్చే 2025 26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.94 లక్షలకు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా ప్రగతికి పర్యాటరంగం ఎంతో దోహదపడుతుందని, పర్యాటక రంగంలో జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించామన్నారు. జిల్లాలో ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణ పనులు 60శాతం పూర్తి కావచ్చాయని తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ :మంత్రి అనిత

**సచివాలయం,మార్చి 26,ప్రభాతవార్త :** పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల ప్రమాదవశాత్తు మృతి చెందలేదని,అనుమానాస్పదంగా చనిపోయారంటూ ఆందోళన జరుగుతున్న నేపద్యంలో హోమం త్రి అనిత సమగ్ర దర్యాప్తుకు ఆదేశించారు.బుధవారం సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై వస్తున్న ఆరోపణల పట్ల హోంమంత్రి అనిత స్పందించారు.తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహాకిషోర్ ఫోన్ చేసి జరిగిన ఘటనపై గల కారణాలను ఆమె ఆరాతీశారు.పాస్టర్ ప్రవీణ్ ప్రమాదం జరిగిన సమీపంలోని సిసి టీవి పుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించాలని హోంమంత్రి ఆదేశించారు.క్రైస్తవ సంఘాలు కోరిన మేరకు పోస్టుమార్టం వీడియో రికార్డింగ్‌కు కు అంగీకరించినట్లు ఎస్పీ నరసింహాకిషోర్ హోంమంత్రికి వివరించారు.



# బిజినెస్‌మోడల్ కాన్వాస్‌పై పద్మావతిలో చర్చ

**తిరుపతి,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాపార నమూనాలను రూపొందించేందుకు ఉపయోగపడే కీలక అంశాలు, వ్యాపార వ్యూహాలు, మార్కెట్ అనలసిస్ గురించి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో బుధవారం సదస్సు జరిగింది. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బిజినెస్ మోడల్ కాన్వాస్ విజయవంతంగా నిర్వహించారు. బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యురాలు జెకాత్యాయని, సిఎస్ఇ విభాగం ఆచార్య వి.సరిత, కమ్యూనికేషన్ జర్నలిజం విభాగం టి.శోభారాణి,సిఎస్ఇ విభాగం కె.ప్రశాంతి, ఎంటర్‌ప్రీనర్‌షిప్, ఇన్నోవేషన్ ప్రోత్సాహం గురించి తెలిపారు.

# ఏప్రిల్ 1 నుండి సదరం స్లాట్‌లు ప్రారంభం

## - సెకండరీ హెల్త్ శాఖ డైరక్టర్ డా. ఎ. సిరి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సదరం స్లాట్ లు ఏప్రిల్ 1 నుండి తిరిగి ప్రారంభం అవుతాయని రాష్ట్ర సెకండరీ హెల్త్ శాఖ డైరక్టర్ డా. ఎ సిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల పెన్షనర్ల వెరిఫికేషన్ కారణంగా జనవరిలో విడుదల కావలసిన సదరం స్లాట్ లు నిలిపివేయబడ్డాయన్నారు. దివ్యాంగ సంఘాల విజ్ఞప్తుల మేరకు, వెరిఫికేషన్ తో పాటు స్లాట్ లను తిరిగి ప్రారంభించి, అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ స్లాట్ లు ఎంపిక చేసిన ఏరియా, జిల్లా, టీచింగ్ ఆసుపత్రులు/జీజీహెచ్ లలో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయన్నారు. ఏప్రిల్ 1 నుండి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.

# ఆదిభట్ల ఎటిఎం దోపిడీపై వీడిన మిస్టరీ

## ఐదుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు



ఎటిఎం దోపిడీకేసులో అరెస్టయిన అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠా వివరాలను వెల్లడిస్తున్న రాచకొండ పోలీసు కమిషనర్ గొట్టె సుధీర్‌బాబు. చిత్రంలో మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి తదితరులున్నారు.

**హైదరాబాద్, (మన్సూరాబాద్) మార్చి 26, ప్రభాతవార్త:** రాచకొండ పరిధిలోని ఆదిభట్ల రావిరాల వద్ద ఈ నెల రెండ వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఎస్‌బిఐ ఎటిఎంపై దాడిచేసి 29.69 లక్షల రూపాయల నగదు దోపిడిపై మిస్టరీ వీడింది. ఈ దోపిడికి పాల్పడింది రాజస్తాన్, హరియాణాకు చెందిన అంతరాష్ట్ర నేర గాళ్లుగా తేలింది. ఈ ముఠాలో ఐదుగురిని అరెస్టు చేయడంతో పాటు వీరి వద్ద నుంచి దోపిడి సొత్తులో నాలుగు లక్షల రూపాయలను దొంగలు వాడిన కారును ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రాచకొండ పోలీసు కమిషనర్ గొట్టె సుధీర్ బాబు బుధవారం మీడి యాకు వెల్లడించారు. రావిరాల వద్ద గల ఎస్‌బిఐ ఎటిఎం దోపిడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. దుండగులు పక్కా పథకంతో వచ్చి ఎటిఎం వున్న గదిలో చొరబడి, సిసి కెమెరాల పై నలుపు రంగు స్ప్రే చేసి, సిసి కెమెరాలు పనిచేయకుండా వైర్లు కట్ చేసి, ఎటిఎం యంత్రాన్ని గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి అందులోని 29 లక్షల 69 వేల 100 రూపాయలను దోచుకోవడం విదిత మే. దీనిపై బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేబ ట్టగా అనేక విషయాలు తెలిశాయి ఈ దోపిడికి పాల్పడింది రాజస్తాన్, హరియాణాకు చెందిన అంత రాష్ట్ర దొంగల ముఠా తేలింది. ఈ ముఠాకు రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకు చెందిన రాహుల్ ఖాన్ (25) కీలకంగా వున్నాడు. (ఇతను కొంతకాలంగా జెసిబి డ్రైవర్‌గా పనిచేస్తూ పహాడి షరీఫ్‌లో వుంటున్నాడు) ఇతని సహచరులు రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన ముస్తకీన్ ఖాన్ (28) (ఇతను పటాన్‌చెరులో ఉంటూ టీ హోటల్‌లో పనిచేస్తున్నాడు),తో పాటు రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన వాహిద్ ఖాన్ (18), ఇదే ప్రాంతానికి చెందిన షకీల్ ఖాన్ (24), మహమ్మద్ సర్ఫ రాజ్(28), (వీరంతా జెసిబి ఆపరేటర్లు), రాజస్థాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన షారుక్‌ఖాన్ (25) (ఇతను జెసిబి మెకానిక్‌గా వున్నాడు) రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన జాహుల్ బద్దన్ ఖాన్, (27), రాజస్తాన్ నివాసి రఫీక్ ఖాన్ (36), పాటు హరియాణాకు చెందిన సుబుదిన్ ఖాన్ (28), (వీరిద్దరు మెకానిక్‌లు) ( ఈ నలుగురు నేరగాళ్లు పరారీలో వున్నారు. ఎనిమిది మంది సభ్యులు గల ముఠా ఎటిఎంలను దోపిడి చేయడంలో నేర్పరులుగా పేరుంది. ఈ ముఠా ఇంతకు ముందు బిడిఎల్ బానురు, కుషాయిగూడ, ఒడిశాలోని పతాగర్‌లో మూడుచోట్ల ఎటి ఎంలను ఇదేవిధంగా దోపిడీచేసి అందులోని నగదును దోచుకుంది. ఇదే తరహాలో ఈ నెల 2న తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఈ ముఠా పక్కాగా రావిరాలలో గల ఎస్‌బిఐ ఎటిఎంను బద్దలుకొట్టి అందులోని నగదును దోచుకుంది. దోపిడి కోసం ఈ ముఠా రాజస్తాన్‌కు చెందిన కారును వాడింది. దోపిడి సమయంలో నంబర్ ప్లేట్‌ను మార్చింది.

దోపిడి తరువాత ఈ ముఠా తమ సొంత ఊళ్లకు పారిపోయి మరోమా రు దోపిడి కోసం రాచకొండకు వచ్చింది. దీనిపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఈ ముఠాలోని ఐదుగురిని మంగళవారం నాడు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నాలుగు లక్షల రూపా యల నగదు, దోపిడి సమయంలో వాడిన కారును, కొన్ని ఉపకరణాలను జప్తు చేశారు. పట్టుబద్ధ నేర గాళ్లలో రాహుల్ ఖాన్‌పై ఐదు దోపిడి కేసులుండగా ముస్తకీన్ ఖాన్‌పై మూడు దోపిడీ కేసులున్నాయి.

# అప్సర హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు



సాయికృష్ణ (ఫైల్)

**హైదరాబాద్ (హుడాకాంప్లెక్), మార్చి 26, ప్రభాతవార్త:** సరూర్‌నగర్‌లో 2023లో సం చలనం సృష్టించిన అప్సర హత్య కేసులో నిందితుడు పూజారి సాయికృష్ణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్ట్ జీవితఖైదు విధించింది. పెళ్లి చేసు కోవాలని ఒత్తిడి చేసిన అప్సరను సాయికృష్ణ దారుణంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని మ్యాన్‌హోల్‌లో వేసి సిమెం ట్‌తో మూసేసాడు. ఈ కేసును దర్యాప్తు చేసిన సరూర్‌నగర్ పోలీసులు సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. విచారణ జరిపిన కోర్టు నిందితుడు సాయికృష్ణకు జీవిత ఖైదుతోపాటు సాక్ష్యాలను తారుమారు చేసినందుకు మరో ఏడేళ్లు జైలుశిక్ష విధిం చింది. వివరాల్లోకి వెళ్తే.. ఎపిలోని అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని గన్నవరం మండలం నరేంద్రపురానికి చెందిన అయ్యగారి వెంకటసూర్యసాయికృష్ణ సరూర్‌నగర్‌లోని వెంకటేశ్వర కాలనీలో నివాసముంటున్నాడు.

స్థానికంగా మైసమ్మ దేవాయంలో పూజారిగా ఉంటూనే భవన నిర్మాణ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి భార్య, కూతురు ఉన్నారు. ఇదిలా ఉండగా చెన్నైకి చెందిన కురుగంటి అప్సర (30) తల్లితోకలిసి ఇదే కాలనీలో నివాసముండేది. భక్తురాలిగా పరిచయమై, ఆపై ప్రేమగా మారడంతో పూజారి సాయికృష్ణతో శారీరకంగా దగ్గరయ్యారు. తనను వివాహం చేసుకోవాలని అప్సర సాయికృష్ణపై ఒత్తిడి తీసుకురావటం మొదలుపెట్టింది. పథకం ప్రకారం 2023 జూన్ 3న కోయంబత్తూరుకు వెళ్దామని అప్సరను కారులో తీసుకెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి శివారులోని గోశాల వైపు సీసీ కెమెరాలు లేని ప్రవేశానికి చేరుకున్నాడు. కారులోనే గాఢనిద్రలో ఉన్న అప్సర ముఖంపై కారుపై కప్పే కవర్లో ఉపిరి ఆడకుండా చేసేందుకు యత్నించాడు. ప్రతిఘటించడం తో రాయితో తలపై కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందింది .డ్రైనేజీ మ్యాన్ హోల్ లో మృతదేహం.

.అప్సర మృతదేహాన్ని కవరులో చుట్టి కారు డిక్కీలో వేసుకొని ఇంటి వద్దకు చేరుకున్నాడు. సాయంత్రం.

# ఒడిశా గంజాయి లేడీడాన్ అరెస్టు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త :** ఒడిశా గంజాయి లేడీడాన్ ఎక్సైజ్ పోలీసులు ఒడిశాలో అరెస్టు చేశారు. తెలంగాణలో ఐదు కేసుల్లో నిందితురాలిగా ఉన్న సంగీ తా సహును అరెస్టు చేయడానికి ప్రత్యేక టీమ్‌ను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డిఒరిస్సాకు పంపించారు. ఎస్ టి ఎఫ్ ఈ టీం లీడర్ నంద్యాల అంజి రెడ్డి పర్యవేక్షణలో తెలంగాణ నుంచి వేయి కిలో మీటర్ల దూరంలో ఉన్న ఒరిస్సాకు కాళీకోట్ వెళ్లిన ఎస్ టి ఎఫ్ సి పంపిన టీమ్ స్థానిక పోలీస్‌ల సహకారం తీసుకొని సంగితా సాహును అరెస్టు చేసి నగరానికి తీసుకువచ్చారు.సంగీతా సాహు గంజాయి లేడీ డాన్ ధూల్‌పేట్‌లో 29 కేజీలు, 11.3 కేజీల రెండు కేసుల్లో పట్టు బడిన నిందితులకు గంజాయిని సరఫ రా చేసింది. ధూల్‌పేట్‌లో శీలాబాయ్, నేహబాయ్, ఇష్కాసింగ్‌తోపాటు మరి కొంత మందికి గంజాయిని సరఫరా చేసినట్లు పట్టుబడిన గంజాయి నిందితులు ఇచ్చిన వాగ్మూలంతో ఆమెపై ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీ సులు కేసులు నమోదు చేశారు.సంగీతా సాహు 2022లో సికిందరాబాద్ రైల్వే పోలీసులకు గంజాయిని హై దరాబాద్క తీసుక వస్తు రైల్వే పోలీసులకు పట్టుబడి జెలుకు వెళ్లిన కేసు కూడ ఉంది.

సికింద్రాబాద్‌రైల్వే పోలీస్ స్టేషన్ ఒక కేసు,ధూల్‌పేట్‌లో 4 కేసుల్లో సంగీతా సాహు నిందితురాలు..ఇన్‌స్టా గ్రామ్‌లో సిని హీరోయిన్ లా వీడియోలు పోస్టు చేస్తుంది. గంజాయి వినియోగం ఎక్కడ ఉంటే అక్కడి వెళ్లి గంజాయి వ్యాపారులతో ఒప్పందాలు కుదుర్చుకుం టుంది సంగీతా సాహు అలియాస్ గీతా సాహు.ఒరిస్సా రాష్ట్రం.

కుర్ధా జి ల్లా. కాళీకోట్ గ్రామానికి చెందిన సంగీతా సాహు గత నాలు గు సంవత్సరాల నుంచి హోల్‌సేల్ గంజాయి వ్యాపారం లోకి దిగింది. భువనేశ్వర్‌కు దగ్గరగా

ఉండడంతో అనేక రాష్ట్రాల గంజాయి వ్యాపారులతో మాట్లాడుతూ వారికి గంజాయిని సరఫరా చేస్తు ఉంటుంది.

# ప్రజల తీర్పుతోనే ధరణి డొల్లతనం తేలింది

## బిఆర్ఎస్ మళ్లీ ఎన్నికలకు వెళ్లగలదా?

### రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త: ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే ధరణి పోర్టల్ డొల్లతనం తేలిందని సామాన్య ప్రజలేకాదు, మీవైపు ఉన్న ఎమ్మెల్యేలు కూడా ఇబ్బంది పడ్డారని బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే వారిని ఓడించారని రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి అన్నారు. అసెంబ్లీలో రెవెన్యూ, పోలీస్, న్యాయం, ప్రణాళికలు బడ్జెట్ పద్దుల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడిన పలు అంశాలకు ఆయన వెంటనే సమాధానం ఇచ్చినారు. రోజు నావద్దకు బిఆంఎస్ ఎమ్మెల్యేలు వచ్చి ఇక్కడే కూర్చొని చర్చించేది ధరణి కారణంగా వ్యక్తిగతంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించుకోవడానికే అని వివరించారు.

వచ్చే ఎన్నికలలో భూభారతి గురించి చెప్పి ఎన్నికలకు పోతాం బిఆర్ఎస్ ధరణిపేరుతో ఎన్నికలు పోతుందా అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. మీకు భూభారతిపై మాట్లాడే నైతికతలేదని ఆయన కొట్టిపడేశారు. ధరణి తెచ్చి నిబంధనలు కూడా రూపొందించలేదని ఆయన వివరించారు. మేం తెచ్చినభూభారతికి రూల్స్ సిద్ధం చేశామని తెలిపారు. బిఆర్ఎస్ కట్టుకథలు చెప్పి ప్రజలను మోసంచేసే పనిలో ఉందని మంత్రి విమర్శిం చారు. విఆర్ఏ, విఆర్‌వోలకు ప్రత్యేకమైన గౌరవం ఇస్తాం,విఆర్ఎ, విఆర్‌వోవ్యవస్థపై గత ప్రభుత్వం ఎంత కమిట్‌మెంట్‌తో ఉందో ప్రజలకు తెలుసని అన్నారు.

పింక్‌కలర్ వేసుకొన్నవాళ్ళకు గతంలో డబుల్ బెడ్ ఇళ్లు ఇచ్చారని మేం నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. మేం మీలా మా కార్యకర్తలకు ఇవ్వకుండా సర్పంచ్ చైర్మన్‌గా ఉండే ఇందిరమ్మ కమిటీలతో అర్హులను ఎంపిక చేస్తామని ప్రకటించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. అసత్యాన్ని సత్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు సభను పదేపదే తప్పు దోవపట్టించవద్దని ఆయన అన్నారు. ఐఅండ్ పిఆర్ నిధులపై చర్చించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది, ఆ నిధులు గత బీఆర్ఎస్ పాలనలో ఎలా వాడుకున్నారో చెబుతాం అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభలో అన్నారు

**భూ భారతి ఇంకా అమలు కావట్లేదు: సంజీవరెడ్డి**

భూముల విషయంలో ఇంకా అవకతవకలు సరికావట్లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్త పాస్‌బుక్‌లు ఇవ్వలేదని ఆయన వాపోయారు.గత ప్రభుత్వ పాలనలో పోడు భూములు విషయంలో గిరిజనులపై అక్రమ కేసులు పెట్టారని ఆయన గుర్తుచేసుకున్నారు. నిరూపయోగంగా ఉన్న పల్లె ప్రకృతి వనాలు తీసుకుని పేదలకు ఇళ్ల కోసం ఇవ్వాలని కోరారు.

గత పాలనలో నిరూపయోగంలో ఉన్న భూములను బిఆర్ఎస్ నేతల పేర్లపై పట్టా చేయించుకున్నారనివాటిని స్వాధీనంచేసుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ పాలనలో అసైన్డ్ భూములను బిఆర్ఎస్ నేతలు పట్టా చేయించుకున్నారు. భూభారతి అమలు చేయాలని ఆయన కోరారు.



ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా)లో బుధవారం నిర్వహించిన స్త్రీ నిధి 12వ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి సీతక్క

## పారిశ్రామికశక్తిగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలు స్వయం ఉపాధి కల్పించుకోవడానికే పరిమితం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే పారిశ్రామిక శక్తిగా ఎదిగాయని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖమంత్రి డి.సీతక్క అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎస్కి)లో బుధవారం నిర్వహించిన స్త్రీ నిధి 12వ సర్వసభ్య సమావేశానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్త్రీ శక్తి, ఆర్థిక స్వావలంభనకు నిదర్శనంగా స్త్రీ నిధి నిలుస్తుందన్నారు. వడ్డీ వ్యాపారుల అణిచివేత నుంచి మహిళలను రక్షించేందుకు 2011లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్త్రీ నిధి సహకార సంస్థ నేడు 5200 కోట్ల మూలనిధి, 800 కోట్ల సేవింగ్స్‌తో మహిళల ఆర్థిక సమర్థతకు నిలయంగా మారిందన్నారు. స్త్రీ నిధి తోడ్పాటుతో మహిళలు స్వయం ఉపాధి కల్పించుకోవడంతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా ఎదగడం అభినందనీయమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకవిజన్‌తో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. దివ్య దేవరాజన్‌ను ప్రత్యేక అధికారిగా నియమించడంతోపాటు ఆర్టిసి బస్సు యాజమాన్యం నుంచి సోలార్ ప్లాంట్ల నిర్వహణవరకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నట్లు

## మంత్రి కొండా సురేఖకు మట్టిపాత్ర అందజేసిన కుమ్మరి సంఘం నాయకులు

హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త: రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉగాది పచ్చడి తయారీచేసే మట్టి పాత్రలను మంత్రికి అందజేశారు. అనంతరం మట్టి పాత్రల తయారీ విధానం వాటి వినియోగం వలన మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. మట్టి పాత్రలను చూసి మంత్రి సురేఖ హర్షం వ్యక్తంచేసిన మంత్రి వరంగల్ జిల్లాలో త్వరలో ప్రభుత్వంతో మట్టిపాత్రల తయారీ శిక్షణ ఇప్పిస్తానని ఈ సందర్భంగా హామీనిచ్చారు. రాష్ట్రంలో మట్టి పాత్రల వినియోగం పెరిగేలా అన్నిరకాల సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.

## అప్పుల విషవలయం నుంచి రాష్ట్రాన్ని రక్షించండి

### భూదార్‌కార్డు ఇవ్వండి : సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్

హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల విషవలయం నుంచి బయట పడేయాలని గత 15 నెలలో ఈ ప్రభుత్వం కూడా లక్షా 53వేల కోట్లురుణం చేసిందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ అన్నారు. గచ్చిబౌలిలో 400 ఎకరాల అటవీభూమి అమ్మకం తగదని ఆయన హెచ్చ రించారు. పర్యావరణంపై వ్యతిరేక ప్రభావం ఉంటుందని ఆయన చెప్పారు. భూములు అమ్మడం హేయమైన చర్యగా పాల్వాయి హరీశ్ అభివర్ణించారు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించండని సలహా ఇచ్చారు. బిఆర్ఎస్ భూములు అమ్మింది కాబట్టే, ప్రజలు బుద్ధి చెప్పారని పాల్వాయి హరీశ్ అభిప్రాయపడ్డారు. సంపద పెంచుతామని చెప్పారు ఎక్కడ పెంచారు? అని ఆయన నిలదీశారు. బడ్జెట్‌లో వడ్డీలకే 12 శాతం పోతుందని పాల్వాయి వాపోయారు. కేంద్రం సహరించకపోతే రాష్ట్రం ఒక్కరోజు కూడా మనుగడ సాధించదన్నారు.

**పోలీస్ శాఖపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు**

కాగజ్‌నగర్ మట్కా, గుట్కా, గంజాయి, బెట్టింగ్‌లకు అడ్డాగా మారిందని పాల్వాయి హరీశ్ అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించాలని కాళేశ్వరం మరమ్మతుకు డబ్బులు పెట్టడం వృధా అని ఆయన అన్నారు. ప్రాజెక్టుల ఆపరేషన్ మేనేజ్‌మెంట్‌కు నిధులు విడుదల చేయాలని కోరారు. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉమ్మడిజిల్లాలపై మాత్రమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంప్రాధాన్యత ఇస్తున్నదని ఆయన అన్నారు. సర్వీసు రంగంకు మాత్రమే ప్రాధన్యత ఇవ్వడంతో తెలంగాణ పల్లెలు చితికిపోతున్నాయని ఆయన ఆవేదనచెందారు. ధరణి రద్దు చేసినా ఇంకా తప్పులు సరిచేయలేదని ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలని సూచించారు. భూదార్‌కార్డు ఇవ్వాలని డిమాండ చేశారు. చౌకధరల దుకాణంలో సన్నబియ్యం ఇవ్వడం గ్రేట్ అని అన్నారు. డీలర్లకు రూ.5వేలు గౌరవవేతనం ఇవ్వాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది భూభారతి కాదు.. భూహారతి

### అసెంబ్లీలో పద్దులపై చర్చలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి



హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త: భూ భారతిపై కాంగ్రెస్ ఎన్నికలకు వెళ్తే,మేము కూడా ధరణిపైనే ఎన్నికలకు వెళ్తాం మీరు గెలిచింది ధరణిపై రెఫరెండంతోకాదు ఆరు గ్యారెంటీలు 420 హామిల పిట్టకథలతో బాండు పేపర్ నాటకాలతో అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శాసనసభలో బడ్జెట్ పద్దులపై పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. మంత్రులు దుద్దిళ శ్రీధర్‌బాబు లీగల్, సాధారణ పరిపాలన, గవర్నరు మంత్రిమండలి, పరిశ్రమలు వాణిజం పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ,గృహనిర్మాణం, ఐఅండ్‌పిఆర్, ఆర్థికం ప్రణాళికలపై భట్టివిక్రమార్క, నీటిపారుదల పౌరసరఫరాలపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సభలో పద్దులు ప్రతిపాదించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది భూ భారతి కాదు భూ హారతి అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అపహాస్యం చేశారు. జమాబంది,మ్యానువల్ పహాణి, మ్యుటేషన్, ఫౌతి పేరుతో దుకాణం తెరిచేందుకు ఈ భూభారతి రాచమార్గం వేయబోతుందనిపల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.అనుభవదారుడి కాలం పెట్టి భూమి అన్యాక్రాంతం చేయడానికి ఇప్పుడు జమాబంది ఎందుకో ప్రభుత్వం చెప్పాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణలో శాంతిభద్రతలు ఒకప్పుడు బాగుండేవని గత 15నెలలలో తొమ్మిది పట్టణాలో మతకలహాలు జరిగాయని ఎంఎంటిఎస్‌లో మహిళపై అత్యాచారయత్నం జరిగాయని అన్నారు. డయల్ 100కు ఫోన్‌చేస్తే ఒకప్పుడు స్పందించి సగటున ఆరు నిమిషాల్లో బాధితుడికి పోలీసులు అందుబాటులో ఉండేవారని ఇప్పుడు వాహనాలలో ఇంధనం కూడా కొరత కావడంతో స్పందన కరువైందని ఆవేదనచెందారు. నార్కోటిక్ నేరాలు పెరిగిపోతున్నాయని ఆవేదనచెందారు.ఎల్ఆర్ఎస్ ఫ్రీగా చేయాలని సూచించారు.మేనిఫెస్టోలో ఎల్ఆర్ఎస్ ఫ్రీగా చేస్తామని పెట్టారని పలు సభల్లో కూడా అప్పుడు ప్రజలను చెల్లించవద్దని కోరారని ఇప్పుడు కాంగ్రెస్ దోచుకోవడానికి యత్నిస్తున్నదని విమర్శించారు.15నెలలలో ఇందిరమ్మ ఇళ్ళకోసం 15 ఇటుకలుకూడా పేర్చలేదని పల్లా అపహాస్యం చేశారు.

## పాస్టర్లకు నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇచ్చేలా చర్యలు: సిఎం రేవంత్‌రెడ్డి



సిఎంను కలిసిన తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (టియుసిపిఎ) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ తదితరులు

హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో క్రైస్తవులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్(టియుసిపిఏ) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్, కోశాధికారి సి.బెనాని రిచర్డ్, ఉపాధ్యక్షుడు పి.మెన్నో జోయల్, జయప్రకాశ్, ఎం. పురుషోత్తమ్, జిడి. జయపాల్, కోట అనీల్, డానియల్ తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ప్రభుత్వ సల హాదారు వేం నరేందర్ రెడ్డిని అసెంబ్లీలో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యేలు లక్ష్మణ్‌కుమార్, డాక్టర్ కె.సత్యనారాయణకు బాధ్యతలను అప్పగించి నెలరోజుల్లోగా నెలరోజుల్లో పాస్టర్లకు నెలకు రూ.10వేలు అందించడం, క్రిస్టియన్ భవనం నిర్మాణానికి సంబంధించి చర్యలకు సంబంధించి చర్యలు ప్రారంభించేందుకు దృష్టిని సారించి తనకు నివేదిక అందించాలని కోరారు.

## రేవంత్ మంచోడు కాబట్టే బిఆర్ఎస్ నేతలు ఫామ్‌హౌజ్‌లో హాయిగా ఉన్నారు

### ఆ పార్టీ నేతల వ్యాఖ్యలపై రాజగోపాల్‌రెడ్డి కౌంటర్



హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త : గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిందని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి మంచి వ్యక్తి కాబట్టే బిఆర్ఎస్ నేతలు ఫామ్ హౌజ్ లలో ఇంకా ప్రశాంతంగా ఉన్నారని, లేకుంటే పరిస్థితి వేరేలా ఉండేదని ఆయన అన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆయన విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు, లక్ష దొంగతనాలు జరిగాయని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అహంకారంతో పాలన సాగించిం దని, తప్పుడు నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. బీఆర్ఎస్ పాలన అధికార దుర్వినియోగం జరిగిందన్నా ఆయన పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని ఆరోపించారు. బిఆర్ఎస్ పెద్దలు చెప్పినట్టు అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బం దుల్లో ఉన్నార న్నారు. బిఆర్ఎస్ చేయించిన పా పాలతో పోలీ సులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పోలీసు వ్యవస్థను బీఆర్ఎస్ దారుణంగా వాడుకుందని కోమటిరెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదని రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పై ఎదురు దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్లలో ఇష్టానుసారంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి రాష్ట్రాన్ని ప్రతిపక్షం లేకుండా చేశారని.. అలాంటిది పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీతులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపుల గురించి బీఆర్ఎస్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచివారు కాబట్టే బిఆర్ఎస్ నేతలు 15 నెలలుగా ఫామ్ హౌజ్ లో ప్రశాంతంగా పడుకుంటున్నారని, లేదంటే పరిస్థితి వేరేలా ఉండేదంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అయినా.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క పరిస్థితి ఉంటుందంటూ ఆయన సంచలన కామెంట్లు చేశారు. మరోవైపు.. బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. వెయ్యి జన్మలెత్తినా మళ్లీ అధికారంలోకి రాదన్నారు.

## బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

### రాజ్యసభలో ఎంపి ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, మార్చి 26,ప్రభాతవార్త: కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ చేయాలని బిజెపి ఎంపి ఆర్.కృష్ణయ్య కేంద్రప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో కృష్ణయ్య ప్రసంగిస్తూ 58 కేంద్ర మంత్రిత్వ శాఖలు ,93 విభాగాలు కేంద్ర ప్రభుత్వంలో ఉన్నాయని కానీ నేటికీ కేంద్ర స్థాయిలో బిసిల సంక్షేమ అభివృద్ధిని చూసుకోవడానికి ప్రత్యేక విభాగం లేదన్నారు. మహిళలలకు, అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని అలాగే ప్రాముఖ్యత లేని వ్యవహారాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నాయి కానీ బిసిలకు లేవన్నారు.కావున జనాభాలో 56 ఉన్న బిసిల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం సమర్థనీయం కాదన్నారు. కావున బిసి వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం అత్యవసరమని ఆయా వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధను సులభతరం చేస్తుందన్నారు.

## అమెజాన్ గోదాంపై బిఐఎస్ దాడులు

### బిఐఎస్ ధ్రువీకరణ లేని 2,783 ఉత్పత్తుల సీజ్



హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త : బిఐఎస్ ధ్రువీకరించిన ఐఎస్ఐ మార్కు, రిజిస్ట్రేషన్ మార్కు లేని ఉత్పత్తులను నిల్వ చేశారన్న సమాచారంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు అమెజాన్ గోదాములపై దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో పెద్ద ఎత్తున బిఐఎస్ ధ్రువీకరణ పొందని గృహోపకరణాలు,సాంకేతిక ఉపకరణాలను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు.హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ ఆదేశాలతో బీఐఎస్ హైదరాబాద్ శాఖ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు,డిప్యూటీ డైరెక్టర్ కెవిన్, ఎస్పివో అభిసాయి ఇట్ట, జేఎస్ఏ శివాజీ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ సిటీలో ఉన్న అమెజాన్ గోదాంలో బిఐఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించి సుమారు రూ.50 లక్షల విలువకు పైగాఉన్న 2783 ఉత్పత్తులకు బీఐఎస్ ధ్రువీకరణ లేదని గుర్తించినట్లు తెలిపారు.ఐఎస్ఐ మార్క్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు ఉండాల్సిన రిజిస్ట్రేషన్ మార్కు లేని ఉత్పత్తులను జప్తు చేసినట్లు వెల్లడించారు. వీటిలో150 స్మార్ట్ వాచ్‌లు,15 ఎలక్ట్రిక్ వాటర్ హీటర్లు, 30 సీసీటీవీ కెమెరాలు,16 మిక్సర్లు,10 ప్రెజర్ కుక్కర్లు, 1937 స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిళ్లు,326 వైర్‌లెస్ ఇయర్ బడ్స్,170 మొబైల్ ఛార్జర్లు,90 ఆట బొమ్మలు,ఇతర గృహోపకరణాలను జప్తు చేసి కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.బిఐఎస్ చట్టం 2016లోని పలు సెక్షన్ 17 ప్రకారం భారత ప్రభుత్వం బిఐఎస్ ధ్రువీకరణ తప్పనిసరి చేసిన ఉత్పత్తులేవీ ఐఎస్ఐ మార్కు,ఎలక్ట్రానిక్ వస్తువులకు రిజిస్ట్రేషన్ మార్కు లేకుండా, బీఐఎస్ అనుమతి పొందకుండా తయారు చేసినా, విక్రయించినా, నిల్వ చేసినా రెండేళ్ల జైలు శిక్ష, రూ.2లక్షల జరిమానా మొదటిసారి, ఐదేళ్ల జైలు శిక్ష, రూ.5లక్షల వరకూ జరిమానా రెండోసారి, తదుపరి దీనికి పదిరెట్ల వరకూ శిక్ష పడే అవకాశం ఉంది. ఇప్పటివరకు భారత ప్రభుత్వం 679 ఉత్పత్తులను తప్పనిసరి చేస్తూ పలు క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్లు విడుదల చేసిందని, వీటిని ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని బిఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పివి శ్రీకాంత్ వెల్లడించారు. భారతీయ ప్రమాణాలపై ప్రతీ ఒక్క వినియోగదారుడూ అవగాహన కలిగి ఉండాలని,బిఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యతా ప్రమాణాలను గుర్తించాలని, ఉల్లంఘనలను గుర్తిస్తే అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.





మొగిలి సునీతారావుకు మెమెంటో అందిస్తున్న ఎఐసిసి నాయకులు

## ఢిల్లీలో సునీతారావుకు ఘనంగా సన్మానం

హైదరబాద్, మార్చి 26, ప్రభాతవార్త: ఢిల్లీలో ఎఐసిసి ఇంద్ర కాంగ్రెస్ భవనంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ బుధవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు కు సన్మానం చేశారు. సభ్యత్వ నమోదులో మొదటి స్థానం నిలిపినందుకు సునీత అవార్డు అందుకున్నారు. మహిళా కాంగ్రెస్ మెంబర్‌షిప్ తెలంగాణలో ఒక లక్షా ఆరువందల సభ్యత్వాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ భారతదేశంలో రాష్ట్రాల కంటే మొదటి స్థానంలో నిలిపారని అల్కాలంబా ఈ సందర్భంగా అన్నారు.కాంగ్రెస్ భావాజాలం మహిళల్లో విస్తరింపచేయాలని ఆమె కోరారు. తెలంగాణ మార్గంలో ఇతర రాష్ట్ర కమిటిలు కూడా సంస్థాగత అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మొగిలి సునీత రావు మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ సంస్థాగతం బలోపేతానికి సభ్యత్వాలు చేసిన ప్రతి ఒక్క చెల్లెకు అభినందనలు తెలియజేశారు.





ప్రసంగిస్తున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్

## వర్సిటీల్లోని నాన్ టీచింగ్ సిబ్బంది వేతనాలు పెంచాలి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్

హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 26, ప్రభాతవార్త: జెఎన్‌టియూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలని సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 18 యూనివర్సిటీలలో దాదాపు పది వేల మంది సిబ్బంది అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు యూని వర్సిటీలలో కృషి చేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కారానికై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు జె.వెంకటేష్ మాట్లాడుతూ జీఓ నెంబర్ 16 ప్రకారం యూనివర్సిటీలలో ఉన్న టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి, ఉపాధ్యక్షులు ఎం.పద్మశ్రీ, టి.మహేందర్, వి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు భరోసా మృగ్యం

### 28న జిల్లా కేంద్రాల్లో రైతు సత్యాగ్రహదీక్ష

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త: అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరుతో ఎన్నో వాగ్దానాలు చేశారని, కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క వాగ్ధానం కూడా నెరవేర్చలేదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, అరచేతిలో వైకుంఠం చూపించి, రైతులను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంతకంటే మోసకారిగా మారిందన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకున్నారని అన్నారు. అయితే 25 లక్షల మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిగతా రైతులకు రుణమాఫీ చేయాలి. లేదంటే అసెంబ్లీ సాక్షిగా రైతులకు క్షమాపణ చెప్పాలి. లేదంటే రైతులు క్షమించరు అన్నారు. ఎన్నికలకు ముందు రూ. 15 వేల రైతు భరోసా పేరు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక మాటమార్చి ఎకరానికి రూ. 12 వేలు రెండు విడతలుగా ఇస్తామని చెప్పినప్పటి ఇంతవరకు రైతులకు పెట్టుబడి సాయం అందలేదన్నారు. రైతు భరోసాపై ఉపసంఘం కేవలం సాగుచేసే భూములకే రైతు భరోసా సాయం అందిస్తామని చెప్పిందని, రాష్ట్ర ప్రభుత్వం కాల యాప నతో రైతులను ఇబ్బంది పెడుతుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు భరోసా లేకుండా పోయింద న్నారు. రైతులందరికీ రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఇప్పటి వరకు ఎంతమందికి రైతు కూలీలకు సాయం అందించారని ప్రశ్నించారు. 14 పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. ఇప్పుడు సన్నవడ్లకే బోనస్ ఇస్తమని చెప్తున్నారు. కానీ ఇంతవరకు రైతులకు బోనస్ ఇవ్వకుండా ఎగ్గొట్టిందన్నారు. కేంద్రప్రభుత్వం క్వింటాలు ధాన్యానికి రూ. 2320 కనీస మద్దతు ధర నిర్ణయించి, రైతులకు అండగా నిలుస్తుం దన్నారు. క్వింటాలు ధాన్యానికి కనీస మద్దతు ధర రూ.2,320తో పాటు మండీ హమాలీ చార్జెస్, ట్రాన్స్ పోర్టేషన్ ఛార్జీలు, ఐకేపీ సెంటర్లు, రైతు సంఘాలు, మార్కెట్ యార్డులకు కమీషన్, గోడౌన్లకు ఛార్జీలు, ప్రభుత్వ అధికారులకు ఛార్జీలు, వడ్ల బస్తాలకు, గన్నీ బ్యాగులకు ఇలా ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్నదని, మరి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి ఎందుకు ధాన్యం కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీరుతో రైతులు రైస్ మిల్లుల దగ్గర కేవలం రూ. 2 వేల కంటే తక్కువ ధరకే క్వింటాలు ధాన్యాన్ని అమ్ముకుని నష్టపోతున్నారన్నారు.

మార్చి 28వ తేదీన ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష నిర్వహిస్తుందన్నారు.

రైతులు పెద్దఎత్తున పాల్గొని ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.



బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

# ఐపిఎల్‌లో..ముగ్గురు మొనగాళ్లు


రోహిత్ శర్మ


సునీల్ నరైన్


షేన్ వాట్సన్

## సెంచరీతో పాటు, హ్యాట్రిక్ ఈ సీజనులో ఎవరికి దక్కేనో!

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, 18వ సీజన్ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. అయితే గత ఐపిఎల్‌లో నమోదైన పాత రికార్డులకు ప్రమాదం పొంచి ఉన్నట్లే. ప్రతి సీజన్లో ఉన్న రికార్డులు బద్దలై కొత్త రికార్డులు పుట్టుకొస్తుండటం సర్వసాధారణం. కానీ, కొన్ని అరుదైన ఫీట్లను అందుకోవడం మాత్రం అంత తేలిక కాదు. హిట్‌మ్యాన్ పేరిట అరుదైన రికార్డ్ ఈ సీజనులో ఎవరికి సాధ్యమవుతుందనేది ఆసక్తికరమవుతోంది. అదేంటంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో సెంచరీతో పాటు, హ్యాట్రిక్ సాధించిన రికార్డ్. ఈ అరుదైన ఘనత కేవలం ముగ్గురు ఆటగాళ్లకే దక్కింది.

మరి ఈ ముగ్గురు మొనగాళ్లు గురించి తెలుసుకుంటే ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఐపిఎల్‌ల్లో రెండు సెంచరీలు, ఒక హ్యాట్రిక్ సాధించాడు. 2009లో రోహిత్ డెక్కన్ ఛార్జర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ సీజన్లో ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుసగా మూడు వికెట్లు పడగొట్టాడు. ఆఫ్ స్పిన్‌తో రెండు ఓవర్లలో వరుస బంతుల్లో అభిషేక్ నాయర్, హర్భజన్ సింగ్, డుమినీని పెవిలియన్ చేర్చాడు. ఇక రోహిత్ 2012 సీజన్‌లో తొలి ఐపిఎల్ సెంచరీ బాదాడు. 2012లో కోల్‌కతా నైట్ రైడర్‌పై శతకం నమోదు చేశాడు. 109 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆ తర్వాత 2024లో చెన్నై సూపర్ కింగ్స్‌పై మరో అద్భుతమైన సెంచరీ (105 పరుగులు) బాదాడు. కాగా ఆల్ రౌండర్ సునీల్ నరైన్ ఐపిఎల్‌లో కీలక ప్లేయర్‌గా ఎదిగాడు. సుదీర్ఘ కాలంగా కోల్‌కతా జట్టుకు ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున హ్యాట్రిక్ సాధించాడు. డేవిడ్ హస్సీ, అజార్ మహ్మద్, గుర్కీరత్ సింగ్ మాన్‌ను ఔట్ చేశాడు. అలాగే 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 56 బంతుల్లోనే 109 పరుగులు చేశాడు. ఇక ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ ఐపిఎల్‌లో నాలుగు సెంచరీలు, ఒక హ్యాట్రిక్ సాధించాడు. 2014 ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున సన్ రైజర్స్ హైదరాబాద్‌పై హ్యాట్రిక్ తీశాడు. శిఖర్ ధావన్, మోయిసెస్ హెన్రిక్స్, కరణ్ శర్మను వరుసగా ఔట్ చేశాడు.

ఇక 2013లో రాజస్థాన్ తరఫున చెన్నైపై తన తొలి సెంచరీ (101) కొట్టాడు. ఆ తర్వాత కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో 104 పరుగులు చేశాడు. మరో రెండు సెంచరీలు వరుసగా 2015, 2018 సీజన్లలో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల తరఫున సాధించాడు. మరి ఈ 18వ ఐపీఎల్ సీజనులో సెంచరీతో పాటు, హ్యాట్రిక్ ఎవరైనా సాధిస్తారా లేదా అనేది వేచి చూడాలి.



## ఐపిఎల్‌లో ముగిసిన తొలి రౌండ్
### అగ్రస్థానంలో సన్‌రైజర్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ఐపీఎల్ లీగ్ (ఐపిఎల్)-2025 అట్టహాసంగా మొదలైంది. ఇప్పటి వరకు గ్రూప్ దశలో అన్ని జట్లు ఒక్కో మ్యాచ్ ఆడాయి. 18వ సీజన్ ఈ నెల 22న డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌తో మొదలైంది. తొలి రౌండ్‌లో చివరి మ్యాచ్ ఈ నెల 25న గుజరాత్ టైటాన్స్‌కు పంజాబ్ కింగ్స్‌కు మధ్య జరిగింది. ఆర్‌సీబీ, పంజాబ్ కింగ్స్ 18వ ఎడిషన్‌ను గొప్పగా ప్రారంభించాయి. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ ఐపిఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోర్ చేసింది. రాజస్థాన్ రాయల్స్‌పై 286 పరుగులు చేసి అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. రన్ రేట్ ఆధారంగా ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని సన్‌రైజర్స్ టాప్ ప్లేస్‌లో నిలిచింది. అలాగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు సొంత మైదానంలోనే ఓడించింది. కోల్‌కతా 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఆ తర్వాత బెంగుళూరు 16.2 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో మ్యాచ్‌ను గెలిచింది. రన్‌రేట్ ఆధారంగా పాయింట్ల పట్టికలో బెంగుళూరు రెండో స్థానంలో ఉంది. ఇక ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను పంజాబ్ కింగ్స్ 11 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. ఇది ఐపిఎల్‌లో పంజాబ్‌కు రెండో అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఆ తర్వాత గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 232 పరుగులు మాత్రమే చేసింది. దీంతో పాయింట్ల పట్టికలో పంజాబ్ మూడో స్థానంలో ఉంది. ఇక ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది. ఐపిఎల్‌లో వరుసగా ఆరుసార్లు విజేతగా నిలిచిన ముంబయి ఈ మ్యాచ్‌లో ముంబయి ఓటమి చెందడంతో పాయింట్ల పట్టికలో చెన్నై నాలుగో స్థానానికిచేరింది. కాగా లక్నో సూపర్ జెయింట్స్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ వికెట్ తేడాతో ఓడించింది. లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఢిల్లీ 19.3 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిచింది. ఈ విజయంతో ఢిల్లీ పాయింట్ల ఐదోస్థానంలో నిలిచింది.

### ఆసియా కప్ క్వాలిఫయింగ్‌లో..
## బంగ్లాదేశ్‌తో భారత్ డ్రా



**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2027 క్వాలిఫయింగ్ టోర్నమెంట్ మూడో రౌండ్‌ను భారత జట్టు డ్రాతో ప్రారంభించింది. షిల్లాంగ్‌లో బంగ్లాదేశ్ జట్టుతో జరిగిన మ్యాచ్‌ను భారత్ 0-0తో డ్రాగా ముగించింది. నిర్ణీత 90 నిమిషాల్లో రెండు జట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. తొలి అర్థభాగంలో బంగ్లాదేశ్ దూకుడు ప్రదర్శించగా, రెండో అర్థభాగంలో భారత్ జోరు కనబరిచింది. రెండు జట్లు గోల్స్ అవకాశాలు సృష్టించుకున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యాయి. 68వ నిమిషంలో శుభాష్ బోస్, 81వ నిమిషంలో భారత కెప్టెన్ సునీల్ ఛెత్రి బంగ్లాదేశ్ గోల్‌పోస్ట్ లక్ష ్యంగా కొట్టిన షాట్లు బయటకు వెళ్లాయి. గ్రూప్ సి లో భారత్‌తో పాటు, బంగ్లాదేశ్, హాంకాంగ్, సింగపూర్ జట్లున్నాయి. భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను జూన్ 10న సింగపూర్‌తో ఆడుతుంది. కాగా గ్రూప్ సి లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు 2027 ఆసియా కప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది.

## టి20లో పాక్‌కు ఘోర పరాభవం
### 1-4 తేడాతో సిరీస్ న్యూజిలాండ్ కైవసం



**న్యూఢిల్లీ:** టీ20 సిరీస్ కోసం న్యూజిలాండ్‌లో అడుగుపెట్టిన పాకిస్థాన్ జట్టుకు ఘోర పరాభావం మిగిలింది. స్టార్ బ్యాటర్లు మహమ్మద్ రిజ్వాన్, బాబర్ అజామ్ లేకుండా సిరీస్ ఆడిన పాకిస్థాన్‌కు మరోసారి ఘోర పరాభవం తప్పలేదు. ఐదు టి20 మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1 తేడాతో న్యూజిలాండ్ కైవసం చేసుకుంది. సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌లో బుధవారం చివరిదైన ఐదో టి20లో పాకిస్థాన్‌పై న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి రెండు టి20 మ్యాచ్‌ల్లో కివీస్ గెలవగా, మూడో టి20లో పాకిస్థాన్ గెలిచింది. నాలుగు, ఐదు టి20ల్లో న్యూజిలాండ్ గెలిచి సిరీస్‌ను దిగ్విజయంగా ముగించింది. ఈ ఐదో టి20లో పాకిస్థాన్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఘోరంగా విఫలమైంది. మొదట బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలలో 9 వికెట్ల నష్టానికి కేవలం 128 పరుగులు చేసింది. కెప్టెన్ సల్మాన్ అఘా ఒక్కడే 51 పరుగులు చేసి రాణించాడు. షాదాబ్ ఖాన్ 28 పరుగులు చేసి పర్వాలేదనిపించగా, మిగిలిన వారు పేలవ ప్రదర్శనతో విఫలమయ్యారు. ఒక దశలో 52 పరుగులకే పాకిస్థాన్ సగం జట్టుకు కోల్పోయింది. సల్మాన్ బ్యాటింగ్‌తో పాక్ ఆ మాత్రం స్కోర్ అయినా చేయగలిగింది. ఇక 129 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఆడుతూ పాడుతూ ఛేజ్ చేసింది. పాక్ బౌలర్లను చితక్కొడుతూ కేవలం 10 ఓవర్లలోనే టార్గెట్ ఛేజ్ చేసింది. ఈ సీరీస్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ 38 బంతుల్లోనే 97 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లతో పాటు, ఏకంగా 10 సిక్సర్లు ఉన్నాయి. ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో షాదాబ్ ఖాన్ బౌలింగ్ లో నాలుగు సిక్సర్లు కొట్టి మ్యాచ్ ను ఫినిష్ చేశాడు. సీఫెర్ట్‌తో పాటు, అలెన్ (27) కూడా రాణించడంతో పాకిస్థాన్ పవర్ ప్లే లో 92 పరుగులు రాబట్టుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ 5 వికెట్లు తీసిన నీషంకు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ టిమ్ సీఫెర్ట్ గెలుచుకున్నారు.

### రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
## కాంస్య పోరుకు రెజ్లర్ సునీల్



**న్యూఢిల్లీ:** ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత రెజ్లర్ సునీల్ కుమార్ కాంస్య పోరుకు అర్హత సాధించాడు. జోర్డాన్‌లోని అమ్మాన్ వేదికగా ప్రారంభమైన ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ ఈవెంట్‌లో తొలి రోజు గ్రీకో రోమన్ విభాగంలో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో భారత్ నుంచి సునీల్ కుమార్ ఒక్కడే సెమీస్ వరకూ వెళ్లగలిగాడు. 87 కిలోల విభాగంలో పోటీపడు తున్న సునీల్ మొదటి బౌట్‌లో 101తో తజకిస్థాన్ రెజ్లర్ అబ్దుల్ ఖేవ్‌ను చిత్తు చేశాడు. కానీ సెమీస్‌లో అతడు 1 3తో ఇరాన్‌కు చెందిన యాసిన్ యజ్దీ చేతిలో పరాభవం పాలయ్యాడు. ఇక చైనాకు చెందిన జియాజిన్ హువాంగ్‌తో జరిగే కాంస్య పోరులో సునీల్ తలపడనున్నాడు. మిగిలినవారి విషయానికొస్తే ఉమేశ్, నితిన్, ప్రేమ్ ఆరంభ బౌట్‌లోనే విఫలమయ్యారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.